WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
బుధవారం, 12 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 42
పేజీలు: 08 | వెల: రూ.2:00



## మెడికల్ పీజీలో స్థానిక కోటా వ్యవహారం

హైకోర్టు తీర్పును సుప్రీంలో తెలంగాణ ప్రభుత్వం సవాల్

విచారణ చేపడతామన్న ధర్మసనం..

కేసు ఎప్రిల్ 4కు వాయిదా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(సాక్ష్యం)
: పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటాపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ.. తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అందుకు సుప్రీం కోర్టు ధర్మాసనం అనుమతించింది. పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా

మిగతా 2 లో..



## పాతబస్తీలో మెట్రో విస్తరణ ఆపాలి

పురాతన కట్టడాలకు ప్రమాదమంటూ వ్యాజ్యం

17కు విచారణ వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్,ఫిబ్రవరి11(సాక్ష్యం):
మెట్రో రైలు విస్తరణపై తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. పాతబస్తీలో మెట్రో విస్తరణ వల్ల పురాతన కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఏపీడబ్ల్యూఎఫ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. తెలంగాణ సీఎస్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, మెట్రో

మిగతా 2 లో..

# ఏఐ టెక్నాలజీతో ఉద్యోగాలు పోవు

## ఉద్యోగాల తీరు మారుతుంది

ప్రజలే కేంద్రంగా ఉండేలా టెక్నాలజీ ఉండాలి

నాణ్యమైన డేటా కేంద్రాలను ఏర్పాటు చేయాలి

ఏఐపై అంతర్జాతీయ కార్యాచరణ అవసరం

## ప్రపంచ దేశాలన్నీ కలిసి రావాలి

- ప్రపంచ శాంతికై భారత అణు శక్తి
- ఏఐ యాక్షన్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ
- పారిస్‌లో పర్యటిస్తున్న ప్రధాన మంత్రి మోడీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(సాక్ష్యం):
ప్రపంచ దేశాలు యువతకు నైపుణ్యాలు, అవసరాల మేరకు రీ-స్కిల్లింగ్ అందజేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రపంచాన్ని నడిపిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మంచి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందాలంటే.. ఈ విధానం తప్పదన్నారు. అయితే.. ఏఐ ద్వారా ఉద్యోగాలు పోతాయన్న భయాన్ని వదిలి పెట్టాలన్న ప్రధాని మోదీ.. ఓసారి చరిత్రను పరిశీలిస్తే అసలు విషయం తెలుస్తుందన్నారు. ఎంతటి టెక్నాలజీ వచ్చినా.. ఉద్యోగాల తీరు మారుతుంది తప్పితే, పూర్తిగా ఉద్యోగాలు మారిపోతాయనే ఆలోచన సరైంది కాదన్నారు. ఫ్రాన్స్ వేదికగా నిర్వహించిన ఏఐ యాక్షన్ సమ్మిట్ లో ప్రసంగించిన ప్రధాని మోదీ.. ఆసక్తికర విషయాల్ని పంచుకున్నరు. ప్రస్తుత ఏఐ ప్రపంచంలో భారత్ ఎలా ముందుకు వెళ్లాలనుకుంటుందో వివరించారు. ఏఐ యాక్షన్ సమ్మిట్ కు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మెక్రాన్ అధ్యక్షత వహించగా, ప్రధాని మోదీ సహ-అధ్యక్షత వహించారు. ప్రస్తుత ప్రపంచంలో

మిగతా 2 లో..




AFP

## తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ఫియర్

కోళ్లకు బర్డ్ ఫ్లూ పాజిటివ్ !

తినడం ఆపేయాలని హెచ్చరికలు

తెలంగాణకు ఆంధ్రా కోళ్ల నిషేధం

- కోళ్ల రావాణా జరక్కుండా చర్యలు
- బర్డ్‌ఫ్లూతో సరిహద్దుల్లో తనిఖీలు



హైదరాబాద్,ఫిబ్రవరి11(సాక్ష్యం):
తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ఫియర్ ప్రారంభమయింది. చాలా పెద్ద ఎత్తున కోళ్లు చనిపోతూండటంతో చికెన్ తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వం అడ్వయిజరీ జారీ చేసింది. కోళ్లకు సోకుతున్న వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇప్పటికే తెలంగాణ,ఏపీలకు బర్డ్ ఫ్లూ వ్యాపించినట్లుగా గుర్తించారు.

మిగతా 3 లో..

## తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తాయి

- వారందరూ ఓడిపోవడం ఖాయం
- బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి11(సాక్ష్యం):
పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఆయన సమక్షంలో మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన కీర్తి వెంకటేశ్వర్లు, మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి తదితర నేతలు ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో కడియం శ్రీహరి ఓటమి ఖాయమని, ఆ స్థానంలో రాజయ్య ఎమ్మెల్యేగా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఆయనతో పాటు పార్టీ మారిన

మిగతా 3 లో..



# ఎస్సీ వర్గీకరణ కోసం 3 దశాబ్దాలుగా పోరాటం

- రిజర్వేషన్ శాతం విషయంలో కొన్ని లోపాలున్నాయి
- కులాల చేర్పులు మార్పుల్లో లోటుపాట్లు
- లోటుపాట్లపై సిఎంకు వినతిపత్రం అందజేశాం
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ
- వర్గీకరణలో న్యాయపరమైన చిక్కులు పరిష్కరించాం
- మాదిగ, మాదిగ ఉపకులాలకు మేలు చేస్తాం
- సిఎం రేవంత్‌తో మందకృష్ణ తదితరుల భేటీ
- ఎస్సీవర్గీకరణ నివేదకలో లోపాలున్నట్లు వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి11(సాక్ష్యం):
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సీఎం రేవంత్‌తో ఆయన భేటీ అయ్యారు. వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించారని కృతజ్ఞతలు తెలిపారు. అయితే కొన్ని లోపాలు ఉన్నాయంటూ ఆయన సిఎం దృష్టికి

మిగతా 2 లో..


## జేఈఈ మెయిన్ 2025 ఫలితాలు విడుదల

సత్తాచాటిన తెలుగు విద్యార్థులు.. ఇద్దరు తెలుగు విద్యార్థులకు వందకు వంద

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(సాక్ష్యం):
దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎదురుచూస్తోన్న జేఈఈ (మెయిన్) ఫలితాలు మంగళవారం రోజు విడుదల య్యాయి. జేఈఈ మెయిన్ మొదటి విడత పరీక్షలో విద్యార్థులు సాధించిన పర్సంటైల్ స్కోరును నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించింది. ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు దేశవ్యాప్తంగా జనవరి 22, 23, 24, 28, 29 తేదీల్లో పేపర్-1 పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. విద్యార్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్‌తో పాటు క్యాప్చా

మిగతా 2 లో..







## తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన మద్యం ధరలు

హైదరాబాద్,ఫిబ్రవరి11(సాక్ష్యం):
రాష్ట్రంలో బీర్ల ధరలు పెరిగాయి. ప్రాథమిక ధర (బేసిక్ ప్రైస్)ను పెంచుతూ ఎక్సైజ్ శాఖ కొత్త ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అన్ని బ్రాండ్ల బీర్ల గరిష్ట చిల్లర ధర (ఎమ్మార్పీ)లో సుమారు 15% పెరుగుదల కనిపించనుంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, లైట్ బీరు

మిగతా 3 లో..



# మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

7 మంది హైదరాబాద్ వాసులు మృతి

కుంభమేళాకు వెళ్లొస్తుండగా విషాదం

ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఫిబ్రవరి11(సాక్ష్యం):
మహాకుంభమేళా యాత్రలో తీవ్ర విషాదం నెలకొంది. కుంభమేళాకు వెళ్లి వస్తుండగా మధ్యప్రదేశ్ లోని సిహొరారా వద్ద బస్సును ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కుంభమేళా భక్తులు ఏడుగురు మృతిచెందగా,

మిగతా 3 లో..



# సంపాదకీయం

## అవినీతి రాజకీయాలను ప్రజలే పాతరేయాలి !

వివిధ కేసుల్లో ఉన్న ప్రజాప్రతినిధులను తక్షణం రాజకీయాలకు దూరంగా చేయాల్సిన అవసరాన్ని తాజాగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రజాస్వామ్యవాదులను, లేదా భారత ప్రజలను హెచ్చరించింది. చట్టాలు చేసే ప్రజాప్రతినిధులు నేరస్తులు అయివుంటే ఆ చట్టాలు ఎలా ఉంటాయో ఊహించుకోవాలి. చట్టాలను తుంగలో తొక్కుతున్న వైనం చూస్తున్నాం. కోర్టు తీర్పులను కాలరాస్తున్న నేతలను చూస్తున్నాం. ఇలాంటి సమయంలో సుప్రీం ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ప్రజలకు కనువిప్పు కావాలి. అవినీతి, క్రిమినల్ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలంతా చైతన్యం కావాలి. మాకొద్దీ దగుల్బాజీ రాజకీయమని నినదించాల్సి ఉంది. మరో అన్నా హజారే లాగా ఉద్యమించాల్సి ఉంది. ప్రజలు తమ దేశం కోసం లేదా అవినీతి లేని రాజకీయం కోసం కొంత సమయం వెచ్చించాల్సి ఉంది. చిన్న లంచం తీసుకుంటేనే అరెస్ట్ చేసి బొక్కలో వేస్తున్న మనం..ఇప్పుడు క్రిమినల్ కేసులు, డబ్బులు స్వాహా చేసిన వారిని, ప్రజాధనం లూటీ చేసిన వారిని రాజకీయాల్లో కొనసాగించడం అవసరమా అన్నది చర్చించాలి. ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై సుప్రీం కోర్టులో సోమవారం విచారణ జరిగింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. 42 మంది లోక్‌సభ ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, కొన్ని చోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అమికస్ క్యూరీ తన నివేదికలో పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిజానికి చట్టాలు చేసే పార్లమెంట్, అసెంబ్లీలో క్రిమనల్స్ లేదా కేసులు ఉన్నవారు మంచి చట్టాలు చేస్తారని అనుకోవడానికి లేదు. బెయిల్‌పై ఉన్న జగన్ ఐదేళ్లు సిఎంగా పాలన చేశారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేశారు. తొమ్మిదిన్నరేళ్లు సిఎంగా ఉన్న కెసిఆర్ అనేక ఆర్థిక అవతవకలకు పాల్పడ్డారు. ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయనే అన్నాహజారే జనలోక్‌పాల్ బిల్లు తేవాలని డిమాండ్ చేశారు. కానీ కోర్టు కేసుల్లో ఉన్న నేతలు మళ్లీ మళ్లీ ఎన్నికవుతూ...ఈ సదాశయాన్ని తుగంలో తొక్కారు. తమ విలాసాలకు డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేశారు. అందుకు కేజ్రీవాల్ నివాసం, విశాఖలో జగన్ కట్టించిన విలాసవంతమైన భవనాలే నిదర్శనం. ప్రజలు తిండికి, గుడ్డకు కష్టపడుతుంటే ..ప్రజాధనంతో జల్సాలు చేసే నేతలు దేశానికి అవసరమా అన్నది ప్రజలే ఆలోచించాలి. ఇకపోతే కేసులు ఎదుర్కొంటున్న నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాప్యానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు. దీనిపై సుప్రీం కోర్టు ధర్మాసనం స్పందిస్తూ క్రిమినల్ కేసులుంటే ఉద్యోగంలో చేరేందుకే అనర్హులని, అలాంటిది ప్రజా ప్రతినిధులుగా ఎలా అర్హులవుతారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది.ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, దానికి అనుగుణంగా ఉన్నత పరిష్కారం ఆలోచించాలని కూడా సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొన్ని ర ష్ట్రాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. నిజానికి సుప్రీం వెలిబుచ్చిన అభిప్రాయాన్నే ఆనాడు అన్నాహజారే వెలిబుచ్చారు. రాజకీయ అవినీతిని తరిమేందుకు ప్రత్యేక కోర్టులు లేదా జనలోక్÷–పాల్ రావాలని డిమాండ్ చేశారు. నేను అవినీతికి వ్యతిరేకమని అంటున్న మోడీ కూడా దీనిగురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇకపోతే రాజకీయ నేతలు తెలివిలో ఆరితేరారు. లాలూప్రసాద్పై కేసు రాగానే ఆయన భార్యను రంగంలోకి దింపారు. తరవాత కుమారుడు రంగంలోకి దిగాడు. శిక్షపడిన వారిని పార్టీ పదవుల్లో ఉండరాదని చెబితే వారు తమ భార్యల ద్వారానో, మరెవరి ద్వారానో రిమోట్ కంట్రోల్‌తో పార్టీని నడిపిస్తున్నారు. అందువల్ల అన్ని రకాల పరిస్థితులను ఊహించి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, మేం తీసుకునే నిర్ణయం లోపభూయిష్ఠంగా ఉండరాదు. అలా ఉంటే తీర్పు ఎలాంటి ప్రభావం చూపకపోగా, వ్యవస్థపై ప్రజలు మరింతగా విశ్వాసం కోల్పోతారని కూడా సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. అందుకే రాజకీయాలు నేరమయం కావడం తీవ్ర అంశమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. క్రిమినల్ కేసుల్లో దోషిగా తేలినవారు పార్లమెంటుకు ఎలా వస్తారని విస్మయం వ్యక్తం చేసింది. 42 శాతం మంది సిటింగ్ సభ్యులపై పెండింగ్ కేసులుండడం సిగ్గుచేటని తెలిపింది. శిక్షపడ్డ ప్రజాప్రతినిధులపై కేవలంఆరేళ్ల పాటే అనర్హత వేటు వేసి వదిలేస్తే ఎలా అని కూడా సంశయించింది. వారిపై శాశ్వత వేటు వేయాలి.. చట్టాలు చేసేవారు పవిత్రంగా ఉండాలని వ్యాఖ్యానించింది. దోషిగా తేలిన వ్యక్తి రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా ఉండడం సరైనదేనా అని కూడా ప్రశ్నించింది. సుప్రీం అభిప్రాయం ప్రకారం నేరాలకు పాల్పడి శిక్ష పడ్డ రాజకీయ నేతలు చట్టసభల్లో పోటీ చేయకుండా శాశ్వతంగా నిషేధం విధించడం అవసరం. అప్పుడే మన ప్రజాస్వామ్యంలో కళంకితును దూరం చేయగలం. ఈ విషయంలో మూడు వారాల్లోగా అభిప్రాయాన్ని తెలపాలంటూ సుప్రీంకోర్టు కేంద్రాన్ని, ఎన్నికల కమిషన్‌ను ఆదేశించిన నేపథ్యంలో వారి అభిప్రాయం ఎలా ఉన్నా ప్రజలు ముఖ్యంగా ఓటేస్తున్న ఓటర్లు చర్చించాలి. క్రిమినల్ కేసుల్లో ఉన్నవారిని నెత్తికి ఎత్తుకోవాల్సిన అవసరం ఉందా అన్నది విచారణ చేయాలి. రాజకీయాలు నేరమయం కావడం తీవ్రమైన అంశంగానే చూడాలి. చట్టసభల ప్రతినిధులపై కేసుల విచారణ వేగవంతం చేయాల్సిందే. నేరచరిత్ర ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలను శాశ్వతంగా చట్టసభల్లో ప్రవేశించకుండా వేటువేయాలనే సుప్రీం అభిప్రాయానికి అనుగుణంగా ఓటర్లు స్పందించాలి. జనం స్పందించాలి. నేరమయ రాజకీయాలకు పాతరేయాలి. ప్రతిపాదనపై కేంద్రం, ఎన్నికల కమిషన్ స్పందించాలని కోరినా అల ఆజరుగుందని అనుకోవడానికి లేదు. వారు సానుకూలంగా స్పందిస్తారని ఆశించడం కూడా అత్యాశే అవుతుంది. అదేదో ప్రజలే చేయాలి. నేరమయ రాజకీయ నేతలను దూరంగా పెట్టే చైతన్యంతో సాగాలి.

## జేఈఈ మెయిన్ 2025 ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

కోడ్ వివరాలు నమోదుచేసి స్కోర్‌కార్డు డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. జేఈఈ మెయిన్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు సత్తాచాటారు. జేఈఈ మెయిన్ పరీక్షలకు దేశ వ్యాప్తంగా 13,11,544 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా.. 12,58,136 మంది హాజరయ్యారు. ఫిబ్రవరి 11న విడుదల చేసిన ఫలితాల్లో మొత్తం 14 మంది విద్యార్థులు 100 పర్సంటైల్‌తో రాణించారు. వీరిలో ఏపీ నుంచి సాయి మనోజ్ఞ గుత్తికొండ 10వ ర్యాంకులో, తెలంగాణకు చెందిన బాని బ్రత మాజీ 12వ ర్యాంకులో నిలిచారు. జేఈఈ (మెయిన్) పేపర్–2 (బీఆర్క్/బి ప్లానింగ్) ఫలితాలను తర్వాత ప్రకటించనున్నట్లు ఎన్టీఏ



వెల్లడించింది.జేఈఈ మెయిన్ సెషన్–2 దరఖాస్తు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభంకాగా.. ఫిబ్రవరి 25 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. ఏప్రిల్ 1 నుంచి 8 వరకు జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలు నిర్వహించనున్నారు. మొదటి విడత పరీక్షలు రాసినవారు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మొదటి దశ పరీక్షలో సాధించిన స్కోరుతో సంతృప్తి చెందని వారు రెండో విడత పరీక్షలు రాస్తుంటారు. ఈ రెండింటిలో ఉత్తమ స్కోరును పరిగణనలోకి తీసుకొని విద్యార్థులకు ర్యాంకులు కేటాయిస్తారు. ఆ తర్వాత సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లకు అనుగుణంగా మొత్తం 2.50లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత కల్పిస్తారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన విద్యార్థులకు జోసా కౌన్సిలింగ్ ద్వారా ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. ఏప్రిల్ 1 నుంచి 8 మధ్య సెషన్–2 పరీక్షలు నిర్వహించనున్నట్లు నిర్వహించనున్నారు. మార్చి మూడో వారంలో పరీక్ష కేంద్రాల వివరాలను ప్రకటించనున్నారు. అడ్మిట్ కార్డులను పరీక్షలకు పరీక్షకు మూడు రోజుల ముందు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనుంది. ఏప్రిల్ 25న ఫలితాలు వెల్లడి కానున్నాయి. జేఈఈ మెయిన్‌లో కనీస మార్కులు సాధించిన 2.50 లక్షల మంది మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అవకాశం కల్పిస్తారు.




# ఏఐ టెక్నాలజీతో ఉద్యోగాలు పోవు

మొదటిపేజీ తరువాయి..

నమ్మకం, పారదర్శకత ఉండేలా.. ఓపెన్ సోర్స్ సిస్టమ్ ను డెవలప్ చేయాలని సూచిన ప్రధాని.. ప్రజలే కేంద్రంగా ఉండేలా టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎలాంటి వివక్షలకు తావులేకుండా నాణ్యమైన డేటా కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. అదే సమయంలో మనల్ని తప్పుదోవ పట్టిస్తున్న సైబర్ సెక్యూరిటీ, తప్పుడు సమాచార వ్యాప్తి, డీప్ ఫేక్ వంటి వాటిని నిరోధించేందుకు ప్రయత్నాలు చేయాలని సూచించారు. ఏఐ గురించి తెలిసిన తర్వాత చాలా మందిలో ఉద్యోగాలు కోల్పోతారనే భయం పట్టుకుందని.. కానీ టెక్నాలజీ కారణంగా ఉద్యోగాలు పోయే ప్రసక్తే లేదన్నారు. కేవలం దాని స్వరూపం మారుతుందని, చరిత్ర అదే నిరూపించిందని అన్నారు. అందుకే ప్రస్తుత అవసరాలకు తగ్గట్టు యువతకు స్కిల్, రీ–స్కిల్ చేయాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అనుకున్న సమయం కంటే చాలా వేగంగా వినియోగంలోకి వస్తుందన్నారు. అందుకే.. ఈ రంగంలో పాలనా వ్యవస్థలను ఏర్పాటు చేయడం, విలువల్ని పంచుకునేందుకు, ప్రమాదాలపై హెచ్చరించుకునేందుకు, పరస్పర నమ్మకం కోసం.. ఉమ్మడి కార్యచరణ అవసరం అని అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్.. మిలియన్ల మంది జీవితాల్లో మార్పులు తెస్తుందని అన్నారు. కోట్ల మంది ఆరోగ్యం, విద్యా, వ్యవసాయం వంటి అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులకు కారణంగా నిలుస్తుందని అన్నారు. తద్వారా సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్ని చేరుకునేందుకు మరింత తేలికైన, సులువైన మార్గం దొరికినట్లైందని అన్నారు. అందుకే.. మనమంతా కలిసికట్టుగా వనరుల్ని, నైపుణ్యాల్ని ఒక్కచోటకి చేర్చాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో అనేక ఐటీ సంస్థలు వారి ఉద్యోగుల్లో చాలా మందిని తొలగిస్తున్నాయి. వారికి కనీస కోడింగ్ నాలెడ్జ్ కానీ, ఇతర సంస్థ అవసరాలకు సరిపడా పరిజ్ఞానం ఉండడం లేదని అంటున్నాయి. పైగా.. చాలా మ్యానువల్, ఒకేరకమైన పనుల్ని ఏఐ సమర్థవంతంగా చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఏఐ కారణంగా ఉద్యోగులు పోతున్నాయనే భావన ఎక్కువైంది. కానీ.. అది సరైన ఆలోచన కాదని ప్రధాని మోదీ.. అంతర్జాతీయ వేదిక నుంచి స్పష్టం చేశారు. మారుతున్న ప్రపంచంలో, మారిపోతున్న అవసరాలకు తగ్గట్టుగా మార్పులు, చేర్పులు అవసరమని%ౌ % అందుకు తగ్గట్లు యువత నైపుణ్యాలు అలవరుచుకోవాల్సి ఉంటుదన్నారు. మానవజాతి భవిష్యత్ నిర్మాణంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందన్నారు మోదీ. ప్రస్తుతం యావత్ ప్రపంచం ఏఐ ఉషోదయాన్ని కళ్లారా చూస్తోందని పేర్కొన్నారు. ఈ శతాబ్దంలో మానవ సమాజపు కోడ్‌ను ఏఐ రాస్తోందని కితాబిచ్చారు. 'మిగతా సాంకేతికతల కంటే ఏఐ భిన్నమైంది. అనూహ్య వేగంతో ఇది వికసిస్తోంది. వేగంగా దీన్ని అందరూ అందిపుచ్చుకుంటున్నారు. దేశాల సరిహద్దులతో సంబంధం లేకుండా దీని వినియోగం జరుగుతోంది' అని మోదీ తెలిపారు. ఏఐ వల్ల రాజకీయ, ఆర్థిక, భద్రత, సామాజిక రంగాల్లో పెనుమార్పులు వస్తున్నాయని ప్రధాని చెప్పారు. 'ప్రపంచ ప్రజలకు సంబంధించిన ఆరోగ్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల పురోగతికి ఏఐ తోడ్పడుతుంది. ఇందుకోసం ప్రపంచ దేశాలు నిపుణులను, వనరులను సమకూర్చుకోవాలి. దేశాలన్నీ కలిసి విశ్వసనీయమైన, పారదర్శకమైన ఓపెన్ సోర్స్ ఏఐ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి' అని మోదీ పేర్కొన్నారు. ఏఐ వల్ల సైబర్ సెక్యూరిటీకి విఘాతం కలగకుండా, తప్పుడు సమాచార వ్యాప్తి జరగకుండా, డీప్ ఫేక్స్‌ను పర్యవేక్షించేలా యంత్రాంగాలను సిద్ధం చేసుకోవాలన్నారు. 'ఏఐ' సాంకేతికతను ప్రత్యేకించి గ్లోబల్ సౌత్‌లో ఉన్న దేశాలకు అందేలా చూడాలన్నారు. ఆర్థికంగా, సాంకేతికంగా, నైపుణ్యాలపరంగా, ఇంధనవనరుల పరంగా వెనుకంజలో ఉన్న ఆయా దేశాలకు దన్నుగా నిలవాలని భారత ప్రధాని కోరారు.

'మేం (భారత్) సొంతంగా లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్‌ను అభివృద్ధి చేస్తున్నాం. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంలో ఈ కసరత్తు జరుగుతోంది. లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్‌ను మా దేశంలోని స్టార్టప్‌లు, పరిశోధకులకు చౌక ధరకు అందిస్తాం. మా దగ్గర ఉన్న విజ్ఞానాన్ని ప్రపంచ శ్రేయస్సు కోసం అందరితో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నాం' అని మోదీ వెల్లడించారు.

# ఎస్సీ వర్గీకరణ కోసం 3 దశాబ్దాలుగా పోరాటం



మొదటిపేజీ తరువాయి..

తీసుకుని వెళ్లారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. 'సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారు. ఇందులో మాదిగ, మాదిగ ఉపకులాలకు మేలు చేసే లక్ష్యంతో ఉన్నామని పేర్కొన్నారు. కేబినెట్ సబ్‌కమిటీ, న్యాయకమిషన్ వేసి అధ్యయనం చేయించామని, వేగంగా నివేదిక తీసుకుని, కేబినెట్‌లో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెట్టామని తెలిపారు. ఎలాంటి న్యాయపరమైన చర్చించి, కేబినెట్ సబ్ కమిటీ వేశామన్నారు. నివేదికల ఆధారంగా కేబినెట్‌లో చర్చించి, అసెంబ్లీలో నిర్ణయం తీసుకున్నామని వివరించారు.

దీనివల్ల ఎలాంటి న్యాయ పరమైన చిక్కులు లేకుండా చేశామని తెలిపారు సీఎం. వర్గీకరణకు



రేవంత్‌రెడ్డి భాగస్వామ్యం అయ్యారు. అందుకే వారికి ధన్యవాదాలు తెలిపాం. అయితే, జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో కొన్ని లోపాలున్నాయి. ఎస్సీలను 1,2,3 గ్రూపులుగా కాకుండా ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించాలి. నివేదికలో ఉన్న లోటుపాట్లను సరిచేస్తారని ఆశిస్తున్నాం'అని మందకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పు రాగానే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై అసెంబ్లీలో చర్చించామని గుర్తు చేశారు. రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మేలు చేస్తామని, చిక్కులు లేకుండా చేశామని అన్నారు. షెడ్యూల్డు కులాల వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ సిఫారసులను శాసనసభ ఆమోదించింది. కమిషన్ చేసిన సిఫారసుల్లో క్రిమీలేయర్ ప్రతిపాదనను తిరస్కరించింది. మిగతా వర్గీకరణ ప్రతిపాదనలను శాసనసభ ఇటీవల ఆమోదించిన విషయం తెలిసిందే. రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా, మాదిగ ఉపకులాలకు మేలు చేయాలనే మంచి లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఉందని స్పష్టం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. అసెంబ్లీలో తీర్మానం చేయాలని ప్రతిపక్ష ఎమ్మెల్యేగా అసెంబ్లీలో కొట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం లేవనెత్తిన సమస్యలు, అభ్యంతరాలను కేబినెట్ సబ్ కమిటీతో పాటు కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు సీఎం. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేలకు మందకృష్ణ మాదిగ ధన్యవాదాలు తెలిపారు. సీఎంతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారని, ఇందులో సీఎం రేవంత్ రెడ్డి భాగస్వామ్యం అయ్యారని మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం 3 దశాబ్దాలుగా పోరాటం జరుగుతుందని గుర్తు చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపామని అన్నారు. ఎన్నో సందర్భాల్లో రేవంత్ ఎమ్మార్పీఎస్‌కు అండగా ఉన్నారని గుర్తు చేశారు. షమీమ్ అక్తర్ నివేదికను ఆలస్యం లేకుండా ఆమోదించారని, రిజర్వేషన్ శాతం విషయంలో కొన్ని లోపాలున్నాయని తెలిపారు. కులాల చేర్పులు మార్పుల్లో లోటుపాట్లపై వినతిపత్రం అందజేశామని అన్నారు. ఎస్సీ కుల్లాల్లో అత్యధికంగా 62 శాతం జనాభా ఉన్న మాదిగలను రిజర్వేషన్ శాతంలో అన్యాయం జరిగిందన్నారు. ఎస్సీ జనాభాలో రెండో స్థానంలో ఉన్న మాలలను జనాభా నిష్పత్తి కంటే ఎక్కువ శాతం రిజర్వేషన్ కేటాయించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తరహాలోనే ఏబీసీడీ వర్గీకరణ చేయాలని, చేవెళ్ల డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లు ఎస్సీ వర్గీకరణను 15 నుంచి 18 శాతం పెంచి వెంటనే అమలు చేయాలని మందకృష్ణ సీఎంను కోరారు. ఎస్సీ వర్గీకరణలో ఉన్న లోటుపాట్లను రేవంత్ రెడ్డి సరిదిద్దుతారని భావిస్తున్నామని ఆయన అన్నారు.

## మెడికల్ పీజీలో స్థానిక కోటా వ్యవహారం

మొదటిపేజీ తరువాయి..

చెల్లదంటూ ఇటీవల జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తమ పిటీషన్‌పై విచారణను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. దాంతో విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలంటే.. ముందు తాము విచారణ చేపడతామని జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ క్రమంలో తదుపరి విచారణ ఏప్రిల్ 4వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆర్టికల్ 371(డి) అనుసరించి.. ఆంధ్రప్రదేశ్‌లో ఎంబీబిఎస్ చేసిన విద్యార్థులకూ పీజీలో స్థానికత కోటాలో సీట్లు కేటాయించాలంటూ దాదాపు 100 మంది జూనియర్ వైద్యులు హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ చట్టం ప్రకారం తెలుగు రాష్ట్రల్లో పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా వర్తిస్తుందని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఇక విభజన అనంతరం ఆర్టికల్ 371(డి) పదేళ్ల పాటు మాత్రమే వర్తింపజేయాలన్ననిబంధన ఉందన్న తెలంగాణ వాదనను తెలంగాణ హైకోర్టు ఈ సందర్భంగా పరిగణలోకి తీసుకోలేదు. అదీకాక 9 వ తరగతి నుంచి 12 వ తరగతి వరకు తెలంగాణలో చదివిన విద్యార్థులకు మాత్రమే స్థానికత కోటా వర్తిస్తుందని ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. తెలంగాణ రీజియన్‌లో మాత్రమే చదివిన వారికి ఈ స్థానికత వర్తిస్తుందని తెలంగాణ ప్రభుత్వం సైతం వాదించింది. ఇక ఆర్టికల్ 371(డి) ప్రకారం రాయలసీమ, ఆంధ్ర ప్రాంతంలో సైతం ఎంబిబిఎస్ చదివిన వారు కూడా తెలంగాణలో పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా కింద అర్హులేనంటూ తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆర్టికల్ 371(డి) ఉమ్మడి ఆంధప్రదేశ్‌కి వర్తిస్తున్నందు వల్ల అందులో సవరణలు చేసేంత వరకూ ఏపీ, రాయలసీమలో ఎంబీబీఎస్ చదివిన విద్యార్థులూ తెలంగాణలో స్థానిక కోటాకు అర్హులేనని స్థానిక హైకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణలో పీజీ మెడికల్ సీట్లలో సుమారు 200 మంది విద్యార్థులకు అడ్మిషన్లు లభించనున్నాయి. దీంతో హైకోర్టు తీర్పుపై తెలంగాణ ప్రభుత్వం.. సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఇక పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదంటూ జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వం లోని త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునూ తెలంగాణకు వర్తింప జేయకూడదని రేవంత్ రెడ్డి సర్కార్‌ను కోరింది. పీజీ మెడికల్ సీట్లలో స్థానికత చెల్లదంటూ త్రిసభ్య దర్మాసనం తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం తాము దాఖలు చేసిన పిటీషన్‌ను సైతం విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. అయితే విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసే ముందు తాము విచారణ చేపడతామంటూ ఏప్రిల్ 4వ తేదీకి తదుపరి విచారణను జస్టిస్ బిఆర్ గవాయ్ ధర్మాసనం వాయిదా వేసింది.

## పాతబస్తీలో మెట్రో విస్తరణ ఆపాలి

మొదటిపేజీ తరువాయి..

రైలు ఎండీ, వక్ఫ్ బోర్డు సీఈవోను పిటిషనర్ ప్రతివాదులుగా చేర్చారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై ఏపీడబ్ల్యూఎఫ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. పలు చారిత్రక కట్టడాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారని పిటిషన్‌లో పేర్కొంది. తెలంగాణ హెరిటేజ్ యాక్ట్-2017 ప్రకారం చారిత్రక కట్టడాలను పరిరక్షించాల్సి ఉందని.. పాతబస్తీలో మెట్రోమార్గం సమీపాన చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్, పురాణాహవేలీ, మొఘల్‌పుర సమాధుల వంటి చారిత్రక కట్టడాలు ఉన్నాయని వివరించింది. మెట్రోరైలు నిర్మాణం వల్ల ఆ కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొంది. మెట్రో డిజైన్‌ను హైకోర్టు లేదా నిపుణుల బృందం ఆమోదించిన తర్వాత ముందుకు వెళ్లాలని కోరింది. అప్పటి వరకు మెట్రో నిర్మాణ పనులు నిలిపివేయాలని హైకోర్టుకు ఏపీడబ్ల్యూఎఫ్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తదుపరి విచారణను హైకోర్టు 17వ తేదీకి వాయిదా వేసింది.

## తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన మద్యం ధరలు

మొదటిపేజీ తరువాయి..

ధర రూ.150 నుంచి రూ.180కి, స్ట్రాంగ్ బీరు ధర రూ.160 నుంచి రూ.190కి పెరిగే అవకాశముంది. రౌండింగ్ ఆఫ్ విధానాన్ని అనుసరించే ప్రభుత్వ ధోరణి కారణంగా ఖచ్చితమైన పెంపు వివరాలు స్పష్టతకు వస్తాయి. వైన్ షాపులు, బార్ %డ% రెస్టారెంట్లకు డిపోల్లో చేరే కొత్త స్టాక్ కొత్త ధరలకు విక్రయించబడుతుంది. అయితే, సోమవారం నాటికి డిపోల నుంచి పంపిణీ చేసిన బీర్లను పాత రేటుకే అమ్మాల్సి ఉంటుంది. బేసిక్ ధర పెంపు, బకాయిల చెల్లింపుల విషయంలో గతంలో బీర్ల తయారీ కంపెనీలు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాయి. ముఖ్యంగా కింగ్‌ఫిషర్ బ్రాండ్ కొంతకాలం సరఫరా నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వం ధరల నిర్ణాయక కమిటీ సిఫారసుల మేరకు ఎట్టకేలకు ప్రాథమిక ధర పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ పెంపుతో మద్యం వినియోగదారులపై అదనపు భారం పడనుంది. కొత్త ధరలు మంగళవారం నుంచి అమల్లోకి రానుండగా, వినియోగదారులు ముందు రోజుల్లో బీర్లను పెద్ద మొత్తంలో కొనుగోలు చేసే అవకాశముంది. ఇక ఏపీ సర్కార్ సైతం మద్యం ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. రూ.99 లిక్కర్, బీరు మినహా అన్ని కేటగిరీల్లో రేట్లు పెంచుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా లిక్కర్ రేటు బాటిల్‌పై రూ.10 మాత్రమే పెరిగిందని ఏపీ ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్ చెప్పారు. బ్రాండ్, సైజ్‌తో సంబంధం లేకుండా బాటిల్‌పై రూ.10 మాత్రమే పెంచినట్లు వెల్లడించారు. రూ.99 లిక్కర్, బీరు ధరల్లో ఎలాంటి పెరుగుదల లేదన్నారు. ధరలను మద్యం షాపులన్నీ డిస్ ప్లే చేయాలని సూచించారు.

# మాయమాటలతో బట్టలు కొనిస్తానని మోసం

హైదరాబాద్,ఫిబ్రవరి11(సాక్ష్యం): బట్టలు కొనిస్తామని నమ్మించి ఓ తల్లి నుండి మూడు నెలల చిన్నారిని దుండగులు ఎత్తుకెళ్లిన ఘటన హైదరాబాద్ కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితుల ఫిర్యాదుతో కాచిగూడ పోలీసులు గంటల వ్యవధిలోనే కేసును ఛేదించారు. ఈ ఘటనపై ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నరసయ్య చెప్పిన వివరాల ప్రకారం.. గౌలిగూడా ప్రాంతానికి చెందిన బోగ నర్సింగ్ రాజ్ పంజాగుట్ట లోని ఓ ప్రేవేట్ హాస్పిటల్ లో టెక్నీషియన్ గా పని చేస్తున్నాడు. అతనికి కార్వాన్ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి రాఘవేంద్ర , ఉమావతి అనే మహిళతో పరిచయం ఉంది. ఉమావతి పని చేస్తున్న బట్టల షాపులో పని చేస్తున్న సంధ్యారాణి అనే మహిళకు పిల్లలు లేకపోవడంతో, తాను పెంచుకోడానికి పిల్లలు కావాలని ఉమావతిని కోరింది. ఉమావతి ఈ విషయాన్ని నర్సింగ్ రాజ్ , రాఘవేంద్ర లకు తెలిపింది. వారు తమకు తెలిసిన వాళ్ళ పిల్లలను దత్తతకు ఇస్తారని , వారికి లక్షన్నర డబ్బులు ఇవ్వాలని సంధ్యారాణికి తెలిపారు. దానికి అంగీకరించిన సంధ్యారాణి తొలివిడతగా లక్ష రూపాయలు చెల్లించింది. డబ్బులు చెల్లించి ఆరు నెలలు గడుస్తున్నా ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడంతో సంధ్యారాణి వారిపై ఒత్తిడి చేసింది. దీనితో ఎవరినైనా కిడ్నప్ చేసి , ఆమెకు చిన్నారిని అందించాలని ఎ÷–లాన్ వేశారు. చాదర్ ఘాట్ చౌరస్తా లో మూడు నెలల మగ శిశువు తో భిక్షాటన చేసున్న వరలక్ష్మి అనే మహిళ ను నర్సింగ్ రాజ్ కొత్త బట్టలు ఇప్పిస్తానని మాటల్లో పెట్టాడు. తన వెంట కాచిగూడ డీ-మార్ట్ కు తీసుకెళ్లాడు. వరలక్ష్మి బట్టలు చూస్తుండగా చిన్నారిని నర్సింగ్ రాజ్ అక్కడి నుండి తీసుకొని పరారయ్యాడు. దీనితో తల్లి వరలక్ష్మి కాచిగూడ పోలీసులకు సోమవారం సాయంత్రం ఫిర్యాదు చేసింది.

కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కేసును ఛేదించారు. నర్సింగ్ రాజ్ చిన్నారిని ఆటో లో కార్వాన్ కు తీసుకెళ్లినట్లు గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకుని నర్సింగ్ రాజ్ , రాఘవేంద్రలను అదుపులోకి తీసుకన్నారు. చిన్నారిని తల్లి చెంతకు చేర్చారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని , ఉమావతి పరారీలో ఉన్నట్లు డీసీపీ తెలిపారు. ఐదు గంటల్లో కేసును ఛేదించిన ఇన్ స్పెక్టర్ చంద్ర కుమార్ , ఎస్సైలు సుభాష్ , రవి కుమార్, ఇతర సిబ్బందిని డీసీపీ అభినందించారు.

## అంతర్జాతీయ ప్రభావంతో తీవ్ర ఒడిదుడుకులు

### భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి,ఫిబ్రవరి11(సాక్ష్యం): దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోమారు నేలచూపులు చూడడంతో భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో వరుసగా ఐదో రోజూ సూచీలు భారీ నష్టాలు ఎదుర్కొన్నాయి. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25 శాతం టారిఫ్ విధిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనడం, ఈ విషయంలో ఎలాంటి మినహాయింపులూ ఉండవన్న ప్రకటనలు వాణిజ్య యుద్ధ భయాలను తీవ్రతరం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్‌లో సైతం అమ్మకాలు వెల్లువెత్తాయి. ఓ దశలో సెన్సెక్స్ 1200 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 23వేల దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 77,384.98 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత నష్టాల్లోకి వెళ్లింది. ఉదయం ఓ మోస్తరు నష్టాల్లో ట్రేడయిన సెన్సెక్స్.. మధ్యాహ్నం తర్వాత భారీ నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 76,030.59 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది.



చివరికి 1018.20 పాయింట్ల నష్టంతో 76,293.60 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 22,986.65 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 309.80 పాయింట్ల నష్టంతో 23,071.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 60 పైసలు మేర బలపడి 86.85 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. జొమాటో, టాటా స్టీల్, టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.9 లక్షల కోట్లు ఆవిరై రూ.408 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 76 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2932 డాలర్ల వద్ద కొనసాగుతోంది. స్టీల్, అల్యూమినియంపై టారిఫ్ విధించడంతో పాటు రానున్న రెండ్రోజుల్లో తమపై సుంకాలు వేస్తున్న వారిపై ప్రతీకార సుంకాలు విధిస్తానంటూ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు వాణిజ్య భయాలను పెంచుతున్నాయి. దేశీయ ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 10న కూడా రూ.2,463 వేల కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. దేశీయంగా రూపాయి మరింత బలహీన పడుతుండడం కూడా విదేశీ మదుపర్ల అమ్మకాలకు ప్రధాన కారణంగా నిలుస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. క్యూ3 ఫలితాలు సైతం మెప్పించకపోవడం ఇంకో కారణమని విశ్లేషిస్తున్నారు.

## స్కూల్ డేస్‌లో నేనూ అల్లరి పిల్లనే

### ఎగ్జామ్స్ భయం వీడి ముందుకు సాగాలి

### పరీక్షాపై చర్చా కార్యక్రమంలో నటి దీపికా పదుకొణె

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(సాక్ష్యం): స్కూల్లో చదువుకునేటప్పుడు తానూ అల్లరి పిల్లనే అని అంటున్నారు బాలీవుడ్ నటి దీపికా పదుకొణె. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏటా నిర్వహించే 'పరీక్షా పే చర్చ 'ను ఈసారి కాస్త వినూత్నంగా నిర్వహించారు. ఇందులోభాగంగా నటి దీపిక పాల్గొని.. మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు సలహాలిచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియోను తాజాగా ఆమె తన ఇన్‌స్టా ఖాతాలో పంచుకున్నారు.'చిన్నప్పుడు స్కూల్లో నేనూ సోఫాలు, టేబుల్స్, కుర్చీలు ఎక్కి అల్లరి చేసేదాన్ని. చదువుకునే రోజుల్లో చాలా ఒత్తిడి ఉంటుంది. ఉదాహరణకు నాకు లెక్కలంటే చాలా భయం. ఇప్పటికీ అందులో నేను వీక్‌గానే ఉంటా. అయితే, ఆ భయాన్ని అధిగమించాలి. ప్రధాని మోదీ రాసిన 'ఎగ్జామ్ వారియర్స్' పుస్తకంలో వివరించినట్లుగా.. సమస్యను లోలోపల అణచిపెట్టుకోకుండా.. బయటకు చెప్పాలి. మీ తల్లిదండ్రులు, స్నేహితులు, కుటుంబసభ్యులు, టీచర్లతో పంచుకోవాలి. జర్నల్ లేదా డైరీ రాయడం అలవాటు చేసుకోవాలి. మిమ్మల్ని మీరు వ్యక్తపర్చుకోవడం కోసం అది గొప్ప మార్గం' అని దీపిక వివరించారు. తాను కూడా ఒక దశలో కుంగుబాటు సమస్యను ఎదుర్కొన్నట్లు నటి ఈసందర్భంగా తెలిపారు. దీపిక ఎపిసోడ్‌కు సంబంధించి తాజాగా ట్రైలర్ మాత్రమే పంచుకున్నారు. పూర్తి వీడియోను ఫిబ్రవరి 12న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. ఈసందర్భంగా ప్రధాని మోదీకి దీపిక కృతజ్ఞతలు తెలియజేశారు. మానసిక ఆరోగ్యంపై అవగాహన చాలా ముఖ్యమని అభిప్రాయపడ్డారు.

కాగా.. 'పరీక్షా పే చర్చ'లో భాగంగా సోమవారం దిల్లీలోని సుందరవనంలో ప్రధాని మోదీ (ఖఓ ఓనీటతి) విద్యార్థులతో ముచ్చటించారు. పరీక్షలే జీవితంలో సర్వస్వంగా చూడకూడదని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఇతరులతో పోల్చడం మానుకోవాలని, బయటివారికి చూపించడానికి మోడల్స్‌గా వారిని ఉపయోగించుకోకూడదని సూచించారు. ఇక ఈ ఏడాది 'పరీక్షా పే చర్చ'లో దీపికా పదుకొణెతో పాటు బాక్సర్ మేరీ కోమ్, ఆధ్యాత్మిక గురువు సద్గురు జగ్గీ వాసుదేవ్, యూట్యూబర్-టెక్నికల్ గురు రాధికాగుప్తా వంటి వివిధ రంగాల ప్రముఖులు కూడా పాల్గొని విద్యార్థులతో తమ అనుభవాలను, పరిజ్ఞానాన్ని పంచుకున్నారు. అందుకు సంబంధించిన పాడ్‌కాస్ట్ ఎపిసోడ్స్‌ను త్వరలోనే విడుదల చేయనున్నారు.



## తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తాయి



మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యేలందరూ ఓడిపోతారని అన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఈ నెల 15న తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నుంచి సుమారు వెయ్యి మందితో చేరికల కార్యక్రమం చేపట్టనున్నట్లు సమాచారం. అయితే, ఎలాంటి ఎన్నికలను అయినా ఎంతో ప్రతిష్టాత్మకంగా



తీసుకునే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉండడం ఆ పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఇది బూస్టప్ గా మారుతుందని అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీ ఇప్పటికే దూకుడు పెంచాయి. రెండు పార్టీలు ప్రచారానికి సంబంధించి సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాయి. భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తూ ప్రధాన జాతీయ రాజకీయ పార్టీలు పక్కా వ్యూహరచనతో ముందుకెళ్తున్నాయి. ఉద్యమ పార్టీగా వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని రెండు సార్లు ఏలిన బీఆర్ఎస్ పార్టీ మాత్రం చేతులెత్తేయం రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారింది. ఎర్రవల్లి ఫాం హౌస్ కే పరిమితమైన కేసీఆర్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఎప్పుడో ఓ సారి బీఆర్ఎస్ నాయకులు ఆయనను ఫాం హౌస్ లో కలుస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ కవిత అడపాదడపా పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం ఉదయం 9:15 గంటల ప్రాంతంలో జాతీయ రహదారి (30) మీద మోహ్లా బార్గి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మొదట మృతులు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారని భావించారు. వారి వద్ద ఉన్న వివరాలు పరిశీలిస్తే హైదరాబాద్ లోని నాచారానికి చెందిన వారిగా పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. మృతులను సంతోష్, శశికాంత్, నవీన్, బాలకృష్ణ, రవి, ఆనంద్‌లుగా గుర్తించారు. వీరు నాచారంలోని రాఘవేంద్ర నగర్, కార్తికేయ నగర్ కు చెందినవారు అని మధ్యప్రదేశ్ పోలీసులు సమాచారం ఇచ్చారు.హైదరాబాద్ లోని నాచారానికి చెందిన కొందరు భక్తులు ఓ ప్రైవేట్ వాహనంలో కుంభమేళాకు వెళ్లారు. ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి పూజలు చేసిన అనంతరం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం %చీఎ%-30పై మోహ్లా-బార్గి వంతెన సమీపంలో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. భక్తులు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఓ ట్రక్కు ఢీకొట్టడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఏడుగురు ఏపీ వాసులు చనిపోగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం సమీపంలో ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న జబల్‌పూర్ కలెక్టర్, జిల్లా ఎస్పీ సహా ఉన్నతాధికారులు ప్రమాదం జరిగిన చోటుకు వెళ్లి పరిశీలించారు. ఈ రోడ్డు ప్రమాదం కారణంగా జబల్పూర్ లోని సిహోరా బైపాస్ వద్ద 10 నుంచి 15 కిలోమీటర్ల మేర భారీ ట్రాఫిక్ జామ్ అయింది. వేల వాహనాలు రోడ్డు మీద నిలిచిపోయి ప్రజలు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదానికి గురైన వాహనం నెంబర్ ఏపీ29 %ఔ% 1525 గా ఉండటం చూసి మినీ బస్సు ఏపీకి చెందినదిగా భావించారు. బాధితులను సంప్రదించగా, వారు హైదరాబాద్ లోని నాచారం నుంచి కుంభమేళాకు వచ్చి వెళ్తున్నారని జబల్‌పూర్ పోలీసులు తెలిపారు. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని.. గాయపడిన వ్యక్తి కుటుంబానికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

## తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ఫియర్

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ప్రభుత్వం ఇతర రాష్ట్రాల నుంచి కోళ్లు రాకుండా అడ్డుకునేందుకు సరిహద్దుల్లో 24 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో మూడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి.. ఏపీ నుంచి తెలంగాణకు వస్తున్న కోళ్ల వాహనాలను వెనక్కి పంపుతున్నారు. ఏపీలో అధికారులు కూడా బర్డ్ ఫ్లూ కారణంగా అప్రమత్తమయ్యారు. తూర్పుగోదావరి జిల్లాలో మరోసారి రెడ్ జోన్, సర్వే లెన్స్ జోన్ లు ఏర్పాటు చేశారు. పెరవలి మండలం కానూరు గ్రామ పౌల్ట్రీల్లో శాంపిల్స్ కు బర్డ్ ఫ్లూ పాజిటివ్ గా పూణె ల్యాబ్ నిర్ధారణ అయింది. దీంతో రాజమండ్రి కలెక్టరేట్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ 95429 08025 నెంబర్ తో ఏర్పాటు చేశారు. కోళ్లు ఎక్కడ చనిపోతున్న పశు సంవర్ధక శాఖ అధికారులకు సమాచారాన్ని అందించాలనీ హై అలెర్ట్ జారీ చేశారు. అలాగే ప్రజలు కొన్ని రోజులు పాటు చికెన్ తినడం తగ్గించాలనీ జిల్లా కలెక్టర్ ప్రశాంతి సూచనలు ఇచ్చారు. ఇటీవల నిడదవోలు, తాడేపల్లిగూడెం, తణుకు, ఉంగుటూరు పరిసర ప్రాంతాల్లో లక్షలాది కోళ్ళు చనిపోతున్నాయి. ఒక్కో పౌల్ట్రీ ఫాం లో రోజుకు 10 వేలకు కోళ్లు చనిపోతూండటంతో.. బర్డ్ ఫ్లూ టెస్టులు చేయించారు. కానూరు శాంపిల్స్ కు ల్యాబ్ రిపోర్ట్ రావడంతో సంబంధిత శాఖలతో అత్యవసర సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్.. కానూరు గ్రామ పరిధిలో ఒక కిలోమీటర్ రెడ్ జోన్ గాను, పది కిలోమీటర్లు సర్వేలెన్స్ జోన్ గా విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ పరిధిలో 144, 133 సెక్షన్ అమలు చేయాలని పోలీస్ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వైరస్ లక్షణాలు ఏ ఒక్కరిలో కనిపించిన వారికి యాంటీ వైరస్ మందులు అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆ పౌల్ట్రీ నుంచి ఒక కిలోమీటర్ లోపు బర్డ్స్(కోళ్లు), క్రోడిగుడ్లను కాల్చి వేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఇంకా మిగిలిన ప్రాంతాల కోళ్ల శాంపిల్స్ కు సంబంధించిన ల్యాబ్ రిపోర్ట్ లు రావాల్సి ఉంది. తణుకులోని వేల్పూరు గ్రామం కృష్ణానందం పౌల్ట్రీలో సోకిన ఏవియన్ ఇన్ఫ్లుఎంజా పై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు ఆదేశాలను జారీ చేశారు. 17 గ్రామాలు సర్వేలెన్స్ జోన్‌లో ఉన్నాయని, వాటిలో కొమరవరం, అత్తిలి, కావలిపురం, ఇయెర్ చెరువు, గోటేరు, మండపాక, ఇరగవరం, తేతలి, రేలంగి గుమ్మంపాడు, పాలి, ఒరిగేడు, బల్లిపాడు, తనుకియు, మల్లిపాడు, అర్జునిడిపాలెం ఉన్నాయన్నారు. ఈ పరిధిలోని అన్ని చికెన్ దుకాణాలు, గుడ్డులు దుకాణాలు మూసివేయడానికి ఆదేశించినట్లు తెలిపారు. వ్యాధి సోకిన మరియు హెచ్చరిక జోన్ (0-10 కి.మీ) లోపల మరియు వెలుపల కోళ్లు మరియు గుడ్ల రవాణా పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. ఆర్ఆర్ బృందాలకు యాంటీ వైరల్ మందులను, కోళ్ల తొలగింపు కార్యకలాపాలలో పాల్గొన్న సిబ్బంది అందరి ఆరోగ్యాన్ని పర్యవేక్షించడానికి వైద్య సిబ్బంది ఏర్పాటు చేయాలని డి ఎం అండ్ హెచ్ ఓ ఆదేశించారు. అడవి, వలస పక్షుల మరణాలు ఆ ప్రాంతంలో ఏమైనా జరిగితే పరిశీలించేందుకు సిబ్బందిని ఏర్పాటు చేయాలని జిల్లా అటవీ అధికారిని ఆదేశించారు. బర్డ్ ఫ్లూ సోకి చనిపోయి కోళ్లను తిన్నా.. బర్డ్ ఫ్లూ సోకినట్లుగా తెలియకపోయినా ఆ చికెన్ తిన్నా మనుషులకు కూడా ఆ ఫ్లూ సోకే అవకాశం ఉందన్న రిపోర్టులు ఉన్నాయి. అందుకే ప్రభుత్వ యంత్రాంగం అంతా అప్రమత్తమయింది. ఎపిలో బర్డ్‌ఫ్లూ కారణంగా ఆంధ్రా నుంచి తెలంగాణకు బాయిలర్ కోళ్లను తరలించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఆంధ్రా-తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన రామాపురం క్రాస్ రోడ్‌లోని అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు ముమ్మరం చేశారు. బాయిలర్ కోళ్లకు బర్డ్ ఫ్లూ వైరస్ సోకడంతో ఆంధ్రా నుంచి తెలంగాణకు బాయిలర్ కోళ్లను తరలించకుండా పోలీసులు



ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 6 వ తేదీన ఆదేశాలు జారీ చేయడంతో రోజుకు ఇద్దరు నుంచి ముగ్గురు చొప్పున వెటర్నరీ సంబంధిత అధికారులు సరిహద్దు తనిఖీ విధుల్లో ఉన్నారు. ఏపీలో బర్డ్ ఫ్లూ విజృంభించిన సంగతి తెలిసిందే. గోదావరి జిల్లాల్లో వైరస్‌తో లక్షల కోళ్లు చనిపోతున్నాయి. మరీ ముఖ్యంగా.. తూర్పు గోదావరి జిల్లాలో బర్డ్ ఫ్లూ ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. దీంతో.. రెడ్ జోన్, సర్వేలెన్స్ జోన్‌లు ఏర్పాటు చేశారు. పెరవలి మండలం కానూరు గ్రామ పౌల్ట్రీల్లో సేకరించిన శాంపిల్స్‌కు బర్డ్ ఫ్లూ పాజిటివ్?గా నిర్ధారణ అయింది. ప్రజలు కొన్ని రోజుల పాటు చికెన్ తినడం తగ్గించాలని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరించింది. నిడదవోలు, తాడేపల్లిగూడెం, తణుకు, ఉంగుటూరు పరిసర ప్రాంతాల్లో లక్షలాది కోళ్ళు మృత్యువాత పడ్డాయి. ఒక్కో పౌల్ట్రీ ఫాంలో రోజుకు 10 వేలకు పైగా కోళ్లు మృతి చెందినట్లు సమాచారం. బర్డ్ ఫ్లూ సోకిన కోళ్లను ఇప్పటికే పూడ్చి పెట్టడం, కాల్చేయడం చేస్తున్నారు. ఇప్పటికే 75 శాతం వైరస్ సోకిన కోళ్లు, కోడిగుడ్లను కాల్చి వేసినట్లు పౌల్ట్రీ యజమానులు తెలిపారు. గడచిన ఐదారు రోజుల్లో పౌల్ట్రీ నుంచి కోళ్లను ఏయే ప్రాంతాలకు వాహనాల ద్వారా రవాణా చేశారో ఆరా తీయాలని రవాణా శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన గవర్నర్ భల్లా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(సాక్ష్యం): మణిపూర్ గవర్నర్ అజరుకుమార్ భల్లా రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ ఎంపి జైరాం రమేష్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. నిర్దేశిత సమయంలో అసెంబ్లీ నిర్వహించడంలో గవర్నర్ నిర్లక్ష్యం చేశారని అన్నారు. వరుసగా రెండు శాసనసభ సమావేశాల మధ్య ఆరు నెలల కంటే ఎక్కువ గ్యాప్ ఉండకూడదని ఆదేశించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 174 (1)ని మణిపూర్ గవర్నర్ ఉల్లంఘించారని జైరాం రమేష్ ఆరోపించారు. ఫిబ్రవరి 10న ప్రారంభం కావాల్సిన 12వ మణిపూర్ శాసనసభ 7వ సెషన్‌ను రద్దు చేస్తున్నట్లు అసెంబ్లీ కార్యదర్శి కె. మేఘజిత్ సింగ్ ఆదివారం విడుదల చేసిన నోటీసు పేర్కొంది. ఈ నోటీసు గవర్నర్ వైఫల్యం కనిపిస్తుందని జైరాం రమేష్ ఎక్స్‌పోస్టులో మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'రెండు అసెంబ్లీ సమావేశాల మధ్య గడువు ఆరు నెలల కంటే ఎక్కువ ఉండకూడదని రాజ్యాంగంలోని ఆర్టికల్ 174(1) పేర్కొంది.


**ప్రుడెన్షియల్ షుగర్ కార్పోరేషన్ లిమిటెడ్**
CIN: L15432TG1990PLC032731
నమోదిత కార్యాలయం చిరునామా: "ఆకాష్ గంగ", ప్లాట్ నెం.144, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500 073, తెలంగాణ రాష్ట్రం, ఇండియా

**డిసెంబర్ 31, 2024తో ముగిసిన 3వ త్రైమాసికం మరియు తొమ్మిది నెలల ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు (స్టాండ్ అలోన్ & కన్సాలిడేటెడ్)** (రూ. లక్షల్లో)

| క్ర. సం. | వివరాలు | స్టాండ్ అలోన్ | | | | | కన్సాలిడేటెడ్ | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | త్రైమాసిక ముగింపు | | తొమ్మిది నెలలు | | సంవత్సర ముగింపు | త్రైమాసిక ముగింపు | | తొమ్మిది నెలలు | | సంవత్సర ముగింపు |
| | | 31.12.2024 | 31.12.2023 | 31.12.2024 | 31.12.2023 | 31.03.2024 | 31.12.2024 | 31.12.2023 | 31.12.2024 | 31.12.2023 | 31.03.2024 |
| | | ఆడిట్ చేయని | ఆడిట్ చేయని | ఆడిట్ చేయని | ఆడిట్ చేయని | ఆడిట్ చేసిన | ఆడిట్ చేయని | ఆడిట్ చేయని | ఆడిట్ చేయని | ఆడిట్ చేయని | ఆడిట్ చేసిన |
| 1 | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 3441.18 | 2,665.25 | 8,952.87 | 3,654.38 | 3516.92 | 3,516.92 | 2,802.28 | 9,496.72 | 4,025.24 | 11,293.30 |
| 2 | పన్నుకు ముందు కాలానికి నికర లాభం / (నష్టం) (పన్ను మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటమ్స్#) | 89.56 | 205.50 | 143.60 | 450.93 | 516.04 | 149.13 | 335.38 | 636.50 | 797.80 | 887.20 |
| 3 | పన్నుకు ముందు కాలానికి నికర లాభం / (నష్టం) (మినహాయింపు తర్వాత మరియు / లేదా అసాధారణ ఐటమ్స్#) | 89.56 | 205.50 | 143.60 | 450.93 | 472.58 | 149.13 | 335.38 | 636.50 | 797.80 | 843.74 |
| 4 | పన్ను తర్వాత కాలానికి నికర లాభం / (నష్టం). (అసాధారణ తర్వాత మరియు / లేదా అసాధారణ ఐటమ్స్ు) | 67.81 | 148.33 | 108.89 | 325.44 | 357.80 | 110.81 | 242.07 | 464.67 | 575.80 | 625.71 |
| 5 | ఈ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [అ కాలానికి (పన్ను తర్వాత) లాభం / (నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత#) | - | - | - | - | - | - | - | - | - | - |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 |
| 7 | రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) గత సంవత్సరం ఆడిట్ చేయబడిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా | - | - | - | - | 5,095.16 | - | - | - | - | 7,005.34 |
| 8 | ఒక్కో షేరుకు ఆదాయాలు (ఒక్కొక్కటి రూ.1/-) (కొనసాగించే మరియు లిపివేయబడిన కార్యకలాపాల కోసం) | | | | | | | | | | |
| | • బేసిక్ | 0.21 | 0.46 | 0.34 | 0.45 | 0.64 | 0.34 | 0.75 | 1.44 | 1.79 | 1.94 |
| | • డైల్యూటెడ్ | 0.21 | 0.41 | 0.33 | 0.45 | 0.64 | 0.40 | 0.67 | 1.41 | 1.79 | 1.94 |

గమనిక:
ఎ) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడ్డాయి మరియు ఫిబ్రవరి 10, 2025న జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశంలో ఆమోదించబడింది.
బి) సెబి (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు దాఖలు చేసిన త్రైమాసిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారం. త్రైమాసిక మరియు ఆర్థిక సంవత్సర ఫలితాల పూర్తి ఫార్మాట్ స్టాక్ ఎక్స్ఛేంజ్(లు) మరియు లిస్టెడ్ ఎంటిటీ వెబ్‌సైట్ (www.bseindia.com) & (www.nseindia.com)లలో మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో (www.prudentialsugar.com) అందుబాటులో ఉంటుంది.

ప్రుడెన్షియల్ షుగర్ కార్పోరేషన్ లిమిటెడ్ కొరకు
సం/- వినోద్ బైద్,
ఛైర్మన్ & డైరెక్టర్
DIN: 00010142

తేది: ఫిబ్రవరి 10, 2025
ప్రదేశం: హైదరాబాద్



**పబ్లిక్ నోటీసు**

ఫారం నెం. INC-26

[కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) నియమాలు, 2014లోని రూల్ 30 ప్రకారం]
కేంద్ర ప్రభుత్వం ముందు, ప్రాంతీయ డైరెక్టర్, దక్షిణ ప్రాంతం
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) విషయంలో మరియు కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రెల్స్, 2014లోని రూల్ 30లోని సబ్-రూల్ (5)లోని క్లాజ్ (ఎ) విషయంలో మరియు
సెంట్‌కార్ట్ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో
రిజిస్టర్డ్ కార్యాలయం ఇం.నం.1-7-218/2, మల్లికార్జున నిలయం, హనుమాన్ నగర్, చైతన్యపురి, హైదరాబాద్-500607, తెలంగాణ
...............(దరఖాస్తుదారు)

ఫిబ్రవరి 07, 2025న జరిగిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదించబడిన ప్రత్యేక తీర్మానం ప్రకారం, కంపెనీ యొక్క అసోసియేషన్ మెమోరాండం మార్పును ధృవీకరించాలని కోరుతూ కంపెనీ 2013 కంపెనీ చట్టంలోని సెక్షన్ 13 కింద కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని కంపెనీ ప్రతిపాదిస్తున్నట్లు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. కంపెనీ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్ పరిధిలోని "తెలంగాణ రాష్ట్రం" నుండి ముంబైలోని కంపెనీస్ రిజిస్ట్రార్ పరిధిలోని "మహారాష్ట్ర రాష్ట్రం"గా కంపెనీస్ మార్చుకునేందుకు కంపెనీకి వీలు కల్పిస్తుంది.
కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీస్ ప్రతిపాదిత మార్పు వల్ల ప్రభావితం అయ్యే అవకాశం ఉన్న ఏ వ్యక్తి అయినా MCA-21 పోర్టల్ (www.mca.gov.in)లో పెట్టుబడిదారుల ఫిర్యాదు ఫారం లేదా డెలివరీ చేయడానికి కారణం లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా ప్రాంతీయ డైరెక్టర్‌కు "3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టియన్నారం గ్రామం, హయత్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ" అనే చిరునామాలో తన ఆసక్తి యొక్క స్వభావం మరియు వ్యతిరేకతకు గల కారణాలను పేర్కొంటూ అఫిడవిట్ ద్వారా మద్దతు ఇచ్చిన అభ్యంతరాలను ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజులలోపు దరఖాస్తుదారు కంపెనీకి దాని రిజిస్టర్డ్ ఆఫీసులో క్రింద పేర్కొన్న చిరునామాలో ఒక కాపీతో సహా పంపవచ్చు.

సెంట్‌కార్ట్ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
హెచ్.నెం-1-7-218/2, మల్లికార్జున నిలయం, హనుమాన్ నగర్, చైతన్యపురి, హైదరాబాద్-500607 తెలంగాణ

దరఖాస్తుదారు తరపున మరియు కొరకు

సం/- యశోరాజ్ త్యాగి, అదనపు డైరెక్టర్, DIN: 06745867
సం/- జోగిందర్ రాణా, అడిషనల్ డైరెక్టర్, DIN: 02418663

తేదీ: 12.02.2025
స్థలం: హైదరాబాద్



**బహిరంగ ప్రకటన**

న్యాయపరమైన అభిప్రాయము కొరకు **శ్రీమతి ఎస్. వినోద, భర్త హనుమంత్ రెడ్డి,** మహబూబ్ నగర్ జిల్లా, ఫరూఖ్‌నగర్ మండలం, ఫరూఖ్‌నగర్ గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.4, 135.88 చదరపు అడుగులు, సర్వే నెం. 217, ఋణం పొందుటకు, షాద్‌నగర్‌కి చెందిన ఫైలు ఇండియా షెల్టర్ ఫైనాన్స్ కార్పోరేషన్ లిమిటెడ్ నాకు అప్పగించినదని, యావద్మంది ప్రజలకు ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా, దాఖలు చేయబడిన డాక్యుమెంట్లలో లింక్ డాక్యుమెంట్లు అనగా 1) 15.12.2003 తేదీతో కలిగిన విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. 5972/2003, షాద్‌నగర్‌లో రిజిస్టర్, మరియు దానికి చెందిన అయిన లింకు డాక్యుమెంట్ల యొక్క సర్టిఫైడ్ కాపీ ఉన్నది. విచారణలో ఒరిజినల్ కనిపించుట లేదని తెలియవచ్చినది. డాక్యుమెంట్లను అక్రమంగా స్వాధీనంలో కలిగియున్న వ్యక్తి/వ్యక్తులతో వ్యవహరించరాదని సామాన్య ప్రజలు ఇందు మూలముగా హెచ్చరించబడియున్నారు. ఎవరైన వ్యక్తి/వ్యక్తులు పై ఆస్తికి సంబంధించి కనిపించని డాక్యుమెంట్లతో ఏ విధమైన వ్యవహారము నిర్వహించిననూ వారి స్వంత బాధ్యతపై చేయవలెను మరియు అట్టి వ్యవహారము గుర్తించబడదు.
సదరు ఆస్తిపై ఎవరికేని, ఏదేని క్లైయిము, ఆసక్తి, ఆక్షేపణ కలిగినచో సదరు దానిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 7 దినములలోపుగా దిగువ సంతకం దారుకు తెలియచేయవలెను. లేనిచో సదరు ఆస్తిపై తదుపరి ఎట్టి క్లైయిమూ పరిశీలించబడదు.

**మేరెడ్డి నర్సింహ్మారెడ్డి, ప్యానల్ అడ్వకేట్**
ఇంటి నం. 11-13-194/1/4, ప్లాట్ నెం.5, రోడ్ నం. 3, గ్రీన్ హిల్స్ కాలనీ, కొత్తపేట, రంగారెడ్డి జిల్లా-500035.
ఫోన్ నం. 63014 26732



**బహిరంగ ప్రకటన**

న్యాయపరమైన అభిప్రాయము కొరకు **శ్రీ. ఒంటెద్దు బాలస్వామి, తండ్రి ముత్యాల్,** మహబూబ్‌నగర్ జిల్లా, కొడంగల్ మండలం, కోస్గి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం. 57, 120 చదరపు అడుగులు, సర్వే నెం. 1666, ఋణం పొందుటకు, మహబూబ్ నగర్‌కి చెందిన ఫైలు ఇండియా షెల్టర్ ఫైనాన్స్ కార్పోరేషన్ లిమిటెడ్ నాకు అప్పగించినదని, యావద్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, దాఖలు చేయబడిన డాక్యుమెంట్లలో లింక్ డాక్యుమెంట్లు అనగా 1) 09-10-2014 తేదీతో కలిగిన విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. 2129/2014, కొడంగల్‌లో రిజిస్టర్, 2) 09-02-2001 తేదీతో కలిగిన విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. 323/2001, కొడంగల్‌లో రిజిస్టర్, మరియు దానికి చెందిన అయిన లింకు డాక్యుమెంట్ల యొక్క సర్టిఫైడ్ కాపీ ఉన్నది. విచారణలో ఒరిజినల్ కనిపించుట లేదని తెలియ వచ్చినది. డాక్యుమెంట్లను అక్రమంగా స్వాధీనంలో కలిగియున్న వ్యక్తి / వ్యక్తులతో వ్యవహరించరాదని సామాన్య ప్రజలు ఇందు మూలముగా హెచ్చరించబడియున్నారు. ఎవరైన వ్యక్తి/వ్యక్తులు పై ఆస్తికి సంబంధించి కనిపించని డాక్యుమెంట్లతో ఏ విధమైన వ్యవహారము నిర్వహించిననూ వారి స్వంత బాధ్యతపై చేయవలెను మరియు అట్టి వ్యవహారము గుర్తించబడదు.
సదరు ఆస్తిపై ఎవరికేని, ఏదేని క్లైయిము, ఆసక్తి, ఆక్షేపణ కలిగినచో సదరు దానిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 7 దినములలోపుగా దిగువ సంతకందారుకు తెలియచేయవలెను. లేనిచో సదరు ఆస్తిపై తదుపరి ఎట్టి క్లైయిమూ పరిశీలించబడదు.

**మేరెడ్డి నర్సింహ్మారెడ్డి, ప్యానల్ అడ్వకేట్**
ఇంటి నం. 11-13-194/1/4, ప్లాట్ నెం.5, రోడ్ నం. 3, గ్రీన్ హిల్స్ కాలనీ, కొత్తపేట, రంగారెడ్డి జిల్లా-500035.
ఫోన్ నం. 63014 26732

## నూతన సేవలను సద్వినియోగం చేసుకోండి



-ఈడీఎం ఉదయ్ కుమార్

**సాక్ష్యంన్యూస్,నారాయణఖేడ్:** మీసేవలో నూతన రేషన్ కార్డు,యూడీఐడీ వచ్చిన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా ఈడీఎం ఉదయ్ కుమార్ అన్నారు.మంగళవారం ఈడీఎం మేనేజర్ ప్రదీప్ తో కలసి నారాయణఖేడ్ పట్టణంలోని మీసేవ కేంద్రాలను ఆకస్మింగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మీసేవ నిర్వాహకులు వినియోగదారులకు మెరుగైన సేవలను అందించాలని,నిర్ణీత ధర తీసుకోవాలన్నారు. వేసవి కాలం రానందున వినియోగదారుల కోసం మంచినీటి సౌకర్యం కేంద్రంలో ఏర్పాటు చేయాలన్నారు. నూతనంగా వచ్చిన రేషన్ కార్డు, యూడీఐడీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అనుమతి లేకుండా బట్టీలకు కలప తరలింపు..!



* జోరుగా అక్రమ కలప రవాణా..
* నేల కొరుగుతున్న వేలాది వృక్షాలు..
* మైనర్ తో డ్రైవింగ్
* పట్టించుకోని సంబంధిత అధికారులు..

**మహబూబాబాద్ జిల్లాప్రతినిధి ఫిబ్రవరి 11 సాక్ష్యం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో ఇటుక బట్టీల యజమానులు తమ పలుకుబడితో వేప, చింత, సించింత, తుమ్మ కలపను అక్రమ మార్గంలో ఇటుకలను కాల్చేందుకు ఇటుక బట్టీలలో పచ్చి కలపను వాడుతున్నట్లు సమాచారం. దీనిపై ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పట్టించుకోవడం లేదు పలుమార్లు చెప్పిన నిమ్మకు నీరెత్తి విధంగా ఉంటున్నారు.ఇటుక బట్టీలలో వేప, తుమ్మ కర్ర బట్టీల కోసం ట్రాక్టర్ యజమానులు అక్రమంగా కలప తరలిస్తున్నారు. ట్రాక్టర్ మైనర్ బాలురు డ్రైవింగ్ చేస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధించి అధికా రులు దీనిపై కఠిన చర్య తీసుకోవాలని మరిపెడ మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.పూర్తి వివరాలతో వచ్చే సంచికలో చదవండి మీ సాక్ష్యంన్యూస్‌లో

## ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ నామినేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి



న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.

**సాక్ష్యం న్యూస్ సంగారెడ్డి జిల్లా:** కరీంనగర్ జిల్లా, కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ నామినేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి పోటాపోటీలో బరిలో ఉన్నాడు. ఈ తరుణంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా గ్రాడ్యుయేట్స్ కు మరియు టీచర్స్ కు విజ్ఞప్తి చేస్తూ ప్రతి ఒక్కరూ అమూల్యమైన ఓటుని విద్యార్థుల పక్షాన టీచర్ల పక్షాన పోరాడే తత్వం గల , హక్కులను సాధించే విధంగా దశ దిశల ముందుకెళ్లే ఘనతగల ఢిల్లీ వరకు గొంతు విప్పే ప్రజల పక్షాన పోరాడే మేధావి వర్గానికి చెందిన, అత్యుత్తమ స్థాయిలో విద్యను అభ్యసించిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ గారికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్స్ కి మరియు టీచర్స్ కి పేరుపేరునా విజ్ఞప్తి చేశారు.

## క్షయ (టీబి )వ్యాధి నిర్ధారణ పరీక్షలు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 సాక్ష్యం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ లో క్షయ (టీబి )వ్యాధి నిర్ధారణ కొరకు 2 వారాలు నుండి తగ్గని దగ్గు, జ్వరం ఉన్న వారి నుండి మండలం లో ఉన్న గ్రామాల నుండి తేమడా (కళ్ళే )39 శాంపిల్స్ తీసుకొని రావడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి తెలిపారు. ఈ శాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపి టీబి నిర్ధారణ అయితే 6 నెలలు ఉచిత చికిత్స మరియు రూపాయలు 500 పరితోశకం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ పరిధిలో 85మందికి ప్రతి నెల టీబి మందులు ఇవ్వడం జరుగుతుందని,అ దేవిదంగా మండలం లో టీబి ని అంతం చేయడం కొరకు వయోజన బీసీజీ వాక్సిన్ కోసం ఇప్పటికే సర్వే చేయడం జరిగిందని త్వరలో వారందరికీ బీసీజీ వాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ రవి తెలిపారు.

ఈ కార్యక్రమం లో హెల్త్ సూపెర్వైసోర్ సుదర్శ న్, ఆచార్య లు, ల్యాబ్ టెక్నీషియన్ అనిత, రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఈఓని కలిసిన ట్రస్మా నూతన కమిటీ



**యాదాద్రి జిల్లా ఫిబ్రవరి 11 (సాక్ష్యం):** యాదాద్రి జిల్లా టస్మా నూతన అధ్యక్షుని పాలకుర్లవెంకటేశం సమక్షంలో డీఈవో సత్యనారయణ గారిని మర్యాద పూర్వంగా కలిసినారు. డివోసత్యనారయణ సభ్యులందరినీ అభినందించాడు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, కోశాధికారి వంగారి పాండు.

భువనగిరి మండల అధ్యక్షుడు చిన్నప్ప సలహాదారుడు రంగారావు, వెంకటేష్ పాల్గొన్నారు.

# తెల్లన్నంతో-బెరి బెరి

* బియ్యం ఎక్కువసార్లు పాలిష్ చేయిస్తే అనారోగ్య సమస్యలు
* థయామిన్ లోపంతో ప్రమాదంలో ఆరోగ్యం గర్భిణులు, చిన్నారుల్లో గుండె జబ్బులు
* ముడిబియ్యం వాడకం పెంచాలని వైద్యుల సూచన



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ) :** తెల్లన్నం ఒకప్పుడు హోదాకు సంకేతం. 30-40 ఏళ్ల కిందట పేదలైతే జొన్నలు, సజ్జలు వంటివి తింటారని డబ్బున్నవాళ్లు తెల్లగా మెరిసే బియ్యంతో వండిన అన్నాన్ని తింటారనే భావన ఉండేది. ఇప్పుడది మారిపోయిందని చెప్పవచ్చు.బియ్యం ఎక్కువసార్లు పాలిష్ చేయిస్తే అనారోగ్య సమస్యలు థయామిన్ లోపంతో ప్రమాదంలో ఆరోగ్యం గర్భిణులు, చిన్నారుల్లో గుండె వైఫల్యంతో బెరిబెరి జబ్బుకు ఆస్కారం ఉందని వైద్యులు చెబుటతున్నారు. ముడిబియ్యం వాడకం పెంచాలని సూచిస్తున్నారు.

ప్రభుత్వమే రేషన్ దుకాణాల ద్వారా బియ్యాన్ని సరఫరా చేస్తుండడంతో నిరుపేదలు కూడా ఆ అన్నమే తింటున్నారు. ఒకవేళకొనాల్సి వచ్చినా తెల్లగా మెరిసే బియ్యాన్నే కొంటున్నారు. వరి ధాన్యం మీద రెండు పొరలుంటాయి. పైది ఊక దీన్ని ఎక్కువగా ఇటుక బట్టీల్లో వాడుతుంటారు. రెండోది తవుడు దీన్ని పశువులకు, కోళ్లకు మేతగా వాడడంతోపాటు వంటనూనె కోసం వినియోగిస్తుంటారు. ఈ నూనెను మార్కెట్లో రైస్ బ్రాన్ ఆయిల్‌గా పిలుస్తారు. ఈ రెండు పొరలు తొలగించాక మిగిలేది.అసలు సిసలైన కార్బోహైడ్రేట్ ఈ బియ్యాన్ని కూడా అతిగా పాలిస్ చేస్తున్నారు. ఆ అన్నాన్నే అత్యధికులు తింటున్నారు. తెల్లన్నంతో పాటు గోధుమలు, రాగులు, జొన్నలు, సజ్జలు వంటి వాటిని ఏదో రూపంలో తీసుకున్న వారిలో రాని విటమిన్ సమస్య కేవలం తెల్లన్నం మాత్రమే తినే వారిలో తలెత్తుతుండడం గమనార్హం. అతిగా పాలిష్ చేసిన బియ్యాన్ని అత్యధిక సార్లు తింటున్న వారిలో థయామిన్ అనే విటమిన్ లోపిస్తుంది. ముఖ్యంగా గర్భిణుల్లో ఇది ఎక్కువగా కనిపిస్తోంది. తల్లి నుంచి శిశువుకు కూడా లోపం సంక్రమిస్తోంది. ఫలితంగా ఏడాదిలోపు పిల్లలు బెరి బెరి అనే గుండె వైఫల్య జబ్బు బారినపడుతున్నట్లు వైద్యులు హెచ్చరిస్తున్నారు.

బెరి..బెరి అనేది ఒక విటమిన్ లోపంతో వచ్చే జబ్బు. తినే ఆహారంలో విటమిన్ ఎ, బి, సి, ఇ, కె ఇలా చాలా విటమిన్లుంటాయి. బి విటమిన్లో థయామిన్, రిబోఫ్లావిన్, పైరిడాక్సిన్, ఫోలిక్ యా సైనోకోబాలమైన్.. ఇలా అనేక రకాలున్నాయి. వీటిలో థయామిన్ చాలా ముఖ్యమైనది. స్థూల పోషకమైన పిండి పదార్థం శక్తిగా మారడానికి ఇది తప్పనిసరి. బియ్యం, గోధుమలు, జొన్నలు, సజ్జలు.. వీటి పైపొరలో ఈ థయామిన్ దండిగా ఉంటుంది. బియ్యం మిలమిలా మెరిసిపోవాలని ఎక్కువసార్లు పాలిష్ చేసే క్రమంలో ఈ థయామిన్ వెళ్లిపోతుంది. బియ్యాన్ని ఎక్కువ సార్లు కడిగినా.. అన్నంలో గంజిని పారబోసినా అంతే. ఈ విటమిన్ లోపిస్తే గుండె ,మెదడు, ఊపిరితిత్తుల వంటిఅవయవాలపై దుష్ప్రభావం పడుతుందంటున్నారు. ముఖ్యంగా నవజాత శిశువులకు ప్రాణాంతకంగా పరిణమిస్తుంది. ఈ లోపాన్ని సరిదిద్దితే పూర్తిగా ఆరోగ్యవంతులవుతారు. ఆలస్యం చేస్తే పరిస్థితులు మరణం వరకూ వెళ్లే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.మన దగ్గర పండించే మొత్తం ధాన్యంలో 60-70 శాతం వరకూ ప్రభుత్వం కొంటుంది. వాటిని మిల్లర్లకు పంపి మరాడించి బియ్యాన్ని తిరిగి సేకరిస్తుంది. తవుడు పొర కనబడకుండా బాగా పాలిష్ చేసిన బియ్యాన్ని సరఫరా చేయాలి అని ప్రభుత్వం నిబంధనల్లో స్పష్టం చేయడం గమనార్హం. బియ్యంలో ఆరోగ్యకరమైన విటమిన్లు లోపిస్తున్నాయని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం తిరిగి వాటిలో విటమిన్లను కలిపే విధానాన్ని కొంత కాలంగా అమలు చేస్తోంది. బియ్యంలో విటమిన్బి12, ఐరన్, ఫోలిక్ యాసిడ్ను కలిపి సరఫరా చేస్తోంది. అసలు వడ్ల పైపొరలను పూర్తిగా తొలగించి, సేకరించడమెందుకు? మళ్లీ విటమిన్లను కలపడమెందుకు? దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని నిపుణులు కోరుతున్నారు.

### చిన్నారిలో లక్షణాలు :

చిన్నారి ఏడుస్తుంటే గొంతు అంతగా పెగలదు. పెద్దగా వినిపించదు. పాలు తాగలేక డొక్కలు ఎగురవేస్తుంటారు.ఛాతీ ఎక్స్రే తీస్తే , గుండె పెద్దదిగా కనిపిస్తుంది.ఎకో కార్డియోగ్రామ్ పరీక్షలో గుండె పనితీరు తగ్గిపోయి. గుండె నుంచి ఊపిరితిత్తులకు వెళ్లే రక్తనాళం పుపుస ధమని'లో ఒత్తిడి పెరిగిపోతుంది. సాధారణంగా చిన్నారుల్లో 25-30 ఉండాల్సింది కాస్తా ఈ లోపం ఉన్నవారి 90-120 వరకూ ఉంటుంది.

### పెద్ధవారిలో లోపం :

వరి ధాన్యం పైపొరలన్నింటినీ పూర్తిగా తొలగించి, బాగా పాలిష్ చేసిన బియ్యాన్నే అన్నంగా తింటున్నాం. దీని వల్ల షుగర్ స్థాయిలు నియంత్రణ కోల్పోయి మధుమేహం బారినపడుతున్నారు. తల్లి పాలలో థయామిన్ లేకపోవడం వల్ల ఏడాదిలోపు పిల్లల్లో ఈ విటమిన్ లోపించి గుండె వైఫల్య జబ్బు బారినపడుతున్నారు. వారిలో పల్మనరీ హైపర్ టెన్షన్ ఉంటుంది. వెంటనే థయామిన్ను ఇంజక్షన్ రూపంలో ఇస్తాం. ఇచ్చిన నాలుగు గంటల్లోనే పిల్లలు సాధారణ స్థితికి వచ్చేస్తారు. ఈ జబ్బు పూర్తిగా నయమవుతుంది. కానీ ఈ సమస్య ఉందని పెద్దలు గుర్తించలేని పరిస్థితుల్లో చాలామంది పిల్లలు చనిపోతున్నారు. మొదట్లో పిల్లల్లోనే అనుకున్నాం. కానీ పెద్దవారిలోనూ ఈ విటమిన్ లోపిస్తోందని గుర్తించాం. 41 మంది చిన్నారులను, వారి తల్లులను పరీక్షించడం జరిగిందని వైద్యనిపుణులు తెలుపుతున్నారు.చిన్నారుల్లో ఆర్నెల్లలోపు వారు 95 శాతం మంది ఉన్నారు. సాధారణంగా థయామిన్ స్థాయి 60కి పైగా ఉండాలి. పరీక్షించిన చిన్నారుల్లో కనిష్ఠంగా 3.8.. గరిష్ఠంగా 45 ఉన్నట్లుగా తేలింది. తల్లులకు కూడా థయామిన్ కనిష్ఠంగా 2.1 గరిష్ఠంగా 29గా ఉంది. గర్భిణులకు స్కానింగ్ చేసినప్పుడు పిండం. గుండె పెద్దది అయినట్లు గుర్తించాం.వారికి థయామిన్ విటమిన్ మాత్రలు ఇవ్వడంతో గుండె సాధారణ స్థితికి వచ్చింది. పెద్దవారిలో ఈ లోపం ఉంటే కాళ్ల వాపులు, కాళ్లలో తిమ్మిర్లు, ఆయాసం, గుండె చుట్టూ నీరు చేరడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. సాధ్యమైనంత వరకూ ముడి బియ్యాన్ని అంటే ఒకసారి పాలిష్ చేసిన బియ్యాన్ని వండుకొని తినాలి. వీలైనంత వరకూ ఇతర ధాన్యాల ఆహారాలను కలిపి తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం వరంగల్ జిల్లా స్టూడెంట్ కన్వీనర్‌గా రాహుల్



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన ఎద్దు రాహుల్ సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా యూత్ కన్వీనర్ గా నియమితులయ్యారు.ఈ మేరకు సమాచార హక్కు రక్షణ చట్టం-2005 రాష్ట్ర ఆర్గనైజర్ అడ్వకేట్ చెట్టబోయిన విద్యాసాగర్ చొరవతో రాష్ట్ర నియామక ఇంచార్జ్ చందమల్ల సుధాకర్ మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం-2005 రాష్ట్ర ఆర్గనైజర్ అడ్వకేట్ విద్యాసాగర్ మాట్లాడుతూ ఎద్దు రాహుల్ విద్యార్థి దశ నుండే విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నాడన్నారు. విద్యార్థుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో చురుగ్గా పాల్గొంటున్నాడని, పలుమార్లు విద్యాశాఖ కార్యాలయంలో విద్యార్థులకు కావలసిన సమాచారాన్ని అందించడంలో ముందుంటున్నాడన్నారు. విద్యార్థులకు ఎదురయ్యే ప్రతి సమస్యకు తన గొంతు విప్పి అధికారులచే సమస్య పరిష్కారానికితోడ్పడుతున్నాడని ఇలాంటి యువకులు సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీలో ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుండే సహ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనితెలిపారు.అనంతరం వరంగల్ జిల్లా స్టూడెంట్ కన్వీనర్ గా నియమితులైన ఎద్దు రాహుల్ మాట్లాడుతూ: సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీలో పనిచేయడం చాలా సంతోషమని, సహ చట్టాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పిస్తానని, మరి ముఖ్యంగా విద్యార్థుల సమస్యలను మరింత త్వరగా పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని, ప్రైవేట్ విద్యాసంస్థలు పేద విద్యార్థులను అధిక ఫీజుల పేరుతో దోపిడీ చేస్తే సహించేది లేదని, త్వరలో అలాంటి ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ మేరకు అవకాశాన్ని కల్పించిన సమాచార హక్కు రక్షణ చట్టం-2005 రాష్ట్ర ప్రెసిడెంట్ శ్యాంప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ అడ్వకేట్ ప్రశాంత్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కర్ణాకర్, నియామక ఇంచార్జ్ సుధాకర్, రాష్ట్ర ఆర్గనైజర్ అడ్వకేట్ విద్యాసాగర్ కు ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం





**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 11 (సాక్ష్యం న్యూస్):** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామం శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజ నేయ స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా రామాలయం కమిటీ చైర్మెన్ సాతునూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లోఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభించగా ముఖ్య అతిథిగా మిర్యాలగూడ రూరల్ ఎస్సై వెంకటేశ్వర్లు ప్రారంభించిన తదుపరి క్రీడాకారులతో కబడ్డీ.. కబడ్డీ అంటూ కబడ్డీ ఆడినారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుంద న్నారు. చిల్లాపురం గ్రామ కబడ్డీ క్రీడాకారులకు కీర్తిశేషులు మోదాల శ్రీనివాస్ జ్ఞాపకార్థం తల్లిదండ్రులు మోదాల చిన మల్లయ్య పద్మ దంపతులు కబడ్డీ యూనిఫాం అందజేయడం అందజేశారు. కబడ్డీ పోటీల నిర్వహణకు మంత్రాల ప్రతాప్ రెడ్డి రూ 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయగా మొదటి బహుమతి కంచర్ల కోటిరెడ్డి జ్ఞాపకార్థం 20116,రెండో బహుమతి, కప్పల మల్లయ్య జ్ఞాపకార్థం 18116, మూడవ బహుమతి ఏఎస్ఆర్ ద్రోణ స్కూల్ మిర్యాలగూడ 15116, నాలుగవ బహుమతి సూపర్ నా హాస్పిటల్ యాజమాన్యం మిర్యాలగూడ12116, ఐదవ బహుమతి గందె రాము సంతోషి దంపతులు మిర్యాలగూడ 10116, ఆరో బహుమతి జానపాటి నాగలక్ష్మి జ్ఞాపకార్థం 8116 బహుమతుల రూపంలో అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ ఉపాధ్యక్షులు కోట్ల శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి, జానపద శ్రీను, కోశాధికారి మల్లికంటి రేణుబాబు, కబడ్డీ నిర్వాహకులు కంచనపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ, మోత్కూరు సైదాచారి, కమిటీ సభ్యులు మల్లి కంటి వెంకటేశ్వర్లు, మోదాల బాలయ్య , నక్కల పెద రామలింగయ్య, రాయారపు రాంబాబు, బూరవత్తుల సైదులు, చిలి పి రెడ్డి లింగారెడ్డి, అనుమల సతీష్, గ్రామస్తులు క్రీడాకారులు పాల్గొన్నారు.



## అనుమానస్పద మృతి

**దేవరకొండ: నేరేడుగొమ్ము మండలం ఫిబ్రవరి 11 (సాక్ష్యం)** నేరడు గొమ్ము మండలం , తేదీ 11.02.2025 నాడు పెద్దమునిగల్ గ్రామం వద్ద పోలం గట్టు దగ్గర ఎవరో గుర్తు తెలియనివ్యక్తి కరెంట్ షాక్ తో చనిపోయి ఉన్నాడు కావున ఈ యొక్క ఫోటో లో ఉన్న వ్యక్తి యొక్క ఆచూకి తెలిసిన యెడల SI Neredugommu Ph No 8712670224 తెలియజేయగలరు.

## ఘనంగా గ్రాండ్ టెస్ట్ బహుమతుల ప్రధానోత్సవం



**కోదాడ ఫిబ్రవరి 11 (సాక్ష్యం)** కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాండ్ టెస్ట్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం మంగళవారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాజీ లెఫ్ట్ కెనాల్ చైర్మన్ టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నియమితులైన ఏపూరి తిరుపతమ్మ, సుదీర్ దంపతులను మీడియా ఆధ్వర్యంలో సన్మానించారు. నాయకులు నాగిరెడ్డి, యూనియన్ ప్రధాన కార్యదర్శి హరి కిషన్, ఎంఈఓ సలీం షరీఫ్, ఎలక్ట్రాని మీడియా జిల్లా అధ్యక్షులు శ్యాం సుందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరావు, వంగవీటి శ్రీనివాసరావు, కోలిచలం నరేష్, సిరికొండ శ్రీనివాస్, సోమపంగు గణేష్, పూర్ణచంద్రరావు, యం లక్ష్మణ్, కె సైదులు, యం సురేష్, జి రాము, జి వెంకటనారాయణ, శేఖర్, గోపాల్, వాసు, సంపత్, పాల్గొన్నారు.

## బీసీ కులగణన బూటకపు సర్వే

* టి బి సి ఎస్ ఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్

**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 11 (సాక్ష్యం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన బీసీ కులగణన సర్వే రిపోర్టు పూర్తిగా బూటకపు సర్వేగా అభివర్ణిస్తున్నామని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ అన్నారు. అనంతరం పోగుల సైదులు గౌడ్ మాట్లాడుతూ దాదాపు 60 శాతం పైగా ఉన్న బీసీల సంఖ్యను ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిన సర్వేలు 46 శాతానికి కుదిరించటం పట్ల దుర్మార్గమైన చర్య దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు అగ్రకులాల సంఖ్యను రెట్టింపు చేసి బీసీ,ఎస్సీ,ఎస్టీ లా సంఖ్యను గణనీయంగా తగ్గించి చూపడం హేయమైన చర్యగా అభివర్ణిస్తున్నామని తెలంగాణలో సమగ్రంగా చేయని సర్వే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సర్వే చేస్తా అంటే నమ్మడం ఎలా అని ప్రశ్నించారు. మొత్తం బీసీల సంఖ్య గత పది సంవత్సరాల నుండి పెరగాలి కాని తగ్గుతుందాఈ సంఖ్యని తగ్గించి రిజర్వేషన్లు కుదించి అగ్రకులాల సంఖ్యను ఎక్కువ చూయించి రిజర్వేషన్లు బీసీలకు రాకుండా చేసే కుట్ర దాగుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. అసలు పూర్తి స్థాయిలో సర్వే చేయలేదన్నారు. తక్షణమే తిరిగి రీ సర్వే చేసి అప్పుడే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లందరూ సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేముల రామకృష్ణ, నాయకులు గుంజ ప్రసాద్, కర్నాటి సైదులు, యువజన సంఘం నాయకులు శివ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## జేఈఈ మెయిన్స్ సెషన్ ఫలితాలలో రేస్ ప్రభంజనం



కోదాడ ఫిబ్రవరి 11 (సాక్ష్యం): జాతీయస్థాయిలో ఇంజనీరింగ్ కోర్సుల ప్రవేశాల కొరకై జరిగిన జేఈఈ మెయిన్స్ సెషన్ ఫలితాలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మంగళవారం ప్రకటించింది. ఈ ఫలితాలలో కోదాడ రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ విద్యార్థులు ర్యాంకుల పరంగా ప్రభంజనం సృష్టించారు. 100 పర్సంటేలుకు గాను కళాశాలకు చెందిన ఎస్. దీక్షిత 98.79, పి. సూర్య ప్రకాష్, 98.43, ఎస్ డి హుజఫా98.34, టి.రోహిత్ రెడ్డి 98.02 సాధించారు. అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి ర్యాంకులు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను, అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా బంద్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 సాక్ష్యం న్యూస్: మహబూబాబాద్ జిల్లా ఎస్.పి సుధీర్ రాంనాథ్ కేకన్, ఐ.పీ.ఎస్ ఆదేశాల మేరకు నేటి నుండి ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుంది.మరిపెడ, సీరోలు, చిన్నగూడూర్ మండలాల్లో ఇప్పటివరకు ఇసుక రవాణా కోసం ఎలాంటి అనుమతులు లేవు.ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠిన మయిన సెక్షన్స్ కింద పి డి పి. పి , కేసులు పెట్టడం జరుగుతుంది.అన్ని ఇసుక ర్యాంప్ ల వద్ద ట్రెంచ్ లు తీసాము. ఇసుక ట్రాక్టర్ ను సీజ్ చేసి కోర్టు లో డిపాజిట్ చేస్తాము.గతం లో ఇట్టి ఇసుక అక్రమ రవాణా కేసులు ఉన్న వారి పైన, ఇప్పుడు ఇంకా కఠిన చర్యలు తీసుకోబడతాయి.మరిపెడ సీ. ఐ., రాజ్ కుమార్ గౌడ్ ప్రజలు సహకరించగలరు. కోరారు.

## శాలివాహన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



చిట్యాల ఫిబ్రవరి 11(సాక్ష్యం);చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో భవాని కుమ్మరి సంఘం భవనం వద్ద సోమవారం ఆ సంఘ నాయకులు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కుమ్మరి సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా కుమ్మరి సంఘం నాయకులు ఏర్పాటుచేసిన క్యాలెండర్ ను ఆవిష్కరించుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. కుమ్మరులు ఆర్థికంగా రాజకీయంగా బలపడి రానున్న గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఎక్కువ సంఖ్యలో పోటీ చేసి గెలుపు దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాడూరి చంద్రం, జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి సతీష్, భవాని కుమ్మరి సంఘం అధ్యక్షులు ఆరూరి సత్తయ్య, నాయకులు కంభంపాటి నరసింహ, ఆరూరి శ్రీనివాస్, కొలను చెల్మి శంకరయ్య, ఆరూరి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి బాసట



చిట్యాల ఫిబ్రవరి 11 (సాక్ష్యం); ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మిత్రుని కుటుంబానికి తనతో పాటు చదువుకున్న 2003-04 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు బాసటగా నిలిచారు. చిట్యాల పట్టణం కి చెందిన ఉప్పల పల్లి సైదులు గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. తోటి మిత్రులు అతని కుటుంబ ఆర్థిక పరిస్థితులు తెలుసుకొని 40వేల రూపాయలు అందజేసి ధైర్య పడద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో మోహన్,శ్రీశైలం, లమణి, సంతోష, అనిత,లింగస్వామి, శ్రవణ్, సైదులు, సాయి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపస్ బ్రిక్స్ కంపెనీ ముందు లారీ ఓనర్లు ఆందోళన



కోదాడ ఫిబ్రవరి 11 (సాక్ష్యం) మండల పరిధిలోని కాపుగల్లు గ్రామం లో ఓపస్ బ్రిక్స్ కంపెనీ ముందు లారీ ఓనర్లు, డ్రైవర్లు పురుగు మం దు బాటిలతో నిరసన తెలుపుతూ మంగళవారం ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులు మల్లెల నారాయణ మాట్లాడుతూ సంవత్సరం కాలం నుండి బ్రిక్స్ లోడ్స్ తోలుతున్న అర కొర డబ్బులు చెల్లిస్తూ మొ త్తం డబ్బులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

14 లక్షలు వరకు డబ్బులు చెల్లించాలని గట్టిగా అడగడం తో వేరే లారీ లతో బ్రిక్స్ తరలిస్తున్నారని తమకు తక్షణమే న్యాయం చేయకపోతే చావే దిక్కని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



# ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటాం..

* రానున్న స్థానిక ఎన్నికల్లో అఖండవిజయం సాధించాలి
* శాసనసభ్యులు బత్తుల లక్ష్మిరెడ్డి



మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 11 (సాక్ష్యం న్యూస్ ) ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటామని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మిరెడ్డి అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ మండల పరిధిలోని 10 ఎంపీటీసీ స్థానాలైనటువంటి ఐలాపురం ,చిల్లాపురం తుంగపాడ్ సామ్య గాని తండా ,జప్తి వీరప్ప గూడెం వెంకటాద్రి పాలెం,చింతపల్లి ,కొత్త గూడెం,లక్ష్మీ పురం, గూడూరు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను నాయకుల సమస్యలను, కార్యకర్తలు సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతీ కార్యకర్తను గుర్తిస్తామని వారికి అండగా ఉంటామని అన్నారు. అలాగే వారి నుంచి సేకరించిన సమస్యలను మన ఇంచార్జీ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు,మన జిల్లా మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,ఇరిగేషన్ శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి అలాగే మన నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డికి ,డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ కి,తెలియజేసి వారందరి సహాయ సహకారాలతో ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సమస్యలను పరిష్కరించేలా చేస్తామని అన్నారు.అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతీ పేద వాడికి అందించే విధంగా కృషి చేస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కావడానికి ఏవిధంగా కష్టపడి పనిచేసారో అదే విధంగా రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా పని చేసి కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, వార్డ్ మెంబెర్స్, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలను తనిఖీ చేసిన కలెక్టర్



మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం ఫిబ్రవరి 11: మహబూబ్ నగర్ పట్టణం లోని బాల కేంద్రం ను,ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.బాల కేంద్రం లో బాల బాలికలకు నిర్వహిస్తున్న కోర్స్ ల శిక్షణ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం బాల కేంద్రం లో డ్రాయింగ్ లో శిక్షణ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కు వివరించారు. ఇంకా క్లాసికల్ నృత్యం, ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ కోర్స్ ల నిర్వహణ కుయువజన,సాంస్కృతిక,పర్యాటక శాఖ నుంచి అనుమతి, అధ్యాపకుల నియామకం కు అనుమతి రావలసి ఉందని వారు తెలిపారు.పక్కనే ఉన్న ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ను కలెక్టర్ తనిఖీ చేశారు..కళాశాలలో నాద స్వరం, డోలు కోర్స్ లలో 65 మంది శిక్షణ పొందుతున్నట్లు కలెక్టర్ కు అధ్యాపకులు తెలిపారు. గాత్రం,వయొలిన్,మృదంగం కోర్స్ ల శిక్షణ కు చాలా మంది అడుగుతున్నారని వారు తెలిపారు.

సంగీత,నృత్య కళాశాల లో ఔట్ సోర్సింగ్ లో పని చేస్తున్న ఇద్దరు అధ్యాపకులు,3 సిబ్బందికి రెండు సంవత్సరాలుగా జీతం పెండింగ్ లో ఉందని కలెక్టర్ కు వారు వినతి పత్రం అంద చేశారు.జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి.అర్. ఓ ప్రవీణ్ కుమార్, కె.జి.బి.వి ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్,బాల కేంద్రం డ్రాయింగ్ అధ్యాపకులు రాజేష్ ఖన్నా, ప్రభుత్వ సంగీత,నృత్య కళాశాల డోలు శిక్షకులు నాగార్జున, నాద స్వరం శిక్షకులు పాండు తదితరులు పాల్గొన్నారు

## మేడారం జాతరకు వెళ్లే భక్తులు జాగ్రత్తలు పాటించాలి



ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 11 (సాక్ష్యం) మేడారం జాతరకు వెళ్లే భక్తులు ఆరు సంవత్సరాల లోపు పిల్లలు ఉన్నారు వారు తమ పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని జాగ్రత్తలు పాటించాలని సిడిపిఓ ప్రేమలతో అన్నారు. ములుగు జిల్లా ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ ఆదేశాల మేరకు ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు బాలమృతం. స్నాక్స్ బాదంపాలు. పోస్ట్ కారం అందించడం జరిగింది.తప్పిపోయిన పిల్లల కోసం మేడారం. ఐలాపూర్ లో శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని. శిబిరాలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఐసిడిఎస్ ద్వారా పిల్లలకు అందిస్తున్న సేవలను ఆరు సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న భక్తులు వినియోగించుకోవాలని. పిల్లలు నీరసపడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ప్రేమలత అంగన్వాడీ సూపర్వైజర్. అఫ్రీన్. టీచర్లు భవాని. లలిత. పుష్ప. తదితరులు పాల్గొన్నారు.

## 15న సంత్ సేవలాల్ జయంతి



* సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 11 (సాక్ష్యం న్యూస్) : ఈనెల 15న మిర్యాలగూడలో జరిగే సంత్ సేవలాల్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ అన్నారు.మంగళవారం స్థానిక కార్యాలయంలో సంత్ సేవలాల్ జయంతి ఉత్సవాల నిర్వహణ విషయమై బంజారా సంఘా నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.బంజారాలు అత్యంత వైభవంగా జరుపుకునే సేవలాల్ జయంతి వేడుకలకు బంజారా ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ప్రభుత్వం జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తుందని అందుకు అవసరమైన నిధులను మంజూరు చేసిందని తెలిపారు.మిర్యాలగూడలో మండల పరిషత్ కార్యాలయం నుండి క్యాంప్ లోని బంజారా భవన్ వరకు జరిగే ర్యాలికి బంజారాలకు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు.అనంతరం బంజారాల ఆచారాలకు అనుగుణంగా మహా బోగ్ బండరో కార్యక్రమం వుంటుందని చెప్పారు.కార్యక్రమంలో ఎంఆర్ఓ హరిబాబు,ఎంఇఓ బాలాజీ,బాలు,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,తిరుపతి, భాస్య నాయక్ ,సత్యానారయణ, తదితరులు పాల్గొన్నారు.

## టస్మా అధ్యక్షుని సన్మానించిన భువనగిరి ఎమ్మెల్యే...



మొన్న జరిగిన ట్రస్మా ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన పాలకుర్ల వెంకటేశం ను భువనగిరి ఎమ్మెల్యే కుంభము అనీల్ కుమార్ రెడ్డి గారు అభినందించారు మునుముందు ఉన్నత పదవుల పొందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నూతి రమేష్ రాజు మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సత్తిరెడ్డి, గరిషే రవి, కాసుల వెంకన్న గౌడ్, కనకాల కిష్టయ్య, బాల్ నరసింహ సంజీవరెడ్డి కొండూరు సాయి తదితరులు పాల్గొన్నారు

## బడా హోటళ్లలో కల్తీ ఆహారం.. వామ్మో ఇవి చూస్తే..

హైదరాబాద్: హైదరాబాద్‌లో పలు రెస్టారెంట్లపై జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో అపరిశుభ్రంగా ఉన్న రెస్టారెంట్లపై చర్యలు తీసుకున్నారు. రాజేంద్రనగర్, అత్తాపూ ర్‌లో పలు రెస్టారెంట్లపై అధికారుల దాడుల్లో విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి. రాజేంద్రనగర్‌లో ది ఫోర్ట్, డెలిష్ బై హోమ్స్ కిచెన్ రెస్టారెంట్లు నిబంధనలు పాటించడం లేదని అధికారులు తనిఖీల్లో వెల్లడైంది. కుళ్లిపోయిన కూరగాయలు వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. కిచెన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని అధికారులు చెప్పారు. కిచెన్‌లో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు.

**వామ్మో కిచెన్‌లో పరిస్థితి చూస్తే..**

రెస్టారెంట్లలో గడువు ముగిసిన నిత్యావసర సరుకులు వాడుతున్నట్లు గుర్తించారు. రెస్టారెంట్ నిర్వాహకులకు ఫుడ్ సేఫ్టీ అధికారులు నోటీసులు ఇచ్చారు. ప్రముఖ రెస్టారెంట్లలో దాడులు చేసిన సమయంలో కిచెన్‌లో పరిస్థితి చూసి ఫుడ్‌సేఫ్టీ అధికారులు సీరియస్ అయ్యారు. రోజుల తరబడి ఆహార పదర్థాలు నిల్వ ఉంచే ప్రమాదకరమైన పదార్థాలు వాడుతున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకులను అధికారులు హెచ్చరించారు. ఆహార పదార్థాల్లో హానికరమైన కెమికల్స్‌ను ఉపయోగించడం నిషిద్ధం. అయినా కూడా ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తుంగలో తొక్కి మరీ నిబంధనలకు విరుద్ధంగా రెస్టారెంట్ నిర్వాహకులు వినియోగిస్తున్నట్లు అధికారులు కనుగొన్నారు.

**రెస్టారెంట్లపై కేసులు..** పలు రెస్టారెంట్లను సీజ్ చేయడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న రెస్టారెంట్లపై ఫుడ్‌సేఫ్టీ అధికారులు కేసులు నమోదు చేశారు. కుళ్లిపోయిన కూరగాయలు వాడుతున్నట్లు అధికారులు కనుగొన్నారు. కిచెన్‌లో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్నాయని కూడా గమనించారు. గడువు ముగిసిన పదార్థాలను ఆహారపదార్థాలల్లో వాడుతున్నారని బయటపడింది.

# బీఆర్ ఎస్ మండల స్థాయి విస్తృత సమావేశం





* ముఖ్య అతిథిగా డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్
* మహబూబాబాద్ జిల్లా


జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 సాక్ష్యం న్యూస్: మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండల కేంద్రంలో బీఆర్ ఎస్ మండల స్థాయి విస్తృత సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్ పాల్గొన్నారు. అనంతరం మాజీ డోర్నకల్ ఎమ్మెల్యే డీ.ఎస్. రెడ్యానాయక్ మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బిఆర్ఎస్ అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలిచి సత్తా చాటుతారని కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. నూతన మండల అడహాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి బి జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి , ఉమ్మడి కురవి మండల అధ్యక్షులు తోట లాలయ్య , కాంపల్లి సొసైటీ చైర్మన్ కొండపల్లి శ్రీదేవి , పెద్ది వెంకన్న , బొజ్జ నాయక్ , మక్కా గోపన్న , కొండపల్లి సీతారాం రెడ్డి , నాయిని అనిల్ రెడ్డి , వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు అనుబంధ సంఘ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మేని మెరుపు కోసం...

చర్మం మృదువుగా మంచి ఛాయతో మెరవాలని రకరకాల క్రీమ్‌లు, లోషన్లు వాడుతూ ఉంటారు. వీటిలోని రసాయనాల వల్ల చర్మానికి హాని కలుగవచ్చు. అరోగ్యవంతమైన చర్మంతో ముఖం కళకళలాడాలంటే... నిపుణులు సూచిస్తున్న ఈ జాగ్రత్తలు పాటించవచ్చు. కొంతమంది ముఖానికి వేసుకున్న మేకప్‌ను తొలగించకుండా అలాగే నిద్రిస్తుంటారు. దీనివల్ల చర్మం పొడారిపోయి నిర్జీవంగా కనిపిస్తుంది. పడుకొనేముందు మేకప్ అంతటినీ టిష్యూ పేపర్ లేదా పలుచని గుడ్డతో మెల్లగా తుడిచేయాలి. చల్లని నీళ్లు చిలకరించుకుంటూ ముఖాన్ని కడుక్కోవాలి. అప్పుడే చర్మ రంధ్రాలు శుభ్రమై తేమతో నిండుతాయి. ముఖం సహజంగా కాంతులీనుతుంది.ముఖం జిడ్డుగా ఉందని వేడి నీళ్లతో కడగడంవల్ల చర్మంపై సహజ నూనె ఉత్పత్తి తగ్గిపోతుంది. తేమ నిలవక చర్మం ఎండినట్లయి కళావిహీనంగా మారుతుంది. ముఖాన్ని ఎప్పుడూ గోరువెచ్చని లేదా చల్లని నీళ్లతో మాత్రమే కడుక్కోవాలి.ముఖాన్ని గట్టిగా రుద్దుతూ కడగకూడదు. అలా చేస్తే చర్మం మీద ముడుతలు వచ్చే ప్రమాదం ఉంటుంది. ముఖం మీద నీళ్లు చల్లుకుంటూ సున్నితంగా శుభ్రం చేసుకోవాలి. ముఖాన్ని మెత్తని తువాలుతో అద్దుతూ మెల్లగా తుడుచుకోవాలి.మొటిమలు వచ్చినప్పుడు వాటిని గిల్లడం, ఒత్తడం చేయకూడదు. ముఖాన్ని సున్నిపిండితో శుభ్రం చేసుకోవాలి. తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తినాలి. తరచూ మంచినీరు తాగాలి. అయినా మొటిమల తీవ్రత తగ్గకపోతే వైద్యుని సూచన ప్రకారం జాగ్రత్తలు తీసుకోవాలి.బయటికి వెళ్లే ముందు ముఖానికి సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవాలి. దీనివల్ల సూర్యుని నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాల నుంచి చర్మానికి రక్షణ లభిస్తుంది. చర్మం నల్లబడకుండా ఉంటుంది.నిత్యం వ్యాయామం చేస్తూ ఉంటే చర్మంలోని వ్యర్థ పదార్థాలన్నీ చెమట రూపంలో బయటికి వెళ్లిపోతాయి. ప్రతిరోజూ ఉదయం లేదా సాయంత్రం యోగా, ధ్యానం, నడక అలవాటు చేసుకుంటే మనసు ప్రశాంతంగా మారుతుంది. హార్మోన్ల పనితీరు సక్రమంగా ఉంటుంది. ముఖ వర్చస్సు పెరుగుతుంది.

# లైటు పురుగులతో ఇబ్బందా..!



**కిటికీలు, తలుపులు మూసినప్పటికీ ఏదోవిధంగా ఇంట్లోకి చొరబడుతూనే ఉంటాయి. వీటి వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతుంటాయి. వీటిని నివారించడానికి రసాయనాలతో కూడిన స్ప్రేలు, కాయిల్స్ ఉపయోగించడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు.**

సాయంత్రం పూట ఇంట్లో బల్బులు వెలగగానే వాటి చుట్టూ రకరకాల పురుగులు, కీటకాలు చేరుతుంటాయి. కిటికీలు, తలుపులు మూసినప్పటికీ ఏదోవిధంగా ఇంట్లోకి చొరబడుతూనే ఉంటాయి. వీటి వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతుంటాయి. వీటిని నివారించడానికి రసాయనాలతో కూడిన స్ప్రేలు, కాయిల్స్ ఉపయోగించడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఇంట్లో ఉండే వాటితోనే కొన్ని చిట్కాలు పాటించి ఈ సమస్యను పరిష్క

**రించుకోవచ్చు.**

వేపనూనె వాసన ఘాటుగా ఉంటుంది. ఈ వాసన కీటకాలకు నచ్చదు. ఒక స్ప్రే బాటిల్ తీసుకుని అందులో నాలుగు చెంచాల వేపనూనె వేసి బాటిల్ నిండుగా నీరు పోసి బాగా కలపాలి. వెంటిలేటర్లు, కిటికీ ఊచలు, ఇంటి తలుపుల వద్ద ఈ నీటిని పిచికారీ చేస్తే పురుగులు లోపలికి రావు. వేపనూనెకు బదులు లావెండర్ నూనె లేదా పిప్పరమెంట్ నూనె ఉపయోగించుకోవచ్చు.స్టవ్ మీద గిన్నె పెట్టి అందులో ఒక గ్లాసు నీళ్లు పోయాలి. అందులో పన్నెండు వెల్లుల్లి రెబ్బలను బాగా దంచి వేసి మరిగించాలి. ఈ నీళ్లు కొద్దిగా చల్లారాక స్ప్రే బాటిల్‌లో పోసి పురుగులు, దోమలు వచ్చే ప్రదేశాల్లో పిచికారీ చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది.ఒక గ్లాసు నీళ్లలో పది హారతి కర్పూరం బిళ్లలు వేసి కరిగించాలి. ఈ నీళ్లను స్ప్రే బాటిల్‌లో పోసి ఇంట్లోని అన్ని మూలల్లో పిచికారీ చేయాలి. కర్పూరం వాసనకు దోమలు, ఈగలు, ఇతర లైటు పురుగులు ఇంట్లో నుంచి పారిపోతాయి. గది మూలల్లో మట్టి ప్రమిదలు ఉంచి వాటిలో ఒకటి లేదా రెండు హారతి కర్పూరం బిళ్లలు వేసి వెలిగించినా మంచి ప్రయోజనం ఉంటుంది.అయిదు లవంగాలను కొద్దిగా వేడిచేసి మెత్తగా నూరి ఒక గ్లాసు నీళ్లలో కలపాలి. ఈ నీటిని ఇంటి గడప ముందు, కిటికీ తలుపుల వద్ద చల్లితే లవంగాల ఘాటుకి పురుగులు లోపలికి రావు.ఒక స్ప్రే బాటిల్‌లో కొన్ని నీళ్లు, రెండు చెంచాల బేకింగ్ సోడా, నాలుగు చెంచాల నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ ద్రావణాన్ని ఇంట్లో ట్యూబ్‌లైట్లు, బల్బుల చుట్టూ పిచికారీ చేస్తే పురుగులు దూరంగా వెళ్లిపోతాయి.



# కాలీఫ్లవర్‌తో కొత్తగా...



ఆలూ గోబీ మసాలా కావాల్సిన పదార్థాలు ఫ ఉడికించిన ఆలుగడ్డ ముక్కలు- ఒక కప్పు, ఉడికించిన కాలీఫ్లవర్ ముక్కలు- ఒక కప్పు, ఉడికించిన పచ్చి బఠానీలు- అర కప్పు, నూనె- మూడు చెంచాలు, సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు- ఒక కప్పు, టమాటా ముక్కలు- ఒక కప్పు, జీలకర్ర- ఒక చెంచా, అల్లం తరుగు- రెండు చెంచాలు, వెల్లుల్లి తరుగు- ఒక చెంచా, ధనియాల పొడి- ఒక చెంచా, కారం- ఒక చెంచా, పసుపు- పావు చెంచా, జీలకర్ర పొడి- అర చెంచా, ఆమ్‌చూర్- ఒక చెంచా, ఇంగువ- తగినంత, ఉప్పు- తగినంత, కొత్తిమీర తరుగు- రెండు చెంచాలు

**తయారీ విధానం**

ఫ స్టవ్ మీద గిన్నె పెట్టి నూనె వేసి వేడి చేయాలి. ఇంగువ, జీలకర్ర, ఉల్లిపాయ ముక్కలు, పసుపు, అల్లం తరుగు, వెల్లుల్లి తరుగు వేసి బాగా వేపాలి. తరవాత టమాటా ముక్కలు, ఉప్పు వేసి కలిపి మూతపెట్టి మగ్గనివ్వాలి. మిశ్రమం నుంచి నూనె పైకి తేలుతున్నప్పుడు ఆలుగడ్డ ముక్కలు, కాలీఫ్లవర్ ముక్కలు, బఠానీలు వేసి కలపాలి. ఒక నిమిషం తరవాత కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్ వేసి కలిపి మూతపెట్టి పది నిమిషాలు మగ్గించాలి. తరవాత కొత్తిమీర చల్లి స్టవ్ మీద నుంచి దించాలి. ఈ కూరని పిల్లలు ఇష్టంగా తింటారు. జాగ్రత్తలు ఆలుగడ్డ ముక్కలు, కాలీఫ్లవర్ ముక్కలు వేసిన తరవాత అవి చిదమకుండా జాగ్రత్తగా కలపాలి. కూర గ్రేవీలా రావాలనుకుంటే చివరలో కమ్మని పెరుగు కలుపుకోవచ్చు.

కాలీఫ్లవర్ చికెన్ కర్రీ కావాల్సిన పదార్థాలు

ఫ బోన్‌లెస్ చికెన్ ముక్కలు- అరకేజీ, కాలీఫ్లవర్- అరకేజీ, పెద్ద సైజు ఉల్లిపాయలు- రెండు, పచ్చిమిరపకాయలు- మూడు, టమాటాలు- రెండు, తరిగిన అల్లం- రెండు చెంచాలు, వెల్లుల్లి రెబ్బలు- నాలుగు, గరం మసాలా పొడి- రెండు చెంచాలు, పసుపు- పావు చెంచా, కారం- అర చెంచా, ధనియాల పొడి- ఒక చెంచా, నూనె- మూడు చెంచాలు, ఉప్పు- తగినంత, నీళ్లు- తగినన్ని, తరిగిన కొత్తిమీర- రెండు చెంచాలు

**తయారీ విధానం**

ముందుగా చికెన్ ముక్కలు, కాలీఫ్లవర్‌లను మంచినీళ్లతో శుభ్రంగా కడగాలి. కాలీఫ్లవర్‌ను పువ్వుల మాదిరి కోయాలి. పచ్చిమిరపకాయలు, టమాటాలు, ఉల్లిగడ్డలను కూడా చిన్న ముక్కలుగా తరిగి పెట్టుకోవాలి. వెల్లుల్లి రెబ్బలను పొట్టు తీసి కచ్చాపచ్చాగా దంచి ఉంచుకోవాలి.స్టవ్ మీద గిన్నె పెట్టి నూనె వేసి వేడి చేయాలి. ముందుగా ఉల్లిపాయ ముక్కలు వేసి అయిదు నిమిషాలు వేగనివ్వాలి. తరవాత పచ్చిమిరపకాయ ముక్కలు, పసుపు, అల్లం తరుగు, వెల్లుల్లి మిశ్రమం వేసి కలపాలి. అవి రెండు నిమిషాలు వేగాక టమాటా ముక్కలు, ఉప్పు, కారం, గరం మసాలా, చికెన్ ముక్కలు వేసి కలిపి గిన్నెమీద మూత పెట్టి మగ్గనివ్వాలి. చికెన్ ముక్కలు కొద్దిగా మెత్తబడిన తరవాత కాలీఫ్లవర్ ముక్కలు వేసి కలిపి కొన్ని నీళ్లు చల్లి మూతపెట్టాలి. పది నిమిషాల తరవాత ధనియాల పొడి కలపాలి. చివరలో కొత్తిమీర చల్లి స్టవ్ మీద నుంచి దించాలి. ఈ కూర వేడి అన్నం, చపాతీల్లోకి బాగుంటుంది.జాగ్రత్తలు కాలీఫ్లవర్ కొనేముందు బాగా తెల్లగా గట్టిగా ఉన్నదాన్ని ఎంచుకోవాలి. ఈ వంటకం రుచిని పెంచడానికి చికెన్ ముక్కలు ఉడికేటప్పుడు పావు కప్పు కొబ్బరిపాలు చేర్చుకోవచ్చు. చికెన్ ముక్కలు తొందరగా మెత్తబడతాయి. అవి ఉడుకుతున్నప్పుడు మధ్యమధ్యలో మూత తీసి చూసుకుంటూ ఉండాలి. మరీ ఎక్కువగా ఉడికితే కూర అంత రుచిగా ఉండదు.

కాలీఫ్లవర్ మసాలా బుర్జీ


కావాల్సిన పదార్థాలు:కాలీఫ్లవర్- పావు కేజీ, పచ్చి బఠానీలు- ఒక కప్పు, నూనె- మూడు చెంచాలు, లవంగాలు- అయిదు, యాలకులు- మూడు, దాల్చిన చెక్క- చిన్న ముక్క, జీలకర్ర- అర చెంచా, సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు- ఒక కప్పు, టమాటాలు- మూడు, పచ్చిమిరపకాయలు- రెండు, అల్లం వెల్లుల్లి పేస్టు- ఒక చెంచా, పసుపు- పావు చెంచా, కారం- రెండు చెంచాలు, ధనియాల పొడి- ఒక చెంచా, కసూరీ మేతీ- ఒక చెంచా, గరం మసాలా పొడి- అర చెంచా, కొత్తిమీర తరుగు- రెండు చెంచాలు, ఉప్పు- తగినంత, నీళ్లు- ఒక కప్పు

**తయారీ విధానం:**

ముందుగా కాలీఫ్లవర్‌ను పెద్ద ముక్కలుగా విడదీయాలి. వీటికి కాడ ఉండేలా చూసుకోవాలి. స్టవ్ మీద గిన్నె పెట్టి రెండు గ్లాసుల నీళ్లు పోసి అర చెంచా ఉప్పు, చిటికెడు పసుపు వేసి బాగా మరిగించి దించాలి. ఇందులో కాలీఫ్లవర్ ముక్కలు వేసి అయిదు నిమిషాలు ఉంచాలి. తరవాత ముక్కలను పళ్లెంలోకి తీసి చల్లారనివ్వాలి. పచ్చి బఠానీలను కూడా నీళ్లు పోసి సగం వరకు ఉడకనివ్వాలి. లావుపాటి పెద్ద రంధ్రాలు ఉన్న గ్రేటర్ సహాయంతో కాలీఫ్లవర్ ముక్కలను తురిమి బుర్జీని సిద్ధం చేసుకోవాలి. టమాటాలను ముక్కలుగా కోసి మెత్తగా గ్రైండ్ చేసి పెట్టుకోవాలి.స్టవ్ మీద మూకుడు పెట్టి నూనె వేసి వేడి చేయాలి. ఇందులో లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క, జీలకర్ర వేసి దోరగా వేపాలి. తరవాత ఉల్లిపాయ ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టు వేసి అయిదు నిమిషాలు వేగనివ్వాలి. తరవాత టమాటా పేస్టు, ఉప్పు, పచ్చి బఠానీలు, పచ్చిమిరపకాయ ముక్కలు వేసి బాగా కలపాలి.

మిశ్రమం నుంచి నూనె తేలే వరకు వేగనివ్వాలి. తరవాత ఇందులో పసుపు, కారం, ధనియాల పొడి వేసి కలిపి రెండు నిమిషాలు సన్నని మంట మీద ఉంచాలి. తరవాత కాలీఫ్లవర్ బుర్జీని కూడా వేసి బాగా కలిపి ఒక కప్పు నీళ్లు పోసి మూత పెట్టి ఆరు నిమిషాలు ఉడికించాలి. గిన్నెలో మిశ్రమం దగ్గరకు వచ్చాక కసూరి మేతీ, గరం మసాలా పొడి, కొత్తిమీర తరగు వేసి కలిపి రెండు నిమిషాలు ఉంచి స్టవ్ మీద నుంచి దించాలి. ఈ మసాల బుర్జీని వేడి అన్నంలో కలుపుకుని తింటే చాలా రుచిగా ఉంటుంది. జాగ్రత్తలు: కూరలో బఠానీలు మెత్తగా ఉండాలన ుకుంటే ముందుగానే ఎక్కువసేపు ఉడికించుకోవాలి. ఫ్రోజెన్ బఠానీలు తెచ్చుకుంటే వాటిని నేరుగా వాడుకోవచ్చు. కూరలో ఒక చెంచా పెరుగు కలిపితే దాని రుచి పెరుగుతుంది.

# పర్యావరణహితంగా ఉపాధి మార్గంగా







స్వశక్తితో ఎదగాలన్న తపన ఆమెను కుదురుగా కూర్చోనివ్వలేదు. ఆ తపనతోనే లక్షల రూపాయలు తెచ్చిపెట్టే కొలువు వదిలేసి... భర్త, సోదరుడితో కలిసి అంకుర సంస్థను నెలకొల్పారు.ఆహార పదార్థాల కోసం ప్లాస్టిక్ రహిత కంటైనర్ల తయారీతో... పర్యావరణహిత ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. ఐదున్నరేళ్లలో కంపెనీని ఐదు కోట్లకు పైబడిన టర్నోవర్‌కు తీసుకువెళ్లి... తనలాంటి ఎంతోమంది మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ధన్విత సత్యానంద్ కథ ఇది.''చదువుకొనే రోజుల్లో నాకంటూ ప్రత్యేకమైన లక్ష్యాలేవీ లేవు. మంచి మార్కులు తెచ్చుకోవాలి. అందరు అమ్మాయిల్లా మంచి ఉద్యోగంలో స్థిరపడాలి. ఇవే నా కోరికలు. కానీ ఒక్కసారి కొలువులో కుదురుకున్నాక... నా గురించి నేను ఆలోచించడం మొదలుపెట్టాను. అప్పుడే అర్థమైంది... ఇది కాదు నేను కోరుకున్న జీవితం అని. నాకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉండాలి. కష్టపడి పని చేసి మరికొంతమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కోరుకున్నా. ఇదే విషయం మావారు శ్రీనిధి రాఘవన్, నా సోదరుడు భరత్ సత్యానంద్‌లకు చెప్పాను. వారూ అందుకు మద్దతునిచ్చారు. అలా ముగ్గురం కలిసి పలు బిజినెస్‌లు చేసి, చివరకు 'ఏకాజ్' స్టార్టప్‌ను నెలకొల్పాం. ఈ కంపెనీ ద్వారా మేం కోరుకున్నట్టే మరికొందరికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వగలుగుతున్నాం. దీని వెనుక ఎన్నో ఏళ్ల శ్రమ, త్యాగాలు ఉన్నాయి. కర్ణాటక టుమ్కూరు జిల్లా మధుగిరి మాది. పాఠశాల విద్యాభ్యాసం తరువాత డిగ్రీ కోసం బెంగళూరుకు వచ్చాను. 2007లో 'మహావీర్ జైన్ కాలేజీ' నుంచి బీఎస్సీ డిగ్రీ, 2010లో పూణె 'సింబియోసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ' నుంచి 'ఎడ్యుకేషన్ అడ్మినిస్ట్రేషన్'లో పీజీ పట్టాలు అందుకున్నాను. పీజీ అవ్వగానే బెంగళూరు 'ఆడెన్ పబ్లిక్ స్కూల్'లో అడ్మినిస్ట్రేటివ్ కోఆర్డినేటర్‌గా చేరడంతో నా ఉద్యోగ జీవితం ప్రారంభమైంది.

**ఉద్యోగాలు మారినా...**

స్కూల్లో ఎక్కువ కాలం పని చేయలేకపోయాను. ఏడాది తిరక్కుండానే ఓ ఫైనాన్సియల్ కంపెనీలో రెండేళ్లకు పైగా సేవలు అందించాను. కార్పొరేట్ కొలువు, దానికి తగిన జీతం... అన్నీ బానే ఉన్నాయి. జీవితం సంతోషంగానే సాగిపోతోంది. కానీ ఏదో వెలితి. రాఘవన్, భరత్‌లదీ అదే పరిస్థితి. ఐటీ కంపెనీల్లో మంచి హోదాల్లో ఉన్నారు. కానీ రొటీన్ పని... ఒక మూస పద్ధతికి అలవాటు పడిపోయాం. మాకు అలా ఉండడం నచ్చలేదు. ఉద్యోగాలు మారినా సంతృప్తి లేకపోవడంతో ముగ్గురం రాజీనామా చేసేశాం. సొంతంగా ఏదైనా వ్యాపారం మొదలుపెట్టాలని నిర్ణయించుకున్నాం. అలా 2015లో బెంగళూరులోనే 'కార్టియర్ హోటల్స్' పేరుతో ఫోర్ స్టార్ హోటల్ ఒకటి ప్రారంభించాం. అయితే అందులో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి.

**అప్పుడే తెలిసింది...**

ఆతిథ్య, ఆహార రంగాల్లో ముడిసరుకు సేకరించడం, వినియోగించడం మధ్యన అంతరంవల్ల ఎంతో సమయం, వనరులు వృథా అవడాన్ని గమనించాం. సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సమస్యకు పరిష్కారం చూపాల నుకున్నాం. ఈ ఆలోచనతోనే మా రెండో వెంచర్... 'ఆగ్రైజ్ సొల్యూషన్స్' సంస్థను నెలకొల్పాం. ముడిసరుకు కొనుగోలులో వృథాను సాధ్యమైనంత తగ్గించడంపై దృష్టి పెట్టాం. చీజ్, బటర్ తదితర 450 రకాల ఉత్పత్తులను సరఫరా చేసేవాళ్లం. అదే సమయంలో కొవిడ్ విజృంభించడంవల్ల డిమాండ్ తగ్గి, నష్టాలు పెరిగాయి. అవి భరించలేక, సంస్థను పక్కన పెట్టేశాం. అరుతే దిగులు పడలేదు. మరో వినూత్న ఆలోచనతో 2020 చివర్లో 'ఏకాజ్ బయోవేర్'ను ప్రారంభించాం. ఆహార పరిశ్రమకు ప్యాకింగ్ కంటైనర్లను సరఫరా చేసే సంస్థ ఇది.

**పర్యావరణ హితం...**

మన దగ్గర ప్లాస్టిక్ నిషేధం అంటున్నారు కానీ... అది పూర్తి స్థాయిలో అమలు కావడంలేదు. దానివల్ల భూమికి భారం పెరిగిపోతోంది. పర్యావరణానికి ఎనలేని నష్టం వాటిల్లుతోంది. వీటిని దృష్టిలో పెట్టుకొని బయోడీగ్రేడబుల్ ప్యాకింగ్ మెటీరియల్స్ తీసుకువస్తున్నాం. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పేపర్‌తో కప్స్, బౌల్స్, డబ్బాలు తయారు చేస్తున్నాం. ఫుడ్ డెలివరీ సమయంలో ఇవి లీకవుతాయనే సందేహాలు మా కస్టమర్ల నుంచి ఉత్పన్నమయ్యాయి. అయితే మేం రూపొందించేవాటికి ఆ సమస్య లేదు. దీని కోసం కంటైనర్లకు ప్రత్యేక కోటింగ్ వేస్తాం. వాడి పడేసిన ఆరు నెలల్లో ఇవి మట్టిలో కలిసిపోతాయి. మా ఉత్పత్తులు 'సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ' (సిపెట్) ధృవీకరించినవి.''

**ఐదు కోట్లు దాటిన ఆదాయం...**

మా సంస్థ నెలకొల్పి ఐదేళ్లు పూర్తయింది. ఆరంభంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నా, క్రమంగా అనుభవం గడించి, సమష్టి కృషితో నిలదొక్కుకున్నాం. ప్యాకింగ్ కంటైనర్ల తయారీకి ప్రత్యేక మిషన్లు ఏర్పాటు చేశాం. ఒక్కో మిషన్ నిమిషానికి నలభై నుంచి నలభై ఐదు డబ్బాలు ఉత్పత్తి చేస్తుంది. 50 ఎంఎల్ నుంచి 1000 ఎంఎల్ వరకు కాగితం డబ్బాలు సరఫరా చేస్తున్నాం. ఇప్పటివరకు కప్స్, బౌల్స్, కంటైనర్లు, మూతలు, బాక్స్ తదితర అన్నీ కలిపి నాలుగు కోట్ల యూనిట్స్ విక్రయించాం. 5.2 కోట్ల రూపాయల వార్షిక ఆదాయాన్ని రాబట్టిగలిగాం. అన్నిటికంటే ముఖ్యంగా నాలుగు లక్షల కిలోల ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించగలిగాం. తద్వారా ఆహార పరిశ్రమ ద్వారా వెలువడుతున్న కాలుష్యాన్ని కొంతవరకు అరికట్టగలిగాం. అందుకే ఈ ప్రయాణం మాకు లాభాలనే కాదు, ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని ఇస్తోంది.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ డి.జానకి

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 11: మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో అక్రమంగా ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డి జానకి అధికారులను ఆదేశించారు .ఈ మేరకు మంగళవారం ఎస్పీ డి.జానకి ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు, విక్రయం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.జిల్లాలో అనుమతి లేకుండా ఇసుకను తరలించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక దాడులు నిర్వహిస్తోంది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో దాడులు చేసి,




నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు.ఇసుక అక్రమ రవాణా చేసేవారిపై ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ చట్టం, మైన్స్ అండ్ మినరల్స్ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ అనుమతులున్న వారికి మాత్రమే ఇసుక రవాణా, విక్రయించేందుకు హక్కు ఉందని, ఇతరులెవరైనా తాము సబ్ కాంట్రాక్టర్స్ అంటూ ఇసుక రవాణాకు పాల్పడితే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇసుక అక్రమ రవాణా గురించి ప్రజలు సమాచారం అందించాలని, 100 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

ప్రభుత్వ అనుమతి ఉన్న ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్ల భద్రతను పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ వెల్లడించారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి, నిఘా పెంచుతున్నామని తెలిపారు.ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే లేదా అధిక ధరలకు విక్రయిస్తే, వారిపై కఠిన సెక్షన్ల కింద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ డి.జానకి హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక లావాదేవీలు జరిపే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయి అని స్పష్టం చేశారు.

## విదేశీ ఉద్యోగాలపై స్వీట్స్ కళాశాలలో సెమినార్..

దేవరకద్ర సాక్ష్యం ఫిబ్రవరి 11
దేవరకద్ర మండలం చౌదర్ పల్లి స్వీట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం విదేశీ చదువులు మరియు విదేశాలలో అమెజాన్ కంపెనీలో ఎలా ఉద్యోగ అవకాశాలు పొందాలనే అంశంపై ఒకరోజు సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు అమెజాన్ కంపెనీ సీనియర్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కాసోజు అపూర్వ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె అమెజాన్ కంపెనీలో పనిచేస్తూ విదేశాలలో స్థిరపడ్డారు. ఈ సందర్భంగా ఆమె ఈ కామర్స్ లో ప్రస్తుతం ఉద్యోగ అవకాశాలపై కళాశాల బీటెక్, డిప్లమా మరియు ఎంబీఏ విద్యార్థులకు సెమినార్ లో విదేశాలలో పై చదువులకై మరియు విదేశాలలో విద్యా ఉద్యోగ అన్వేషణకై ఎలా సిద్ధం కావాలని మరియు వాటిలోని మె ళకువలను విద్యార్థులకు వివరించారు. అలాగే విద్యార్థులకు వాటిపై ఉన్న




సందేహాలను నివృత్తి చేశారు. అలాగే కళాశాల డీన్ డాక్టర్ కే. సుధాకర్ ప్రసంగిస్తూ ప్రస్తుత సమాజంలో విదేశీ విద్య, విదేశీ ఉద్యోగాలపై యువత ఎక్కువగా మక్కువ చూపుతున్నారన్నారు. అలాంటివారికి మెలకువలు తెలపాలనే ఉద్దేశంతో, అక్కడి పరిస్థితులు కూడా అంచనా వేసి అడుగు ముందుకు వేయాలని ఉద్దేశంతో వారికి ఈ సెమినార్ నిర్వహించడం జరిగిందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సుధాకర్ ప్రసంగిస్తూ ఈ సెమినార్ అంశాన్ని సీరియస్ గా తీసుకొని అందరూ తమ జీవితాలను సీరియస్ గా తీసుకొని గొప్ప లక్ష్యాలు నిర్దేశించుకోవాలని సూచించారు. ఈ సెమినార్ లో ఆయా విభాగపు అధిపతులు, కళాశాల అడ్మిన్ లు ఆయా విభాగాల విద్యార్థులు లతోపాటు జయంతి ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు శ్రీ బాలీశ్వర్, ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి సూర్యనారాయణ లతోపాటు ఆయా విభాగాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మాఘపౌర్ణమితో కుంభమేళాలో ట్రాఫిక్ ఆంక్షలు

### నో వెహికిల్జోన్‌గా ప్రకటన..కఠిన నిబంధనలు అమలు

### రద్దీని దృష్టిలో పెట్టుకుని భక్తుల రాకపై సిఎం సమీక్ష

ప్రయాగరాజ్,ఫిబ్రవరి11 : మాఘ పూర్ణిమతో పాటు కొన్ని రోజుల్లో కుంభమేళా పూర్తికానున్న నేపత్యంలో ప్రయాగ్‌రాజ్‌కు భారీగా భక్తులు తరలిరానున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. సంగం ఘాట్ వద్ద చోటుచేసుకున్న ఆ దుర్ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. దానిని దృష్టిలో ఉంచుకొని మాఘ పూర్ణిమ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుండా యూపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం ఒకరోజు ముందు నుంచే మంగళవారమే ఆంక్షలు విధించారు. ఇప్పటికే గత వారాంతం ఎఫెక్ట్‌తో 350 కి.మీ. దూరం వరకు వాహనాలు నిలిచిన సంగతి తెలిసిందే. వీటన్నింటిని దృష్టిలోపెట్టుకొని అధికారులు కొత్త ఆంక్షలను అమల్లోకి తీసుకువచ్చారు. మంగళవారం ఉదయం 4 గంటల నుంచి కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా మార్పు చేశారు. సాయంత్రం 5 గంటల నుంచి ప్రయాగ్‌రాజ్ మొత్తాన్ని నో వెహికల్ జోన్‌గా మారుస్తామని వెల్లడించారు. శని, ఆదివారాల్లో లక్షల మంది కుంభమేళా యాత్రికులు ఏకంగా 24 గంటలకు పైగా రహదారి పైనే వాహనంలో ఉండిపోవాల్సి వచ్చింది. జబల్‌పుర్‌-ప్రయాగ్‌రాజ్ మార్గంలోని జాతీయరహదారిపై సుమారు 350 కి.మీ. పొడవున వాహనాలు నిలిచిపోయాయి. ఈ ఘటన ప్రపంచంలోనే అతి పొడవైన ట్రాఫిక్ జామ్‌గా చరిత్ర పుటలకు ఎక్కింది. మరో 48 గంటల పాటు ఎవరూ ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లొద్దని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రకటించారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ట్రాఫిక్ పరిస్థితులను గూగుల్‌లో చూసుకుంటూ ముందుకుసాగాలన్నారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పుర్, సివనీ, కట్నీ, మైహర్, సాత్నా, రివా జిల్లాల్లో భారీగా ట్రాఫిక్ జామ్‌లు అవుతున్నాయి. 50 కి.మీ. మేర దూరం వెళ్లడానికే 10 నుంచి 12 గంటల సమయం పడుతుందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇక, ట్రాఫిక్ ఏర్పాట్ల గురించి సోమవారం రాత్రి ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో పోలీసులు, అధికారులు సమావేశమయ్యారు. 'రోడ్లపై వాహనాలు భారీగా చేరకుండా చూడాలి. రద్దీ లేకుండా చూసుకోవాలి. పార్కింగ్ ప్రాంతాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి' అని సీఎం ఆదేశాలు ఇచ్చారు.

## ములుగు జిల్లా గిరిజన యునివర్సిటీకి బడ్జెట్ లో నిధులు కేటాయించి పక్క భవనాలు నిర్మించాలి

### పెండిగింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ రియంబర్స్ మెంట్ మెస్ కస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 11(సాక్ష్యం): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా 3వ మహాసభలు సీతారాం ఏచూరి ప్రగనం లో నేడు జెండా ఆవిష్కరణ తో ప్రారంభమైన వి ప్రారంభ సభలో రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ మాట్లాడుతు దేశం బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగాన్ని మొత్తం కూడా ప్రైవేట్ కార్పోరేట్ చేయటం కోసం డిటెన్షన్ విధానం తీసుకు వస్తుంది అన్నారు మూడు నమ్మకాలు లను విద్యారంగం లో చోపిస్తూ విద్యారంగం మొత్తం ముదనమ్మకల వైపు విద్యారంగం తీసుకెళ్లటం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు ములుగు జిల్లా కి ఇచ్చిన గిరిజన యునివర్సిటీకి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా ఎట్లా పక్క భవనాలు నిర్మాణం జరుగుతాయి అని వారు వాపోయారు. రాష్ట్ర పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం లో విద్య శాఖ కి మంత్రి పదవికి అర్హులు లేక ప్రభుత్వం విద్యక శాఖ కి మంత్రి నీ ఏర్పాటు చేయటం లేదు అన్నారు. అదేవిధంగా అధికారం లో వచ్చి 100 కాదు 200 రోజులు



దాటుతున్న ఈ ప్రభుత్వం విద్యార్థులకి ఇవ్వాల్సిన స్కాలర్ షిప్స్ రియాంబర్స్ ఇవ్వటం లేదు అన్నారు గత 8 నెలల నుండి పెండింగ్ లో మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయకుండా పూర్తి నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారు అని వారు ప్రభుత్వం విమర్శించారు అదేవిధంగా మధ్యహ్నాం భోజనం పథకం కి నిధులు పెంచకండ నాణ్యత లేని భోజనం ద్వారా విద్యార్థులకి ఫుడ్ పాయిజన్ తో మరణిస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటుంది అని వారు ఆందోళన వెక్తం చేశారు అద్దె భవన్లో నడుస్తున్న గురుకులకి పక్క భవనాలు నిర్మించాలి అని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు.లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యములో సమరశీల పోరాటాలు చేస్తాము హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి టి,ఎల్ రవి, ఉపాధ్యక్షులు సాదు రాకేష్. మోర లక్ష్మణ్,రవితేజ , బాలేశ్వర్ , భరత్,రంజిత్ , స్వామి, తదితరలు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 11:
గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల





ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ విజయేందిర సూచించారు.మంగళ వారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో హన్వాడ, గండేడ్,సి.సి.కుంట,మూసాపేట,కోయిల్ కొండ,నవాబ్ పేట, కౌకుంట్ల , మహమ్మదా బాద్ మండలంలకు సంబంధించి గ్రామ పంచాయతీ ఎన్నికలకు నియమించిన స్టేజ్ 1 అర్. ఓ, ఏ.అర్. ఓ,స్టేజ్ 2 అర్ .ఓ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్. జారీ చేసిన నిబంధనలు, హ్యాండ్ బుక్ లు అనుసరించి ఎన్నికలు నిర్వహణ చేయాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటన అనుసరిస్తూ నోటిఫికేషన్ జారీ, నామినేషన్ ప్రక్రియ నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,డి.పి.అర్ పార్థ సారథి,సి.ఎం. ఓ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 14,15 తేదీలలో మహా నగరోత్సవాలు

**శిల్పారామం లో నిర్వహణ**
**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శిల్పారామం సందర్శన,ఏర్పాట్లపై అధికారులతో పరిశీలన**
**ఈ నెల 14,15 తేదిలలో మహా నగరోత్సవాలు**

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 11:
ఈ నెల 14,15 తేదీల్లో రెండు రోజులు ఈ కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ పట్టణం లోని శిల్పారామం లో ఉదయం 10.30 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ మహబూబ్ నగర్ పట్టణం లోని శిల్పారామం ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తో కలిసి శిల్పారామం ను సందర్శించారు. ఈ నెల 14,15 తేదీలలో నిర్వహించనున్న మన మహబూబ్ నగర్. మహా నగరోత్సవం ఏర్పాట్ల పై కలెక్టర్ అధికారులతో చర్చించారు. వేదిక,స్టాల్ ల ఏర్పాటు,సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన తదితర ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ మున్సిపాలిటీ మహబూబ్ నగర్ కార్పొరేషన్ గా ఏర్పాటు సందర్భంగా మహబూబ్ నగర్ కార్పొరేషన్ ఆద్వర్యం లో నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమం





కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఫన్ గేమ్స్,మూవీ నైట్,మార్కెట్ స్టాల్ లు,ఫుడ్ స్టాల్ లు,సాంస్కృతిక, ఎంటర్టైన్మెంట్ కార్యక్రమాలు కు ఎంట్రీ ఉచితమని,మహబూబ్ నగర్ పట్టణం లోని పుర ప్రముఖులు, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు దేవరకద్ర ఎమ్మెల్యే పర్యటన..

దేవరకద్ర సాక్ష్యం ఫిబ్రవరి 11
దేవరకద్ర నియోజకవర్గం లో బుధవారం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆయా మండలాలలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు అడ్డాకుల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ లో పంపిణీ చేయనున్నారు. అలాగే అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహిస్తారు. అలాగే మండల పరిధిలోని గుడిబండ, కందూరు, పొన్నకల్, రాచాల గ్రామాలలో కూడా పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేస్తారు. మధ్యాహ్నం1గంటలకు మూసాపేట మండలం నందిపేట, కొమ్మిరెడ్డిపల్లి, వేముల గ్రామాలలో కూడా పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు మూసాపేట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయనున్నారు. అక్క కూడా జరుగును అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పూజ చేసి ప్రారంభిస్తారు. అలాగే నిజాలాపూర్, అచ్చాయ పల్లి, జానంపేట, పోల్కంపల్లి గ్రామాలలో కూడా అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఆయా మండలాల్లోని ప్రజలతోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కాంగ్రెస్ నాయకులు కోరారు.

## నాసిరకం మెటీరియల్ తో కమ్యూనిటీ హాల్ నిర్మాణం

కోదాడ ఫిబ్రవరి 11 (సాక్ష్యం): నాసిరకం మెటీరియల్ తోటి కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు.10 లక్షల రూపాయలతో మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నారు. నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులు తెలుపుతున్నా కాంట్రాక్టర్లు పట్టించుకోకుండా నాసిరకం ఇసుకను వాడుతున్నారని తెలుపుతున్నారు. వరదలకు కొట్టుకొచ్చిన మాట్టి ఇసుకను





వాడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఏదైనా నిర్మాణం చేపడితే పది కాలాలు ఉండాలని కోరుకుంటామని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఇటీవల కాలంలో నిర్మిస్తున్న ప్రభుత్వ కార్యాలయాలు అన్ని వరదలకు వచ్చిన మట్టి ఇసుకతో నిర్మించడం వల్లనే 10 సంవత్సరాలు కాకుండానే శిథిలావస్థకు చేరుతున్నాయని చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజాధనాన్ని వృధాగానీయకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణాలు చేపట్టాలి అని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## ఇసుక ర్యాంపును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డిఓ,ఏ ఎస్పి, పిఓ

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 11(సాక్ష్యం)
ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం చొక్కాల వి ఆర్ కె పురం గోదావరి ఇసుక ర్యాంపును మంగళవారం రాత్రి ములుగు ఆర్డిఓ, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ,



టి.ఎస్.ఎం.డిసి. పి.ఓ.లు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాంపు నిర్వహణ రికార్డులను తనిఖీలు చేశారు. ప్రభుత్వ నియమనిబంధన ప్రకారం ఇసుక ర్యాంపు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటా పురం మండల తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య, టిఎస్ఎండిసి సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## రంగరాజన్ పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..

### భాస్కర్ రావు మాజీ శాసనసభ్యులు

మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 11 (సాక్ష్యం న్యూస్)
చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అధ్వానంగా మారాయని విమర్శించారు. రంగరాజన్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. మంగళవారం రంగరాజన్ ను వారి నివాసం వద్ద భాస్కర్ రావు పరామర్శించారు. కాగా, రాజేంద్ర నగర్ డీసీపీ



చింతమనేని శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం....ఆంధ్రప్రదేశ్ లోని తూర్పుగోదావరి జిల్లాలో అనపర్తి మండలంలో కొప్పవరం గ్రామానికి చెందిన వీరరాఘవరెడ్డి గండిపేట మండలంలోని మనికొండలో నివసిస్తున్నాడు. 2022 లో రామరాజ్యం పేరుతో సంస్థను స్థాపించాడు. సామాజిక మాధ్యమాల్లో శ్లోకాలను పోస్ట్ చేస్తూ హిందూ ధర్మ రక్షణకు రామరాజ్యం ఆర్మీలో చేరాలని జనాలను ప్రేరేపించాడు. నెలకు రూ.20 వేలు జీతం ఇస్తానని చెప్పడంతో అందులో కొందరు యువకులు చేరారు. వారితో కలిసి చిలుకూరు బాలాజీ దేవాలయానికి చేరుకున్న వీరరాఘవరెడ్డి తమకు ఆర్థిక మద్దతు ఇవ్వాలని, ఆర్మీలో సభ్యులను చేర్పించాలని రంగరాజన్ పై ఒత్తిడి తెచ్చాడు. ఆయన నిరాకరించడంతో వారితో కలిసి రంగరాజన్ పై దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి సహా ఆరుగురు అరెస్టయ్యారు.

# టెక్కీని హత్య చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

విజయనగరం,ఫిబ్రవరి11(సాక్ష్యం): ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను నరికిచంపిన సంఘటన విజయనగరం జిల్లా తెర్లాం మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెమలాం గ్రామానికి చెందిన కొనాం ప్రసాద్(30) అనే యువకుడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తూ నెమలాం గ్రామంలోనే ఉంటున్నాడు. ప్రసాద్‌ను గురు తెలియని వ్యక్తులు చంపి గ్రామ శివారులో పడేశారు. గ్రామస్థుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రసాద్ తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆఫీసుల్లో ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెంచాలి

**పనుల్లో పారదర్శకత పాటించండి.. ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదు**

**అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు సీరియస్**

అమరావతి,ఫిబ్రవరి11(సాక్ష్యం): ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీసులో ఫైళ్లు క్లియరెన్సులో వేగం పెరగాలని, ఫైళ్లు ఎక్కడికక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయనేదానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని వాటిని తొలగించి ఫైళ్లు త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. ఫైళ్లలో ఆర్థిక, ఆర్థికేతర అనే రెండు రకాల ఫైళ్లుంటాయని, ఆర్థికేతర ఫైళ్ల పరిష్కారంలో ఫైళ్లు ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ఆర్థిక పరమైన ఫైళ్లు అయితే ఆయా శాఖల్లోని బడ్జెట్ తదితర అంశాలను సమీక్షించుకుని ఫైళ్లను త్వరితగతిన సమీక్షించాలన్నారు. కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు తమ వద్ద ఫైళ్లను ఆరు నెలలు, ఏడాది వరకు ఉంచుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో సగటున మూడు రోజుల్లోనే ఫైళ్లు క్లియరెన్సు అవుతున్నాయని, మరికొన్ని శాఖల్లో ఫైళ్లు ఆలస్య అవుతున్నాయని ఆర్టీజీఎస్ సీఈవో దినేష్ కుమార్ వివరణ ఇచ్చారు. కాగా గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని గుర్తుచేశారు. యాక్ట్ 1/70 మార్చే ఆలోచన ప్రభుత్వానికి లేదని, 1/70 యాక్ట్‌ను పరిరక్షిస్తామని, ఆదివాసి చట్టాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గిరిజనులు ఆందోళన చెందవద్దని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు విషప్రచారం చేస్తూ.. అసత్యాలు చెప్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. గిరిజనులకు మెరుగైన సంక్షేమం అందిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. 5 ఏళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో జగన్ గిరిజనుల జీవితాలతో ఆడుకున్నారని, అటవీ ప్రాంతాలను గంజాయికి అడ్డాగా మార్చిన వైఎస్సార్‌సీపీ నేతలు గిరిజనుల ఉపాధికి గండి కొట్టారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చటంతో పాటు గిరిజనులకు మెరుగైన ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకుంటోందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

# మాయమాటలతో బట్టలు కొనిస్తానని మోసం

## చిన్నారి కిడ్నాప్‌ను ఛేదించిన పోలీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి11 : బట్టలు కొనిస్తామని నమ్మించి ఓ తల్లి నుండి మూడు నెలల చిన్నారిని దుండగులు ఎత్తుకెళ్లిన ఘటన హైదరాబాద్ కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితుల ఫిర్యాదుతో కాచిగూడ పోలీసులు గంటల వ్యవధిలోనే కేసును ఛేదించారు. ఈ ఘటనపై ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నరసయ్య చెప్పిన వివరాల ప్రకారం.. గౌలిగూడా ప్రాంతానికి చెందిన బోగ నర్సింగ్ రాజ్ పంజాగుట్ట లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో టెక్నీషియన్ గా పని చేస్తున్నాడు. అతనికి కార్వాన్ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి రాఘవేంద్ర , ఉమావతి అనే మహిళతో పరిచయం ఉంది. ఉమావతి పని చేస్తున్న బట్టల షాపులో పని చేస్తున్న సంధ్యారాణి అనే మహిళకు పిల్లలు లేకపోవడంతో, తాను పెంచుకోడానికి పిల్లలు కావాలని ఉమావతిని కోరింది. ఉమావతి ఈ విషయాన్ని నర్సింగ్ రాజ్ , రాఘవేంద్ర లకు తెలిపింది. వారు తమకు తెలిసిన వాళ్ళ పిల్లలను దత్తతకు ఇస్తారని , వారికి లక్షన్నర డబ్బులు ఇవ్వాలని సంధ్యారాణికి తెలిపారు. దానికి అంగీకరించిన సంధ్యారాణి తొలివిడతగా లక్ష రూపాయలు చెల్లించింది. డబ్బులు చెల్లించి ఆరు నెలలు గడుస్తున్నా ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడంతో సంధ్యారాణి వారిపై ఒత్తిడి చేసింది. దీనితో ఎవరినైనా కిడ్నప్ చేసి , ఆమెకు చిన్నారిని అందించాలని ఎ÷-లాన్ వేశారు. చాదర్ ఘాట్ చౌరస్తా లో మూడు నెలల మగ శిశువు తో భిక్షాటన చేసున్న వరలక్ష్మి అనే మహిళ ను నర్సింగ్ రాజ్ కొత్త బట్టలు ఇప్పిస్తానని మాటల్లో పెట్టాడు. తన వెంట కాచిగూడ డీ-మార్ట్ కు తీసుకెళ్లాడు. వరలక్ష్మి బట్టలు చూస్తుండగా చిన్నారిని నర్సింగ్ రాజ్ అక్కడి నుండి తీసుకొని పరారయ్యాడు. దీనితో తల్లి వరలక్ష్మి కాచిగూడ పోలీసులకు సోమవారం సాయంత్రం ఫిర్యాదు చేసింది.

కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కేసును ఛేదించారు. నర్సింగ్ రాజ్ చిన్నారిని ఆటో లో కార్వాన్ కు తీసుకెళ్లినట్లు గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకుని నర్సింగ్ రాజ్ , రాఘవేంద్రలను అదుపులోకి తీసుకన్నారు. చిన్నారిని తల్లి చెంతకు చేర్చారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని , ఉమావతి పరారీలో ఉన్నట్లు డీసీపీ తెలిపారు. ఐదు గంటల్లో కేసును ఛేదించిన ఇన్ స్పెక్టర్ చంద్ర కుమార్ , ఎస్సైలు సుభాష్ , రవి కుమార్, ఇతర సిబ్బందిని డీసీపీ అభినందించారు.

# రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే ఊరుకోం

## ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలి మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశం

అమరావతి,ఫిబ్రవరి11( : దేవుడు పేరు చెప్పుకొని మంచి పనులు చేయాలని కానీ దాడులు చేయడం సరికాదని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి అమానవీయ చర్య, తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మంగళవారం చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌ను జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు పరామర్శించారు. సౌందర్య రాజన్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిపై శ్రీధర్ బాబు, మహేందర్ రెడ్డి ఆరా తీశారు. దాడి ఘటనను అడిగి నేతలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచాలని పోలీసులను ఆదేశించారు. రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రంగరాజన్‌పై దాడి చేసిన నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారని శ్రీధర్ బాబు గుర్తుచేశారు. రాముడు పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరమని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని మహేందర్ రెడ్డి చెప్పారు.

# మినీ మేడారం జాతరకు వచ్చే భక్తులు ప్రయాణం చేస్తున్న రూట్లో పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కింగ్ చేయాలి: ములుగు జిల్లా ఎస్పీ శబరిష్

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 11( సాక్ష్యం) నేటి నుండి ములుగు జిల్లాలో జరగబోతున్న మేడారం మినీ జాతరకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, వేరు వేరు మార్గాలలో వచ్చే భక్తులు మేడారం వచ్చి దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణానికి సంబంధించి రోడ్డు మార్గాలను, భక్తులకు అర్థమయ్యే విధంగా రూట్ లను పొందుపరచడం జరిగిందనీ ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ అన్నారు. పార్కింగ్ ప్రదేశాలు రూట్ వివరాలు తెలియజేశారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కింగ్ చేయాలని అన్నారు.




### రూట్ 1:

హైదరాబాద్ వరంగల్ నుండి వచ్చే భక్తులు పస్ర, వెంగలాపూర్, నార్లాపూర్, కొత్తూరు మీదుగా, జంపన్న వాగు, హరిత జంక్షన్ ద్వారా ఐటీడీఏ వెనుక వైపు , ఎదురుకొల్లు గుడి ప్రక్కన పార్కింగ్ కలదు. అలాగే హరిత హెూటల్, ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదురుగా పార్కింగ్ కలదు. అక్కడ పార్కింగ్ చేసుకొని దర్శనం అనంతరం వీరు అందరికి తిరుగు ప్రయాణంలో హరిత వై జంక్షన్, ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఆర్టీసీ బస్టాండ్, ఎలుబాక గ్రామం మీదుగా చింతల్ క్రాస్ రోడ్డు వద్ద నుండి ఎడమవైపు వెళ్లగలరు.

### రూట్ 2

భూపాలపల్లి, కరీంనగర్ మీదుగా వచ్చే భక్తులు నార్లాపూర్, కొత్తూరు జంపన్న వాగు, హరిత జంక్షన్ ద్వారా ఐటీడీఏ వెనుక వైపు , ఎదురుకొల్లు గుడి ప్రక్కన పార్కింగ్ కలదు. అలాగే హరిత హెూటల్, ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదురుగా పార్కింగ్ కలదు. అక్కడ పార్కింగ్ చేసుకొని దర్శనం అనంతరం వీరు అందరికి తిరుగు ప్రయాణంలో హరిత వై జంక్షన్, ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఆర్టీసీ బస్టాండ్, ఎలుబాక గ్రామం మీదుగా చింతల్ క్రాస్ రోడ్డు వద్ద నుండి కూడి వైపు వెళ్లగలరు.

### రూట్ 3:

భద్రాద్రి కొత్తగూడెం, చత్తిస్ఘడ్, ఏటూరు నాగారం వైపు నుండి వచ్చే భక్తులు తాడ్వాయి ఆర్చి మీదుగా మేడారం శ్రీరామ్ సాగర్ చెరువు ప్రక్క నుండి విఐపి పార్కింగ్ చేసుకొనగలరు.తిరిగి అదే రూట్ లో వెనుకకు వెళ్ళగలరు.

### రూట్ 4

హైదరాబాద్, వరంగల్ నుండి ఆర్టిసి లో వచ్చే భక్తులు పస్రా, తాడ్వాయి మీదుగా ఆర్ టి సి బస్ స్టాండ్ చేరుకోగలరు. భూపాలపల్లి, కరీంనగర్ నుండి ఆర్టీసీ బస్లో వచ్చే భక్తులు నార్లపూర్, చింతల్, ఎలుబాక మీదుగా ఆర్టీసీ బస్ స్టాండ్ చేరుకోగలరు. తిరిగి అదే రూట్ లో వెనుకకు వెళ్ళగలరు.

వివిఐపి పార్కింగ్ కి నేరుగా వెళ్ళాలి అనుకునే భక్తులు పస్రా, తాడ్వాయి మీదుగా శ్రీరామ్ సాగర్ చెరువు ప్రక్క నుండి వి వి ఐ పి పార్కింగ్ చేసుకొనగలరు. తిరిగి అదే రూట్ లో వెనుకకు వెళ్ళగలరు. మేడారం వచ్చే భక్తులు ఎవరు కూడా త్రాగి వాహనం నడపకూడదని విజ్ఞప్తి చేస్తున్నాము. అలాగే జంపన్న వాగు వద్ద పార్కింగ్ స్థలం తక్కువగా ఉన్నందున జంపన్న వాగు ఆర్చ్ దాటిన తర్వాత కొత్తూరు వైపు వెళ్లే కట్టపై మరియు రెడ్డిగూడెం వైపు వెళ్లే కట్టపై క్రమ పద్ధతిలో వాహనాలను పార్కింగ్ చేయగలరు. జంపన్న వాగు బ్రిడ్జిపై పార్కింగ్ చేసి భక్తులకు అసౌకర్యం కలిగించకూడదు. భక్తుల సౌకర్యార్థం ఎక్కడికక్కడ ఫ్లెక్సీల ద్వారా రూట్ మ్యాప్ లు ఏర్పాటు చేయబడినవి. అలాగే ఏదైనా సమస్య తలెత్తితే మేడారం బందోబస్తులో ఉన్నటువంటి పోలీసుల సహాయం పొందగలరునీ తెలిపారు.

# హరిహర పుత్ర అయ్యప్ప స్వామి 100వ బుధవారం భజనకు ఆహ్వానం

**అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో 18 గంటల అఖండ భజన**

**భక్తులు స్వామి పూజలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు**

**అధ్యక్షులు సీమ నరేందర్ కమిటీ బృందం**

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 11: అయ్యప్ప స్వామి భజన లో పాల్గొని హరి హర పుత్రుడి నామ స్మరణ చేయడం పూర్వజన్మ సుకృతం. ఉమ్మడి మహబూబ్





నగర్ జిల్లా అయ్యప్ప స్వామి భక్తులు అందరూ ఈ 100 వ బుదవారం అఖండ భజన లో పాల్గొని స్వామి కృప కు పాత్రులు కావాలని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార అధ్యక్షులు సీమ నరేందర్ ఆహ్వానం పలికారు. స్వామి వారిని భక్తులందరూ కొలవడాకి వీలుగా



ఇంటింటా భజన మన ఇంట్లో భజన కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు. అయ్యప్ప స్వామి కి ప్రీతికరమైన రోజు బుదవారం కావున ప్రతి వారం ఒక భక్తుడు ఇంటి దగ్గర తన కమిటీ బృందం తో వెళ్లి భజన చేస్తున్నామని తెలిపారు.ఇప్పటి వరకు 99 బుధవారాలు భక్తుల ఇండ్లలో భజనలు నిర్వహిం చామని, 50 వ భజన వ కొత్త గంజి బ్రిడ్జి దగ్గర శివాలయంలో 12 గంటల పాటు నిర్వహించామని ,నేటి బుదవారం 100 వ అఖండ భజన రైల్వే స్టేషన్ దగ్గర గల అయ్యప్పస్వామి దేవాలయంలో 18 గంటల పాటు భజన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. నేటి బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు ఈ 18 గంటల అఖండ భజన ఓంకారంతో మొదలు చేస్తామని తెలిపారు. మూడు గంటల ఐదు నిమిషాలకు ధ్వజారోహణం , 3 30 నిమిషాలకు గోపూజ , నాలుగు గంటలకు అఖండ పూజ , నాలుగు 30 నిమిషాలకు జ్యోతి ప్రజ్వలన, ఉంటుందని తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు టీ టిఫిన్ కార్యక్రమాలు ఉంటాయని ఆయన







తెలిపారు. ఉదయం 11 గంటలకు స్వామివారికి పంచామృత అభిషేకం చేస్తామన్నారు. మధ్యాహ్నం ఒకటి గంట నుండి మూడు గంటల వరకు భక్తులకు భోజన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సాయంత్రం 5 గంటలకు టి స్నాక్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. సాయంత్రం ఏడు:20లకు పుష్పార్చన 8 గంటలకు పడిపూజ 8.50 నిమిషాలకు మహా మంగళహారతి 9 గంటలకు హరివరా సనం తో 18 గంటల అఖండ భజన ముగుస్తుందని. తదనంతరం బత్తులకు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# తిరుమల లడ్డూపై పదేపదే అబద్ధాల ప్రచారం

**కల్తీ నెయ్యి వాడినట్లు ఎక్కడా రుజువు కాలేదు**

**కల్తీ జరిగిందని సిటి నిర్ధారించినట్లుగా తప్పుడు వార్తలు**

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ భూమన కరుణాకర్ రెడ్డి**

తిరుపతి,ఫిబ్రవరి11(సాక్ష్యం): తిరుమల శ్రీవారి లడ్డూ వ్యవహారంలో సిట్ జరిపిన అరెస్టులకు సంబంధించి రిమాండ్ రిపోర్టుల్లో ఎక్కడా లడ్డూలో కల్తీ నెయ్యి వాడినట్టు పేర్కొనలేదని టీటీడీ మాజీ ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. అయినా టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సహా ఎల్లో మీడియా.. నెయ్యిలో కల్తీ జరిగిందని సిట్ నిర్ధారించినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తిరుపతిలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన భూమన కరుణాకర్‌రెడ్డి, ఇకనైనా తప్పుడు ప్రచారం ఆపకపోతే దేవదేవుని ఆగ్రహానికి గురవడం ఖాయమని హెచ్చరించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాటలు, ఆలోచనల్లోనే కల్తీ కొవ్వు ఉందని.. లడ్డూకి వాడే నెయ్యిలో కల్తీ జరిగే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. నిందితుల రిమాండ్ రిపోర్టులో నెయ్యి కల్తీ జరిగిందని సిట్ చెప్పలేదు. అయినా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సహా ఎల్లో మీడియాలో మాత్రం నెయ్యి కల్తీ జరిగిందని నిర్ధారణ జరిగిపోయినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బోలే బాబా డెయిరీ, వైష్ణవి డెయిరీ, ఏఆర్ డెయిరీ చేసిన తప్పులపై మాత్రమే సిట్ విచారణ జరిపి రిమాండ్ బాధ్యులను రిమాండ్‌కి తరలించింది. సుప్రీం కోర్టు నియమించిన సీబీఐ డైరెక్టర్ ఆధ్వర్యంలోని సిట్ బృందం ఎక్కడా నెయ్యి కల్తీపై మాట్లాడలేదు. టెండర్ల అవకతవకలపై మాత్రమే విచారణ జరుగుతోంది. దానికి సంబంధించే నలుగురిని అరెస్టు చేశారు. కానీ, చంద్రబాబు మాత్రం వైఎస్సార్‌సీపీ మీద నిందలు మోపడానికి లడ్డూ తయారీ కోసం పంది కొవ్వును ఉపయోగించారని ఆధారాలు లేకుండా తప్పుడు ప్రచారం చేశాడు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల మనోభావాలను కించపరిచారు. పవన్ కళ్యాణ్ మరింత ముందుకెళ్లి సనాతన ధర్మ పరిరక్షణ కోసం తానే ఆవిర్భవించినట్టు వేషం కట్టి బిల్డప్ ఇచ్చాడు. తిరుపతిలో పవన్ ముందుకు వెళ్లి పవానంద స్వామి వేషంలో సనాతనధర్మం కోసం నడుం బిగించాను అని, తిరుపతిలో లడ్డూను నీచులు అపవిత్రం చేశారు అని మాట్లాడారు. అయోధ్య ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కూడా కల్తీ నెయ్యితో తయారు చేసిన లడ్డూలే పంపారని డిప్యూటీ సీఎం పవనానంద స్వామి తీవ్రమైన నిరాధార ఆరోపణలు చేశారు..నిజానికి అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవానికి పంపిన లక్ష లడ్డూల తయారీకి కావాల్సిన నెయ్యిని చంద్రబాబు నియమించిన టీటీడీ బోర్డులోనే సభ్యుడిగా ఉన్న ముంబైకి చెందిన సౌరభ్ బోరా అనే వ్యక్తి సరఫరా చేశాడు. పవన్ కళ్యాణ్ చేసిన ఆరోపణల్లో నిజం ఉంటే ముందుగా ఆ సౌరభ్ బోరాను అరెస్ట్ చేయాలన్నారు. చంద్రబాబు తన పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా క్షుద్ర రాజకీయాల కోసం అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడిని కూడా వాడుకున్నాడని భూమన అన్నారు. నెయ్యి నాణ్యతను నిర్ధారించే పటిష్టమైన వ్యవస్థ టీటీడీలో దశాబ్దాలుగా ఉంది. గత మా వైఎస్సార్‌సీపీ పాలనలో 2019-24 మధ్య నాణ్యత పరీక్షల్లో విఫలమైన 18 ట్యాంకర్లను వెనక్కి పంపడం జరిగింది. అంతకుముందు కూడా ఇదే విధంగా చంద్రబాబు పాలనలో 2014?19 మధ్య 15 ట్యాంకర్లు తిప్పి పంపించడం జరిగింది. నెయ్యి నాణ్యత టెస్టుల్లో ఫెయిలైతే ట్యాంకర్లను వెనక్కి పంపడమే తప్ప వాడటం అనేది జరగదని అన్నారు.

శ్రీవారి లడ్డూల తయారీలో కల్తీ నెయ్యి వాడలేదని ఈవో శ్యామలరావు చెప్పారు. జూన్ 12, 20, 25, జూలై4న వచ్చిన నెయ్యిని పరిశీలించి టెస్టులు పాసయ్యాక వినియోగానికి పంపించామని, గత సెప్టెంబరు 20న టీటీడీ ఈవో శ్యామలారావు చాలా స్పష్టంగా చెప్పారు. ఇంకా జూలై 6, 12న ఏఆర్ డెయిరీ నుంచి వచ్చిన నాలుగు ట్యాంకర్ల శాంపిల్స్ పరీక్షించగా,వనస్పతి ఆయిల్ కలిసిన ఆనవాళు తేలడంతో, ఆ ట్యాంకర్లు వెనక్కి పంపామని చెప్పారు. కాబట్టి, లడ్డూల తయారీలో ఎక్కడా కల్తీ నెయ్యి వాడలేదని స్పష్టంగా తేలిపోయిందని భూమన వివరించారు. మేం ఆరోపణలు చేస్తాం..

వైఎస్సార్‌సీపీ తుడుచుకోవాలి'.. అన్నట్లుగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వినాశకాలే విపరీతబుద్ధి అనేలా తొందర్లోనే చంద్రబాబుకి వినాశనం తప్పదని హెచ్చరించారు. సర్వం ఎరిగిన స్వామికి ఆగ్రహం కలిగిస్తే వీరి పీఠాలే కదిలిపోతాయని గుర్తుంచుకోవాలి. వైఎస్సార్‌సీపీ మీద దాడి చేయడానికి, వైఎస్ జగన్ వ్యక్తిత్వాన్ని హననం చేయడానికి తిరుమల స్వామి వారిని వాడుకోవడం అన్నది చాలా దారుణమైన విషయం. నెయ్యిలో కల్తీ జరిగిందని నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధం. ఆవులు తినే ఆహారాన్ని బట్టి రిపోర్టుల్లో తేడాలు రావొచ్చని, మా నివేదిక నూటికి నూరుపాళ్లు ప్రామాణికం కాదని ఎన్డీడీబీ కూడా తన రిపోర్టులో స్పష్టంగా పేర్కొనడం జరిగింది. అందుకే ఇకనైనా ఎల్లో మీడియా దేవదేవుని విషయంలో అసత్య ప్రచారం మానుకోవాలని భూమన కరుణాకర్‌రెడ్డి హితవు పలికారు.

# గోదావరి జిల్లాల్లో బర్డ్‌ఫ్లూ కలకలం

## అధికారులను అప్రమత్తం చేసిన కలెక్టర్

ఏలూరు,ఫిబ్రవరి11(సాక్ష్యం): ఉభయ గోదావరి జిల్లాల్లో బర్డ్ ఫ్లూ కలకలం సృష్టిస్తుంది. కానూరులోని ఓ పౌల్ట్రీలో బర్డ్ ఫ్లూ నిర్ధారణ కావడంతో జిల్లా అధికారులు అప్రమత్తం కావడంతో పాటు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. నెల రోజులుగా పౌల్ట్రీలో కోళ్ల మృత్యువాత పడుతున్నాయని అధికారులు గుర్తించారు. వెంటనే చికెన్ అమ్మకాలు నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. పౌల్ట్రీల పరిధిలో సెక్షన్ 144 అమలులోకి వచ్చింది. వెంటనే అధికారులతో కలెక్టర్ నాగరాణి సమావేశమయ్యారు. వేల్పూరులోని పౌల్ట్రీలో బర్డ్‌ఫ్లూ నిర్ధారణ కావడంతో మాంసం దుకాణాలకు అధికారులు నోటీసులు జారీ చేశారు. మరో రెండు రోజుల్లో శాంపిల్స్ ఫలితాలు రానున్నాయి. బర్డ్‌ఫ్లూపై ఎలాంటి ఆందోళన చెందవద్దు పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్‌నాయుడు తెలిపారు. వలస పక్షుల కారణంగా బర్డ్‌ఎ÷-లో సోకి ఉండవచ్చని పేర్కొన్నారు. బర్డ్‌ఫ్లూ సాధారణంగా ఎక్కడో ఒక చోట వస్తూనే ఉంటుందని వివరించారు. కేంద్రం ఆదేశాల మేరకు నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నామన్నారు. నష్టపోయిన పౌల్ట్రీ రైతులకు పరిహారం అందిస్తామని దామోదర్‌నాయుడు స్పష్టం చేశారు.

# ఏపీలో వీఐపీల భద్రతకు చర్యలు..

## బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలు

అమరావతి, ఫిబ్రవరి11(సాక్ష్యం): రాష్ట్రంలో వీఐపీల భద్రత కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా వారి కోసం బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఆ క్రమంలో 10 బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలుకు రాష్ట్ర హెూం శాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. అయితే 10 టయోటా ఫార్చునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్‌గా మార్చాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. 10 టయోటా ఫార్యునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్ ఫ్యాబ్రికేషన్ కోసం రూ. 9.20 కోట్లు కేటాయించాలని ఆ ఆదేశాల్లో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లోని కొందరు ముఖ్యులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వీఐపీలకు రక్షణగా ఈ వాహనాలు వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రంలో నిత్యం ఎక్కడో అక్కడ.. ఎప్పుడో అప్పుడు వీఐపీలు పర్యటిస్తున్నారు. అదీకాక.. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు రాష్ట్రానికి తరలి వస్తున్నారు. వారికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అలాగే ప్రభుత్వంలోని పెద్దలు సైతం తరచు వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. వీరిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# స్థానిక ప్రజాప్రతినిధులకు వైఎస్సార్‌సీపీ అండ

గుంటూరు,ఫిబ్రవరి11(సాక్ష్యం): స్థానిక ప్రజాప్రతినిధులకు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ



అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ పంచాయితీరాజ్ విభాగం డైరీ 2025ని ఆయన ఆవిష్కరించారు. మన హయాంలో గ్రామ స్వరాజ్య స్థాపనకు అనేక చర్యలు తీసుకున్నాం. స్థానిక సంస్థల బలోపేతానికి ఎంతో కృషి చేశాం. ఆర్థికంగా వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టాం. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ అండగా ఉంటుంది అని అన్నారు.

## చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుల పై దాడి హేయమైన చర్య

**శ్రీ వైష్ణవ వైఖానస బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ మహబుబ్ నగర్**

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం 11:
చిలుకూరి బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీమాన్ రంగ







రాజన్ పై దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేసిన శ్రీ వైష్ణవ వైఖానస బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ మహబుబ్ నగర్ శాఖ. మంగళవారం తెలంగాణ చౌరస్తాలో నిరసన ప్రదర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో శ్రీ వైష్ణవ బ్రాహ్మణ సంక్షేమ శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మణి మణి ఆనంద్ కుమార చార్యుయులు నంది పాటి నర్సింహ్మయ చార్యులు మాట్లాడుతు ఆలయాల్లో ఆర్చకులు గా పనిచేస్తున్నటువటి బ్రాహ్మణులపైన దాడులు చేస్తు ఆరాచాకాలు సృష్టిస్తు దుర్భాష లాడుతూ దాడులు చేయడం సరికాదు అన్నారు చిలుకూరి బాలాజీ దేవాలయం ప్రధాన ఆర్చకులు శ్రీమాన్ రంగ రాజన్ పై దాడి చేయడం హేయమైన చర్య గా భావిస్తున్నాము దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్ లో అర్చకుల పైన దాడులు చేయకూడ కఠినమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారిని మరియు ప్రభుత్వాన్ని కొరూతూనాము ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పవన్ కూమారా చార్యులు రాచాల నరహరి చార్యులు నందిపాటి నర్సింహ్మయ చార్యులు ప్రధాన కార్యదర్శులు మణి ఆనంద్ కూమారా చార్యులు కార్తికా చార్యులు రాము చార్యులు భరత్ కూమార్ చౌర్యులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## ప్రేమ జంట ఆత్మహత్య?

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 11( సాక్ష్యం)
పురుగుల మందు తాగి ఇద్దరు ఆత్మహత్య చేసుకున్న ఈ విషాదకర సంఘటన ములుగు జిల్లా కన్నాయి గూడెం,మండలంలోని తుపాకులగూడెం గ్రామంలో మంగళ వారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కుటుంబ కలహాలతో ఓ జంట మంగళవారం



పురుగుల మందు తాగి మృతి చెందారు. మృతులు ఆలం స్వామి, ఆలం అశ్విని 15 రోజులుగా కలిసి జీవనం సాగిస్తున్నారు. అశ్వినికి ఇదివరకు వేరొకరితో పెళ్లి కాగా ఒక కుమారుడు ఉన్నాడు. దీంతో మొదటి భర్త కుల పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టించి రూ.20 లక్షలు డిమాండ్ చేసినట్టు సమాచారం. కుల పెద్దలు అంతా కలిసి తప్పు జరిగింది కాబట్టే స్వామిని రెండు లక్షలు కట్టాలని ఒప్పించినట్టు తెలిసింది. దీనిని మొదటి భర్త ఒప్పుకోకుండా పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టినట్లు సమాచారం. దీంతోనే భయపడి పోయిన ఇరువురు పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## శ్రీకాళహస్తీశ్వర బ్రహ్మోత్సవాలు ఘనంగా ఏర్పాట్లు

శ్రీకాళహస్తీ(సాక్ష్యం):
శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం యొక్క మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతు



న్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ఆలయ కార్యనిర్వహణాధికారి బాపిరెడ్డి మరియు ఆలయ సిబ్బంది, అర్చకులు కలిసి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరయ్యేలా అధికారిక ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా మహా శివరాత్రి ఉత్సవాల



ప్రత్యేకతను మంత్రి కి వివరించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు చిత్రపటాని అందించి వేద పండితుల ద్వారా వేదాశీర్వాదాన్ని మంత్రికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేద పండితులు, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బాదలాపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో14 వాటర్ నల్లాలు చోరీ

**అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ప్రాథమిక పాఠశాల**


**ఇదేమిటని ప్రశ్నించిన వారిపై తిరుగుబాటు**

**సిగరెట్ పీకలు బీరు సీసాలు పగలగొడుతున్నారని స్వీపర్ ఆరోపణ**

మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 11 (సాక్ష్యం న్యూస్)
నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలోని బాధలాపురం గ్రామపంచాయతీలో గల ప్రాథమిక పాఠశాలలో సోమవారం



అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు 14 వాటర్ ట్యాప్ నల్లాలను దొంగలించారు. గతంలో పాఠశాల గేట్ల సైతం దొంగిలించారు ప్రాథమిక పాఠశాలలో సాయంత్రం 6 గంటల నుండి నైట్ 11 గంటల వరకు బీర్లు మద్యం సేవిస్తూ సిగరెట్లు తాగి పీకలు వేస్తున్నారని పాఠశాల టీచర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ విషయమై ఈరోజు గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేశానని తెలిపారు. చక్కటి విద్య అభ్యసించే పాఠశాలలో దరిద్రం తాండవిస్తుందని పాఠశాల ఉపాధ్యాయుడు అన్నారు. ఇదే విషయమై గతంలో గంజాయి కావాలంటే బాధలపురం వెళ్లాల్సిందే... అంటూ ఒక వార్త కూడా పేపర్లో ప్రచురితమైన సంగతి తెలిసిందే బాదలాపురం గ్రామం స్మశాన వాటిక పాఠశాలకు అందుబాటులో ఉండటం వలన చుట్టుపక్కల సుందర్ నగర్ తాళ్లగడ్డ బంగారిగడ్డ ప్రకాష్ నగర్ వడ్డెర గూడెం లాంటి ఏరియాల నుండి యువకులు వచ్చి అక్కడ దర్శనమిస్తున్నాయని పంచాయతీ కార్యదర్శి కూడా తెలిపారు. పంచాయతీ కార్యాలయం గోడలపై కూర్చొని కార్యాలయంలో ప్రవేశించి గ్రామాని కి సంబంధించినటువంటి మెటీరియల్ లు కూడా చోరీ చేస్తున్నారని అన్నారు. గ్రామ పంచాయతీ ద్వారా పలుమార్లు హెచ్చరించినా కూడా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. పక్క గ్రామమైన



మద్యం సేవిస్తూ.. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ వెక్లీ చేష్టలు చేస్తున్నరని మంచినీళ్ల కోసం స్కూల్ లోకి వచ్చి స్కూల్ బాత్రూంలో సిగరెట్ తాగి పీకలు వేస్తున్నారని స్కూల్ స్వీపర్ తెలిపారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా ఈరోజు గ్రామంలో మైక్ ద్వారా అనౌన్స్మెంట్ చేశామని ఎవరైనా తీసుకువెళ్తే మర్యాదగా తెచ్చి ఇ వాళ్ళని తెలిపామని లేని యెడల రేపు ఉదయం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో కూడా మద్యం బాటిల్ లు అవంతిపురం నుండి బాధలపురం గ్రామం మీదుగా వివిధ వ్యాపారాల నిమిత్తం ఉదయం 5 గంటల నుండి వెళ్లి నైట్ తిరిగి వస్తూ బాధలాపురం గ్రామం రోడ్డు వెంట మద్యం సేవిస్తూ వెకిలి చేష్టలకు పాల్పడుతున్నారని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఇకనైనా మిర్యాలగూడ రూరల్ పోలీసు వారు రాత్రివేళలో తెల్లవారుజామున గస్తీ నిర్వహించి ఇలాంటి వెక్లీ చెస్టకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వీరి ఆగడాలను అదుపు చేయవలసిన అవసరం ఎంతైనా ఉ ందని గ్రామస్తులు కోరుతున్నారు.

## త్వరలో జరగబోయే ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 11(సాక్ష్యం)
త్వరలో జరగబోయే ఎంపిటిసి, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమ



ర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 87-ఎంపిటిసి, 10- జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకో వాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉ ంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే ఎంపిటిసి, జెడ్పీటీసీ స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉ ంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందు పర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గద ర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకో వాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించ బడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశా లను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపిం చాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడి యో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉ పయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉ ంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎం పి డి ఓ లు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.

## మేడారం జాతరలో పటిష్ట భద్రత ఏర్పాటు

**ములుగు జిల్లా ఎస్పీ శబరీష్**

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 11(సాక్ష్యం)
ములుగు జిల్లాలో జరుగుతున్నటువంటి మినీ మేడారం జాతర సందర్భంగా పోలీసు

చేశారు. డ్రోన్ ల ద్వారా, అలాగే కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ట్రాఫిక్ ను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ఉంటారు.

జరిగింది. క్రైమ్ స్టాఫ్ గద్దెల వద్ద, జంపన్న వాగు పరిసర ప్రాంతాలలో అలాగే క్యూలైన్లలో మఫ్టీలలో తమ విధులు నిర్వహిస్తూ ఉంటారు




డిపార్ట్మెంట్ పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. ఆఫీసర్ నుంచి మొదలుకొని కిందిస్థాయి సిబ్బంది వరకు దాదాపు 1000 మందికి ఈ మినీ మేడారం లో బందోబస్తు వేయడం జరి గింది. ఇట్టి బందోబస్తు కోసం ఖమ్మం, మహ బూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం భూపాలపల్లి జిల్లాల నుంచి సిబ్బంది వచ్చారు. ఇట్టి బందోబస్తు లో ముఖ్యంగా నాలుగు అంశాలపై దృష్టి సారించారు. ట్రాఫిక్ కంట్రోల్ .ట్రాఫిక్ కంట్రోల్ లో భాగంగా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం డైవర్షన్ పాయింట్లు, పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేశారు. రోడ్లమీద పార్కింగ్ చేయకుండా ఎప్పటికప్పుడు సమీక్షించే విధంగా బైక్ పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు అనుకోని సందర్భంలో ఏదైనా వెహికల్ సమస్య వలన ఎక్కడైనా ట్రాఫిక్ జామ్ అయితే వెంటనే ట్రాఫిక్ జామ్ క్లియర్ చేయడానికి వీలుగా జెసిబిలను, టోయింగ్ వెహికల్స్ ను సిద్ధంగా ఉ ంచారు. క్రౌడ్ మేనేజ్మెంట్:- మేడారంకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశారు.
క్యూలైన్లలో మరియు గద్దెల వద్ద బందోబస్తు చేసే సిబ్బంది భక్తులతో సత్ప్రవర్తన కలిగి ఉండాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేయడం జరిగింది. క్రైమ్ కంట్రోల్ మేడారం కు వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా ఎటువంటి నేరాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం ఎటువంటి దొంగతనాలు జరగకుండా నిత్యం పహారకాస్తు ఉంటారు. అలాగే పాత నేరస్తుల వివరాలను ప్రతి ఒక్క క్రైమ్ సిబ్బందికి తెలి యపరచడం జరిగింది వారిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఎవరైనా అనుమానితులుగా వ్యవహరిస్తే వెంటనే అదుపులోకి తీసుకునే విధంగా దిశా నిర్దేశం చేయడం జరిగింది. అలాగే పాత నేరస్తులను గుర్తుపట్టే విధంగా ఇన్ఫార్మర్లను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. వివిఐపి సెక్యూరిటీ:- మినీ మేడారం జాతర సందర్భంగా వివిఐపీలు దర్శనానికి వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది.

## ప్రజాపాలనకు ప్రజలే సమాధానం చెబుతారు - మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

చిట్యాల ఫిబ్రవరి 11 (సాక్ష్యం)
అసంబద్ధ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు ప్రజలే సమాధానం చెప్తారని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అసంబద్ధ హామీలతో ప్రజలను నమ్మించి



అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు చేసిందేమీ లేదని విమర్శించారు. పథకాల పేరిట ఇన్నాళ్లు చేసిన హడావుడి స్థానిక సంస్థల ఎన్నికల కోసమేనని, పేదలకు రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించాలనే ఆలోచన కంటే, కోతలు పెట్టి పథకాలు అందకుండా చూడాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప, 14 నెలల పాలనలో మీరు చేసిందేముందనీ ప్రశ్నించారు. ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు, ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేసి, నిరుపేదలకు, రైతులకు బాసటగా నిలవాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందేనని కామారెడ్డి డిక్లరేషన్ కి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులు ఒప్పుకొని, ప్రజలకు క్షమాపణ చెప్పి కులగణన మళ్లీ చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయాలన్నారు. లేకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ జిల్లా నాయకులు కొలను వెంకటేష్ గౌడ్, పేరేపల్లి మాజీ సర్పంచ్ కార్మిక విభాగం మండల అధ్యక్షులు కొలను సతీష్ గౌడ్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు దేవి రెడ్డి సుధాకర్ రెడ్డి, నాయకులు మర్రి జలంధర్ రెడ్డి, కోయగురీ నరసింహ, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 11:
శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమర్పించారు. మహబూబ్ నగర్ పట్టణం లోని సింహగిరి లో కొలువైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి 38 వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా





హాజరై స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం అందించి ,వేద పండితుల చేత వేద ఆశీర్వాదం, తీర్థ ప్రసాదాలు, అందజేశారు . ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సింహగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ఈరోజు స్వామి వారి కళ్యాణం లో పాల్గొని స్వామివారి సేవలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను అని ఆయన చెప్పారు. భక్తులందరూ స్వామి వారిని సేవించి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి అనుగ్రహం పొందాలని ఆయన ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో దేవాలయం ఆవరణలో భక్తులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సుందరీకరణ కమిటీ అధ్యక్షులు పోల శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బెజ్జుగం రాఘవేంధర్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గోవింద్ యాదవ్ పోతన్ పల్లి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్‌కు 2 రోజులు సెలవు..

దేవరకద్ర సాక్ష్యం ఫిబ్రవరి 11
దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డులో రెండు రోజులపాటు లావాదేవీలు జరగవని మార్కెట్ యార్డ్ కార్యదర్శి మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈనెల 12, 13 తేదీలలో మన్యం కొండ జాతర సందర్భంగా మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. కావున ఈ విషయాన్ని రైతులతో పాటు ఖరీదారులు, కమిషన్, ఏజెంట్లు, దడవైలు, గుమాస్తాలు, హమాలీ చాట కూలీలు గమనించాలని మార్కెట్ కార్యదర్శి తెలిపారు.

## తమిళనాడు కేరళలల్లో పవన్ పర్యటన

### ఆలయ సందర్శనతో సనాతన ధర్మ పోరాటం
### పవన్ నిర్ణయంతో రాజకీయంగా సర్వత్రా ఆసక్తి

అమరావతి,ఫిబ్రవరి11(సాక్ష్యం): ఎపిలో రాజకీయపరిణామాలు వేగంగా చోటుచేసుకుంటున్నాయి. ప్రజారాజ్యం జనసేనగా రూపాంతరం చెందిందని నటుడు చిరంజీవి చెప్పడం ద్వారా ప్రత్యక్షంగా ఇక తనమద్దతు జనసేనకే అని చెప్పకనే చెప్పారు. అంటే తన అనుయాయులు అంతా పవన్ వెంట నడవాలని ఓ రకంగా ఆదేశించినట్లే. అయితే ప్రజారాజ్యాన్ని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే.. జనసేనను బిజెపిలో విలీనం చేస్తారా అని వైకాపా నేత అంబటి రాంబాబు సెటైర్లు విసిరారు. ఈ క్రమంలో కూటమి భాగస్వామిగా ఉన్న బిజెపి ఇప్పుడు దక్షిణాదిపై మరోమారు దృష్టి సారించంది. కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన నేత పవన్ కళ్యాణ్ బిజెపికి ఆశాకిరణంలా కనిపిస్తున్నారు. సనాతన ధర్మంపై ఇటీవల తిరుమల లడ్డూ సందర్భంగా గట్టిగా స్పందించిన పవన్, చిలుకూరు బాలాజీ ఆలయ పూజారి రంగరాజన్‌పైనా దాడిని తీవ్రంగా తప్పుపట్టారు. సనాతన ధర్మపరిరక్షకు సంబంధించి పవన్ మరోమారు ముందుకు కదల బోతున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ 'సనాతన ధర్మ పరిరక్షణ' పర్యటనకు ముహూర్తం ఖరారైంది. ఆయన ఈ నెల 12వ తేది నుంచి కేరళ, తమిళనాడులో సనాతన ధర్మ బాట పట్టనున్నారు. మాఘపౌర్ణమిని పురస్కరించుకుని ఆయన ఆలయాలబాట పట్టనున్నారని సమాచారం. చిరంజీవితో పోలిస్తే పవన్‌కు మాస్ పుల్లింగ్ ఎక్కువే. ఆ రెండు రాష్ట్రాల్లో నాలుగు రోజులు పాటు వివిధ దేవాలయాలను సందర్శిస్తారు. మొదట కేరళలోని అనంత పద్మనాభ స్వామి ఆలయానికి వెళ్తారు. అక్కడి నుంచి తమిళనాడు లోని మధుర మీనాక్షి, శ్రీపరుశరామస్వామి, అగస్త్య జీవ సమాధి, కుంభేశ్వర దేవాలయం, స్వామిమలైయ్, తిరుత్తె సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకుంటారు. ఈ ధర్మ ప్రచార యాత్రలో పవన్ ఎక్కువ శాతం తమిళనాడు పైన మాత్రమే దృష్టి సారించినట్టు కనిపిస్తోంది. ఆ రాష్ట్రంలోనూ పట్టు సాధించాలని సకల ప్రయత్నాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ కూటమిలో ఉన్న జనసేనను పావుగా రంగంలోకి దించుతోందా అన్న అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే, తమిళనాడులో వచ్చే ఏడాది ఎన్నికలు జరగాల్సి ఉంది. అక్కడ దశాబ్దాలుగా ప్రజల్లో పాతుకుపోయిన డిఎంకె, అన్నా డిఎంకె పార్టీలకు ఏ జాతీయ పార్టీ అడ్డుకట్ట వేయలేక పోతోంది. పూర్తిగా భాష, ప్రాంతీయతకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే తమిళ ప్రజలు ఇతర పార్టీల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. అయితే, వివిధ రాష్ట్రాల్లో రకరకాల ఎత్తుగడలతో అధికార పీఠాలపై దండయాత్ర సాగిస్తున్న బిజెపి తమిళనాడులోనూ పాగా వేయడానికి శాయశక్తులు ఒడ్డుతోంది. ప్రధానమంత్రి కూడా ఆ రాష్ట్రంలో పర్యటనలు జరపడం దీనికి ఒక నిదర్శనం. అక్కడ రానున్న ఎన్నికలలో ఎలాగైనా జండా పాతడానికి కమలదళం ఉవ్విళ్లూరుతోంది. అందులో పొరుగు రాష్ట్రమైన ఆంధ్రపదేశ్ లో తమతో కలిసి వచ్చే పార్టీలైన తెలుగుదేశం, జనసేనలను వాడుకోవడానికి భాజపా అధినాయకత్వం వ్యూహ రచన చేస్తోంది. అందులో భాగంగానే పవన్ కల్యాణ్ ద్వారా తమిళనాడు రాష్ట్రంలో ధర్మ ప్రచారానికి 'క్లాప్' కొట్టిందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ఈ తెర వెనుక రాజకీయ రహస్యం ఎలా ఉన్నా జనసేన క్యాడర్ మాత్రం పవన్ వెంట నడిచేందుకు సిద్దంగా ఉన్నారు. చిరంజీవి అభిమానులు కూడా ఇప్పుడు తోడు కానున్నారు. పాతతరం ప్రజారాజ్యం నేతలుకూడా జతకలిసే అవకాశాలు లేకపోలేదు. ఆంధ్రప్రదేశ్ లో గత ఏడాది శాసన సభ ఎన్నికలు పూర్తయ్యే వరకూ విప్లవ నేత 'చేగువేరా' భావాలను మాత్రమే అనుసరించిన పవన్, మంత్రి అయ్యాక ఒక్కసారిగా సనాతనధర్మాన్ని ఎత్తుకోవడమే భాజపాతో అంటకాగుతున్నారనడానికి నిదర్శనంగా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. పవన్ తమిళనాడులో సనాతన ధర్మంపై ఎలాంటి వ్యాఖ్యలు చేసినా చర్చలకు దారి తీసే అవకాశం ఉంది. గతంలో ఉదయనిధి మారన్, స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యల్ని పవన్ తీవ్రంగా ఖండించారు. నటుడు ప్రకాశ్ రాజ్‌కు కౌంటర్ ఇచ్చారు. ఇప్పుడు పవన్ ఆ రాష్ట్రంలోనే ఆలయాల సందర్శనకు వెళ్ళడం గమనార్హం. డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలకు పూర్తి భిన్నమైన సిద్దాంతాలతో ఉండే బీజేపీ తమిళులకు ఎలా దగ్గరవుతుందనేది ఆసక్తికరమైన అంశం. పవన్ కల్యాణ్ పర్యటన వల్ల వచ్చే లాభం బిజెపి ఖాతాలోకి ఎలాగూ వెళుతుంది. ఢిల్లీ విజయం తరవాత ఇప్పుడు బిజెపి దక్షిణాదిపై పూర్తిగా సారించే అవకాశాలను చేపట్టింది. ఇలా ఎక్కడ ఎప్పుడు ఎలా వెళ్లాలన్న వ్యూహంలో కమలదళ నాయకులు ఉన్నారు.

## వైకాపా హయాంలో భారీగా మద్యం అక్రమాలు

- విజిలెన్స్ విచారణలో అన్నీ బయటపడతాయి
- మద్యం డిపోలను తాకట్టుపెట్టి 25వేల కోట్లు అప్పు
- అందులో 12వేల కోట్లు చెల్లింపులు చేసాం
- మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చాం
- ధరల పెంపు స్వల్పంగానే చేపట్టాం
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి


అమరావతి,ఫిబ్రవరి11(సాక్ష్యం):
జగన్ ప్రభుత్వం మద్యం డిపోలను తాకట్టు పెట్టి తెచ్చిన అప్పుల్లో రూ.12వేల కోట్లు చెల్లింపులు చేశామని, మరో రూ.13వేల కోట్లు చెల్లించాల్సి ఉందని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. 'వైకాపా హయాంలో పెద్ద ఎత్తున మద్యం అక్రమాలు జరిగాయి. జగన్ ప్రభుత్వం చేసిన తప్పుల్ని ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ వస్తున్నాం.గతంలో నకిలీ బ్రాండ్లతో రాష్ట్రంలో మద్యం విక్రయాలు జరిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 150 కొత్త మద్యం బ్రాండ్లను విక్రయిస్తున్నాం అని అన్నారు. మద్యం నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడేది లేదు. అన్ని రకాల తనిఖీలు చేశాకే రాష్ట్రంలో మద్యం విక్రయాలు చేస్తున్నాం. ప్రస్తుతం ఏఈఆర్టీ ద్వారా బాటిల్‌కు రూ.10 పెంచాం. ఈ పెంపు ద్వారా ప్రభుత్వానికి రూ.100 కోట్ల నుంచి రూ.150కోట్ల వరకు ఆదాయం వస్తుంది. అదే సమయంలో రిటైలర్లకూ మార్జిన్ పెరుగుతుంది. త్వరలో నవోదయం కార్యక్రమం ద్వారా అక్రమ మద్యాన్ని అరికడతాం అని కొల్లు రవీంద్ర తెలిపారు. మద్యం ధరల పెంపుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. 2019 నుంచి 2024 వరకు.. ఈ మధ్య కాలంలో మద్యం విషయంలో వైఎస్ జగన్ ఏమీ చేశాడో అందరు చూశారని ఆయన గుర్తు చేశారు. తాము మద్యం పాలసీపై పారదర్శకంగా ముందుకు వెళు_న్నామన్నారు. మంగళవారం అమరావతిలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ధరలు పెంచడానికి అనేక రకాల మద్యాన్ని తీసుకు వచ్చారని చెప్పారు. గతంలో పనికి మాలిన చెత్త మద్యాన్ని విక్రయించారని ఆయన విమర్శించారు. తాము మాత్రం రిటైలర్ మార్జిన్ 15 శాతం ఉండాలని భావించామన్నారు. తాము ప్రతి బాటిల్‌పై రూ. 10 మాత్రమే పెంచామన్నారు. గత మద్యం అక్రమాలపై విచారణ జరుగుతోందని.. అవన్నీ బయటికి వస్తాయని భయపడుతున్నారని చెప్పారు.ఇక కల్లు గీత కులాలకు 10 శాతం మద్యం షాపులు కేటాయించామని వివరించారు. బీసీలకు అన్యాయం చేస్తున్నారని.. అందులోభాగంగా కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకోవాలని చూశారని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం150 కొత్త బ్రాండ్లు తెచ్చామన్నారు. ఏ మద్యం కావాలో వారే.. ఇండెంట్ పెట్టుకొంటారని వివరించారు. గతంలో మద్యం సిండికేట్ చేసి విక్రయాలు జరిపింది వైఎస్ జగనేనని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర గుర్తు చేశారు. డిస్టలరీలపై విజిలెన్స్ విచారణ జరుగుతుందన్నారు. బెల్ట్ షాపులనేవి లేవని చెప్పారు. ఓ వేళ బెల్ట్ షాపులు నిర్వహిస్తే మాత్రం కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ప్రభుత్వం మద్యం తాకట్టు పెట్టి రూ. 25 వేల కోట్లు అప్పు తెచ్చారని.. అందుకు సంబంధించిన ఇంకా రూ.13 వేల కోట్లు అప్పు చెల్లించాల్సి ఉందన్నారు.

# రాష్ట్ర పర్యాటక రంగానికి మహర్దశ

- త్వరలోనే రాష్ట్రంలో పట్టాలెక్కనున్న మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు
- కేంద్ర పర్యాటక శాఖకు సమర్పించిన వివిధ ప్రాజెక్టుల డీపీఆర్ లను త్వరితగతిన ఆమోదించాలన్న మంత్రి కందుల దుర్గేష్ అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్
- కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట
- కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రసాద్, స్వదేశీ దర్శన్ 2.0, శాస్కి స్కీమ్ ల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతుందని మంత్రి దుర్గేష్ వెల్లడి
- త్వరలోనే నాగార్జున సాగర్, అహోబిలం, సూర్యలంకలో అభివృద్ధి పనులు షురూ
- అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులతో స్థానిక ప్రాంతాలు కొత్త రూపు సంతరించుకుంటాయన్న మంత్రి దుర్గేష్

**రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం కేంద్రం అందిస్తున్న సాయం పట్ల కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్**

అమరావతి:
రాష్ట్ర పర్యాకాభివృద్ధి కోసం కేంద్ర పర్యాటక శాఖకు సమర్పించిన వివిధ ప్రాజెక్టుల డీపీఆర్ లను త్వరితగతిన ఆమోదించాలన్న మంత్రి కందుల దుర్గేష్ అభ్యర్థనకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలోని తన పేషీలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం శాఖ ఎండీ ఆమ్రపాలి కాట వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. స్వదేశీ దర్శన్ క్రింద అభివృద్ధి చేయదలచిన నాగార్జున సాగర్, అహోబిలం, సూర్యలంక ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్ లను త్వరితగతిన ఆమోదించమన్న మంత్రి దుర్గేష్ అభ్యర్థనకు



కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించి మరో వారం పది రోజుల్లో సంబంధిత ప్రక్రియ చేపడతామన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తరపున వివిధ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినందుకు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖకు మంత్రి కందుల దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు. పర్యాటక మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని కేంద్రమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రసాద్, స్వదేశీ దర్శన్ 2.0, శాస్కి స్కీమ్ ల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతుందని మంత్రి కందుల దుర్గేష్ కేంద్రమంత్రికి వెల్లడించారు. ప్రధానంగా విశాఖపట్టణం జిల్లా సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు 60 శాతం పూర్తయ్యాయని, కాకినాడ జిల్లా అన్నవరం దేవాలయ అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా కొన్నాళ్లు పనులు నిలిచిపోనున్నాయని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వివరించారు. స్వదేశ్ దర్శన్ 2.0 క్రింద బొర్రా గుహలు- లంబసింగి ప్రాజెక్టులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికే బిడ్ వేశామన్నారు. శాస్కి స్కీమ్ క్రింద చేపడుతోన్న గండికోట ఫోర్ట్ కు సంబంధించిన టెండర్లు ఇప్పటికే స్వీకరించామన్నారు. పర్యాటకులకు సాహసోపేతమైన అనుభవాలను కల్పించేందుకు సర్వత్రా సిద్ధమవుతోందన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి పంపించిన వివిధ పర్యాటక ప్రాజెక్టులకు ఆమోదం కోరిన మంత్రి దుర్గేష్**

ప్రసాద్ స్కీం క్రింద సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని తెలుపుతూ ఇప్పటికే మంజూరైన రూ. 54.04 కోట్ల నిధుల్లో తొలి విడతగా రూ.13.69 కోట్లు వినియోగించామని, మిగిలిన 2,3వ విడత నిధులు త్వరతగతిన మంజూరు చేస్తే మరో 5 నెలల్లో పనులు పూర్తవుతాయని కేంద్ర మంత్రికి మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. గతేడాది 19 సెప్టెంబర్ న నెల్లూరు జిల్లాలోని వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి సంబంధించిన ప్రతిపాదనలు పంపించామని వాటిని కూడా పరిశీలించి ఆమోదించాలని మంత్రి దుర్గేష్ కోరారు. అదే విధంగా మంగళగిరి, అరసవెల్లి దేవాలయాల ప్రతిపాదలను కూడా వీలైనంత త్వరగా ఆమోదిస్తే రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి పరుగులు పెట్టిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర టూరిజం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అమలు చేస్తున్నామని, రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందితే పర్యాటక ప్రాంతాలు నూతన శోభను సంతరించుకొంటాయన్నారు. తద్వారా పర్యాటకుడికి ఆహ్లాదం, యువతకు ఉపాధి, ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతాయని ఈ సందర్భంగా టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట అన్నారు.

అఖండ గోదావరి ప్రాజెక్టు అభివృద్ధి ప్రక్రియ ప్రస్తుతం టెండర్ దశలో ఉందని త్వరలోనే పట్టాలెక్కుతుందని వెల్లడించారు. అందులో భాగంగా పుష్కర్ ఘాట్, హేవలాక్ వంతెనల ఆధునికీకరణ చేపట్టనున్నామన్నారు.

# ఎపి ప్రయోజనాలు తాకట్టు పెడుతున్న టిడిపి

- పోలవరం, విశాఖ స్టీల్ తదితర అంశాలపై స్పష్టత ఏదీ
- కలసి ఎపి కోసం పోరాడకుండా మోకాడ్డం ఏమిటి
- పార్మలెటులో కేంద్రాన్ని నిలదీయకుండా చేస్తున్నారు
- తమిళనాడు, కర్నాటక తరహాలో కలిసి పోరాడుదాం
- టిడిపి తీరుపై మండిపడ్డ వైకాపా ఎంపిలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(సాక్ష్యం):
పోలవరం ఏపీకి జీవనాడి అని,పోలవరం ఎత్తు తగ్గించడం వల్ల స్టోరేజ్ కెపాసిటీ తగ్గిపోతుంది వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఎంపీలు మిథున్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డి, పిల్లి సుభాష్‌చంద్రబోస్, గురు మూర్తి, గొల్ల బాబూరావు, మేడ రఘునాథ్‌రెడ్డితో కలిసి వైవీ సుబ్బారెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడారు. '150 టీఎంసీల సామర్థ్యం 115 టీఎంసీలకు పడిపోతుంది.ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంపైన దృష్టికి తీసుకెళ్లి పోరాటం చేస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదు.ఉద్యోగస్తులందరికీ వెంటనే జీతాలు చెల్లించాలి. స్టీల్ ప్లాంట్‌కు ఎ÷‌-లాంటుకు అవసరమైన గనులు కేటాయించాలి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలపై టీడీపీ ఎంపీలు మాట్లాడాలి. వ్యక్తిగతంగా మా పైన, మా పార్టీ అధ్యక్షుడిపైన మాట్లాడడం మానుకోవాలని సూచించారు. మిర్చి రైతులకు మద్దతు ధర లేకుండా పోయింది. మిర్చి రైతులు నానా కష్టాలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వడం లేదు. వైఎస్ జగన్ హయాంలో మేము మార్కెట్ జోక్యం ద్వారా రైతులను ఆదుకున్నాం అని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. పోలవరం ఎత్తు తగ్గిస్తే బనకచర్లకు నీళ్లు సాధ్యం కాదని మిథున్‌రెడ్డి అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ. 60 వేల కోట్ల ఖర్చు అవుతుందని, కానీ కేవలం రూ. 30,000 కోట్లతో ముగించాలని చూస్తున్నారని ఆరోపించారు. ఏపీ విభజన చట్టం ప్రకారం పోలవరం 45 మీటర్ల ఎత్తు ఉండాలన్నారు. రాష్ట్రం నష్టపోతుంటే, టీడీపీ ఎంపీలు చూస్తూ కూర్చుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో మెడికల్ సీట్లను సరెండర్ చేసేలా చంద్రబాబు ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. వ్యక్తిగత ఆరోపణలకు పార్లమెంటును వేదికగా మార్చుకోవద్దని హితవు పలికారు. మద్యం విషయంలో తనపై సీఎం రమేష్ చేసిన ఆరోపణల్లో నిజం లేదని వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి మంగళవారం



లోక్‌సభలో అన్నారు. సీఎం రమేష్‌కు కాంట్రాక్టులు కావాలంటే చంద్రబాబు దగ్గరికి వెళ్లి మాట్లాడుకోవాలని చురకంటించారు. మార్గదర్శి కుంభకోణాన్ని బయటపెట్టినందుకే తమపై సీఎం రమేష్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మార్గదర్శి కుంభకోణం అతిపెద్ద స్కామ్ అని, ఈ స్కామ్‌పై విచారణ జరగాల్సిందేనని మిథున్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఏపీపై కేంద్రం చిన్నచూపు చూస్తోందని మరో పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. బీహార్‌కు ఇచ్చిన ప్రాధాన్యత ఏపీక ఇవ్వడం లేదని, టీడీపీ ఎంపీలు రాజకీయ ద్వేషంతో చేసే వ్యక్తిగత విమర్శల వల్ల ఉపయోగం లేదని గుర్తించాలన్నారు. పార్లమెంటును రాష్ట్ర ప్రయోజనాల కాపాడేందుకు సద్వినియోగం చేసుకోవాలని, కానీ టీడీపీ ఎంపీలు పార్లమెంటును దుర్వినియోగం చేస్తున్నారరని అన్నారు. మేము మాట్లాడుతుంటే అడ్డుకోవడం మంచి సంప్రదాయం కాదు పోలవరం ఎత్తు తగ్గింపు రైల్వే జోను ఇతర అంశాలపై ఐక్యంగా పోరాడుదాం అన్నారు. ఏపీలో వ్యవసాయం సంక్షోభంలో పడింది. రైతులను ఆదుకోవాలని మేము అడుగుతుంటే టీడీపీ వారు సభలో అడ్డుకుంటున్నారు. రైతులను గతంలో వైఎస్ జగన్ ప్రభుత్వం ఆదుకుంది. ఏపీకి ప్రత్యేక హోదాపై చంద్రబాబు రాజీ పడ్డారని వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. విభజన సమయంలో ఏపీకి ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయించడం చంద్రబాబు రాజీ పడ్డారని ఆరోపించారు. 25 వేలకోట్ల అప్పు కోసం ప్రత్యేక హోదాను వదిలేశారని అన్నారు. పోలవరం ఎత్తును కుదిస్తే రాష్ట్ర ప్రభుత్వం దానికి అంగీకరించింది. రూ. 57 వేలకోట్లకు గాను 30 వేలకోట్ల రూపాయలకు పోలవరాన్ని పరిమితం చేశారు.27 వేల కోట్ల గ్రాంట్ వదిలేశారు ఫలితంగా అమరావతికి 15000 కోట్ల అప్పు సాధించారని అన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్ కోసం జిందాల్‌ను తీసుకొస్తే చంద్రబాబు తప్పుడు కేసులు పెట్టించారు. దాని ఫలితంగా ఆయన మహారాష్ట్రకు వెళ్లిపోయి మూడు వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారని అన్నారు.చంద్రబాబు చర్యల వల్ల యువత రైతులు నష్టపోయారు. 9 నెలల్లో లక్ష కోట్లకు పైగా అప్పులు చేశారు ఏ వ్యక్తిగత అవసరాల కోసం చంద్రబాబు రాజీపడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం శిఖండి రాజకీయాలను మానుకో వాలని గురుమూర్తి అన్నారు. తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో నాపై దాడికి పాల్పడ్డారు. ప్రజాస్వామ్యాన్ని నడిరోడ్డులో ఖూనీ చేశారూ ఒక్కరే సభ్యులు ఉన్న టీడీపీ అప్రజాస్వామికంగా వ్యవహరించింది . పార్లమెంట్‌లో రాష్ట్రం పరువు తీయొద్దు శిఖండి తరహా రాజకీయాలకు పాల్పడవద్దన్నారు. సంపద సృష్టిస్తానని హామీ ఇచ్చి అప్పులు చేస్తున్నారని గొల్లబాబూరావు అన్నారు. సూపర్ సిక్స్ పేరుతో జనం చెవులలో ఊదరగొట్టారు. ఒక్క హామీ కూడా అమలు చేయక ప్రజలను మోసం చేస్తున్నారు. చంద్రబాబు వల్ల మోసపోయామని జనం అంటున్నారు. వైఎస్ జగన్ మాటిస్తే వెనక్కి పోరు. రాష్ట్ర ప్రయోజనాలపై మేము టీడీపీతో కలిసి వస్తాం. తమిళనాడు కర్ణాటక ఎంపీల తరహాలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని అన్నారు. ఏపీకి న్యాయం జరగాలనే మా పోరాటం అని మేడ రఘునాథ్‌రెడ్డి అన్నారు. తిరుపతి ఐఐటీకి అదనపు నిధులు కావాలి. తిరుపతిని నూతన రైల్వే డివిజన్ చేయాలని సభలో కోరారు. పార్లమెంటులో ఏపీ పరువు తీయొద్దు. సాధ్యమైనంత ఎక్కువగా ఏపీకి నిధులు వెళ్లేలా మేమే చొరవ తీసుకుంటున్నాం. వ్యక్తిగత విమర్శలుమాని, రాష్ట్ర అభివృద్ధి కోసం టీడీపీ ఎంపీలు పనిచేయాల న్నారు.

## అసెంబ్లీకి రావాలంటే జంకుతున్న జగన్

అమరావతి,ఫిబ్రవరి11(సాక్ష్యం):
వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఏపీ అసెంబ్లీ అంటే భయమని అసెంబ్లీ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రతిపక్ష నాయకుడు హోదా ఇస్తేనే వస్తానని జగన్ అంటున్నారన్నారు. మంగళవారం జీవీ ఆంజనేయులు మీడియాతో మాట్లాడారు. 22, 23 తేదీల్లో ఈ నెలలో శాసన సభ్యులకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 22వ తేదీన ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్, 23వ తేదీన మాజీ ఉపరాష్ట్రపతి ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని చెప్పారు. ఎమ్మెల్యేలకు ఓరియంటేషన్ ఏర్పాటు చేసినందుకు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, సీఎం చంద్రబాబులకు దన్యవాదాలు తెలిపారు. అటెండెన్స్ విషయంలో విప్‌లు పూర్తి స్థాయి శ్రద్ధ పెట్టాలని నిర్ణయించామన్నారు. ప్రతిపక్ష నాయకుడు ప్రతిపక్షంలోకి రాలేకపోయారని చెప్పారు. అసెంబ్లీకి కూడా జగన్ రాలేదని చెప్పారు. అందుకే ప్రతిపక్ష, అధికార పార్టీ బాధ్యతలు రెండు విజయవంతంగా తామే నిర్వహిస్తామన్నారు. ఇంటిదగ్గర ఉండే ప్రశ్నలు వేస్తానని జగన్ అంటున్నారని...ఇలాంటి విధానం గతంలో ఎన్నడూ లేదని చెప్పారు. సభకు వస్తే సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రతిపక్ష నాయకుడికి ఇంగితం లేదని విమర్శించారు. గతంలో జగన్ టీడీపీ నుంచి ఒకరిద్దరిని వైసీపీలోకి తీసుకుంటే ప్రతిపక్ష హోదా పోతుందని అనలేదా అని నిలదీశారు. ఆయనకు ప్రజలే బుద్ధి చెప్పారని. సభకు రాని జగన్‌కు ప్రజలపై బాధ్యత లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు తమ ప్రశ్నలు 14వ తేదీలోగా పంపాలని కోరారు. శాసనసభకు రాకుండా ప్రజల సొమ్మును జీతాలుగా ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. జగన్, వైసీపీ నేతలకు ఆత్మాభిమానం లేదని విమర్శించారు. గౌరవ సభ మరింత గౌరవం పెంచేలా సభను నడిపిస్తామని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు.

## ఏపీ లిక్కర్ స్కాం 20 వేల కోట్లు

- పార్లమెంటులో వైకాపా అవినతిని ప్రస్తావించాం
- సిబిఐ విచారణకు డిమాండ్ చేశాం
- టీడీపీ ఎంపీ సానా సతీష్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(సాక్ష్యం): ఢిల్లీ లిక్కర్ స్కాం 2 వేల కోట్లు అయితే ఏపీ లిక్కర్ స్కాం 20 వేల కోట్లు అని టీడీపీ ఎంపీ సానా సతీష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని కోరినట్లు తెలిపారు. విచారణలో అన్ని తేలుతాయని అన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డి అక్రమాలపై పార్లమెంట్‌లో ప్రస్తావించినట్లు టీడీపీ ఎంపీ సానా సతీష్ తెలిపారు. వారు చేసిన అటవీ భూముల అక్రమాలు, అక్రమ మైనింగ్, లిక్కర్ స్కాంకు సంబంధించిన అంశాలను పార్లమెంట్‌లో చెప్పానన్నారు. స్టీల్ ఎ÷-లాంట్ అంశంపై ఏనాడు వైసీపీ నేతలు మాట్లాడలేదని, 7 నెలల్లో రాష్టానికి ఎన్నో నిధులు తీసుకొచ్చామని, స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేటీకరణ జరగడం లేదని స్టీల్ కేంద్ర మంత్రి స్పష్టం చేశారన్నారు. ఈ క్రమంలోనే పోలవరంపై వైసీపీకి ఎంత చిత్తశుద్ధి ఉందో ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం పోలవరం మొదటి ఫేస్‌లో 41 మీటర్లు నిర్మాణం చేస్తున్నట్లు పేర్కొన్నారు.వైసీపీ నేతలు కేసులు నుంచి తప్పించుకోవడం కోసం ఇవ్వన్నీ మాట్లాడుతున్నారని, వైసీపీ ఎంపీలు తమ వెంట నడవాల్సిన అవసరం లేదని సూచించారు. మిథున్ రెడ్డి, ఇతరులు నేరం రుజువైతే శిక్ష అనుభవించాల్సిందేనని, రాజకీయ కక్ష సాధింపుకు దిగితే ఇప్పటికే అరెస్టు అయ్యేవారని చెప్పుకొచ్చారు.

## రాష్ట్రంలో మహిళలకు భయం తప్ప భరోసా లేదు

### వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి శ్యామల

గుంటూరు,ఫిబ్రవరి11(సాక్ష్యం): రాష్ట్రంలో మహిళలకు భయం తప్ప భరోసా లేదని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి శ్యామల అన్నారు. మంగళవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. 'వైఎస్ జగన్ ప్రభుత్వంలో అన్నా అని పిలిస్తే ఆదుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు అన్నా అని కేకలు పెట్టినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. తిరుపతిలో లక్ష్మి అనే మహిళకు తీరని అన్యాయం జరిగింది. జనసేన నేత కిరణ్ రాయల్‌ను నమ్మి డబ్బులు ఇస్తే చివరికి ఆమెనే అరెస్టు చేయించారు. అన్యాయానికి గురయ్యాయని లక్ష్మి గోడు వెల్లబోసుకున్నా పట్టించుకోవడం లేదు. చివరికి పోలీసులకు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదు.ఏపీలో మహిళలు భయంభయంగా బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ అన్యాయాలపై కూటమి నేతలు ఎందుకు మాట్లాడటం లేదు? ఆడపిల్లకు అన్యాయం చేస్తే అదే చివరి రోజు అని చంద్రబాబు చిలుక పలుకులు పలికారు. తొక్కి పట్టి నార తీస్తాం అని చెప్పిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఏం చేస్తున్నారు? వైఎస్ జగన్ హయాంలో ఆడపిల్లల జోలికి రావాలంటే భయపడేవారు. ఈరోజు నేరస్తులు కాలర్ ఎగరేసుకుని తిరుగుతున్నారు. లక్ష్మిని జైపూర్ పోలీసులు వచ్చి అరెస్టు చేస్తారని మూడు రోజుల ముందే కిరణ్‌రాయల్ ఎలా చెప్పాడు? అసలు ఆ పోలీసులను పిలిపించింది ఎవరు? బాధితులనే అరెస్టు చేయడం ఒక్క ఏపీలోనే జరుగుతోంది. ప్రశ్నించే గొంతులను నులిమేయటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. అణచి వేయాలని చూస్తే అంతకుఅంతగా ఎదుగుతారని గుర్తుంచుకోండి.పవన్ కళ్యాణ్ సిద్ధాంతం ప్రకారం..కిరణ్ రాయల్‌ను తొక్కిపట్టి నార ఎందుకు తీయలేదు? అదేమంటే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలం గడుపుతున్నారు. ప్రజలకు పోలీసులు ఏమాత్రం రక్షణ కల్పించలేక పోతున్నారు. ఆడపిల్లల కన్నీటి చుక్కలకు కూటమి ప్రభుత్వమే సమాధానం చెప్పాలి.సినిమా ఫంక్షన్‌లలో కొందరు అనవసర వాగుడు వాగుతున్నారు. వారి వలన సినిమా చచ్చిపోతుంది. సినిమా బతకాలి,దాని ద్వారా వందల కుటుంబాలు బతుకుతున్నాయి.నేను చాలా ఈవెంట్లకు హోస్ట్ చేశాను. కానీ ఎప్పుడూ 23 అనే మాట మాట్లాడలేదు'అని శ్యామల గుర్తుచేశారు.

## జగన్ లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలి

### లోక్‌సభలో ఎంపి సిఎం రమేశ్ ప్రస్తావన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(సాక్ష్యం): వైకాపా హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలని అనకాపల్లి భాజపా ఎంపీ సీఎం రమేశ్ డిమాండ్ చేశారు. మద్యం అంశంపై లోక్‌సభ జీరో అవర్‌లో సీఎం రమేశ్ ప్రస్తావించారు. వైకాపా హయాంలో దిల్లీని మించిన లిక్కర్ స్కామ్ జరిగిందని ఆరోపించారు. దిల్లీ లిక్కర్ స్కామ్‌తో పోలిస్తే జగన్ స్కామ్ పదిరెట్లు పెద్దదన్నారు. '201924 మధ్య ఏపీలో మద్యం విధానం మార్చారు. మద్యాన్ని ప్రైవేటు షాపుల నుంచి ప్రభుత్వ దుకాణాలకు అప్పగించారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్లకు పైగా మద్యం అమ్మకాలు జరిగాయి. ఐదేళ్ల పాటు మద్యం లావా దేవీలు నగదుతోనే జరిగాయి. మద్యం షాపుల సిబ్బందినీ ఒప్పంద పద్ధతిలోనే నియమించారు. రూ.2,500 కోట్ల దిల్లీ లిక్కర్ స్కామ్ కంటే ఏపీలో పదిరెట్లు పెద్ద స్కామ్ జరిగింది' అని సీఎం రమేశ్ ఆరోపించారు.

## సుప్రీం వ్యాఖ్యలు వైసీపీకి చెంపపెట్టు : ప్రతిపాటి పుల్లారావు

అమరావతి, ఫిబ్రవరి11(సాక్ష్యం): నేరచరిత్ర ఉన్న నాయకులు ఎప్పుడు మంచి పాలన అందించలేరని, నేరమయ రాజకీయాలపై దేశ అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యలు వైసీపీకి చెంపపెట్టు అని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. హత్యా రాజకీయాల పునాదులపై వైసీపీని జగన్ నిర్మించారని ఆరోపించారు. అవినీతి, విద్వేషమనే కవచాలతో వైసీపీని కాపాడుకుంటున్నారని చెప్పారు. క్రిమినల్ కేసులున్న వారు పాలకులయితే జరిగే నష్ట ప్రభావం రాష్ట్రం గత ఐదేళ్లు చవిచూసిందని అన్నారు. హత్యలు చేసి దర్జాగా పాలన సాగించి, తమ తప్పులు కప్పిపుచ్చుకునేందుకు నిస్సిగ్గుగా ఎదుటివారిపై బురదజల్లారని మండిపడ్డారు. అబద్ధాలు, మోసాలతో ప్రజల్ని వంచించి రాష్ట్రాన్ని దోచేసి అప్పుల కుప్పగా మార్చారని ధ్వజమెత్తారు. సమాజంలో ఉండటానికే పనికిరాని వారిని అందలం ఎక్కిస్తే ఎలాంటి పరిణామాలు ఎదుర్కొవలసి వస్తుందో ఇప్పటికైనా ప్రజలు గ్రహించాలని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.



# నేడు ఇంగ్లాండ్‌తో మూడో వన్డే

## ప్రయోగాలు చేయనున్న టీమ్ ఇండియా

- తుది జట్టులో 3 మార్పులు చేసే అవకాశం
- రాహుల్ ప్లేస్‌లో పంత్ ఆడే చాన్స్
- క్లీన్‌స్వీప్‌పై టీమ్‌ఇండియా గురి!



**2025 ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భారత క్రికెట్ జట్టు అద్భుత విజయాలు సాధిస్తోంది. కటక్‌లోని బారాబతి స్టేడియంలో జరిగిన రెండో వన్డేలో ఇంగ్లాండ్‌పై భారత్ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. సిరీస్‌లో చివరి, మూడో మ్యాచ్ నేడు అహ్మదాబాద్‌లో జరగనుంది. అయితే ఇప్పటికే 2-0 లీడ్‌తో సిరీస్ గెలవడంతో, టీమ్ ఇండియా మ్యాచ్‌లో కొన్ని ప్రయోగాలు చేయవచ్చు. ముఖ్యంగా తుది జట్టులో 3 మార్పులు చేసే అవకాశం ఉంది.**

ఇంగ్లాండ్‌పై వరుసగా 249, 305 పరుగుల లక్ష్యాలను భారత్ సులువుగానే ఛేదించింది. కొన్ని తడబాట్లు ఎదురైనా బలమైన బ్యాటింగ్ లైనప్ చివరికి పని పూర్తి చేసింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19న ప్రారంభం కానుంది. దీంతో భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో భాగమైన ఆటగాళ్లను టెస్ట్ చేయడానికి చివరి వన్డేని ఉపయోగించుకోవచ్చు. అటాకింగ్ బ్యాటింగ్, అద్భుతమైన వికెట్ కీపింగ్ స్కిల్స్ ఉన్నా సరే రెండు వన్డేలలో రిషబ్ పంత్‌కి అవకాశం లభించలేదు. రెండు మ్యాచుల్లో వికెట్ కీపర్- బ్యాటర్ కేఎల్ రాహుల్‌కి ఛాన్స్ ఇచ్చారు. అయితే ఈ సిరీస్‌లో రాహుల్ పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. పంత్ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో భాగంగా ఉన్నాడు. పెద్ద టోర్నమెంట్‌కు ముందు అతనికి అంతర్జాతీ మ్యాచ్ అవకాశం ఇవ్వాలని భారత్ భావించవచ్చు. దీంతో చివరి వన్డేలో రాహుల్ ప్లేస్‌లో పంత్ ఆడే అవకాశం ఉంది. ఫియర్‌లెస్ స్ట్రోక్ ప్లే, ప్రపంచ స్థాయి బౌలర్లను ఎదుర్కోగల సామర్థ్యం పంత్ సొంతం. అతడు ఒక మ్యాచ్-విన్నర్. కానీ ఛాంపియన్స్ ట్రోఫీలో సీనియారిటీకి ప్రాధాన్యం ఇస్తే, ట్రోఫీలో రాహుల్ ఆడుతాడు. అతనికి బ్యాకప్‌గా పంత్ వెళ్లే అవకాశం ఉంది.

మ్యాచ్ పరిస్థితులు లేదా రాహుల్ గాయపడితే పంత్ బరిలో దిగవచ్చు. భారత లెఫ్ట్ ఆర్మ్ రిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఈ సిరీస్‌లో మొదటి వన్డే ఆడాడు. కానీ రెండో వన్డేలో వరుణ్ చక్రవర్తికి అవకాశం ఇచ్చారు. కుల్దీప్ గాయం కారణంగా చాలా కాలం క్రికెట్‌కి దూరంగా ఉన్నాడు. గత సంవత్సరం స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ చేయించుకున్నాడు. కోలుకున్న తర్వాత మొదటి వన్డేలో అవకాశం లభించింది. కానీ ఆ మ్యాచ్‌లో పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే కుల్దీప్ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో భాగమైనందున, టోర్నమెంట్‌కు ముందు అతనికి మరొక అవకాశం ఇవ్వవచ్చు. ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో లేనప్పటికీ, మొదటి రెండు వన్డేలలో అర్ష్‌దీప్ సింగ్ కంటే హర్షిత్ రాణాకు ప్రాధాన్యత లభించింది. ఏదేమైనా భారత్‌కి వన్డేల్లో అర్ష్‌దీప్ సింగ్ కీలకమైన బౌలర్. టీ20లలో తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. బంతిని స్వింగ్ చేయగలడు, డెత్ ఓవర్లలో పరుగులు కట్టడి చేయగలడు. అతని వేరియేషన్లు బ్యాటర్లకు సవాలు విసురుతాయి. అతనికి ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధం కావడానికి చివరి వన్డేలో ఛాన్స్ ఇవ్వవచ్చు. మొదటి వన్డేలో ఆడిన స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ కూడా ఈ మూడో వన్డేలో ఆడొచ్చు. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఆడిన అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా స్థానాల్లో కుల్దీప్ యాదవ్, సుందర్‌ను తీసుకునే అవకాశం ఉంది. యశస్వి జైశ్వాల్ మళ్లీ బెంచ్ కే పరిమితం అవ్వొచ్చని సమాచారం. కటక్ వన్డేతో స్టార్ బ్యాటర్, కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావడం భారత్‌కు కలిసొచ్చే అంశం. 90 బంతుల్లోనే రోహిత్ 119 పరుగుల చేశాడు. మరో 13 పరుగులు చేస్తే వన్డేల్లో అత్యంత వేగంగా 11 వేల పరుగులు చేసిన రెండో ఆటగాడిగా రోహిత్ శర్మ రికార్డు సృష్టిస్తాడు. సచిన్, రికీ పాంటింగ్, సౌరభ్ గంగూలీ, జాక్వెస్ కలిస్ వంటి దిగ్గజాల కంటే వేగంగా 11 వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా హిట్‌మ్యాన్ నిలుస్తాడు. ఈ అరుదైన జాబితాలో విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో ఉన్నాడు. కోహ్లీ 222 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఫీట్ సాధించాడు. ఇప్పటివరకు రోహిత్ 259 ఇన్నింగ్స్‌ల్లో 10 వేల 987 పరుగులు చేశాడు. గత కొంతకాలంగా పేలవమైన ఫామ్‌తో సతమతమౌతున్న విరాట్ కోహ్లీ కూడా అహ్మదాబాద్ వన్డేతో ఫామ్ అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. వన్డేల్లో 14 వేల పరుగుల మైలురాయికి కోహ్లీ 89 పరుగుల దూరంలో ఉన్నాడు. మరోవైపు చివరి మ్యాచ్‌లోనైనా నెగ్గి ఛాంపియన్స్ ట్రోఫీకి ఆత్మవిశ్వాసం కూడగట్టుకోవాలని ఇంగ్లాండ్ జట్టు భావిస్తోంది. నరేంద్రమోదీ స్టేడియంలో భారత్ చివరి వన్డే మ్యాచ్ 2023 నవంబర్ 19న ఆడింది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలై మూడోసారి విశ్వవిజేతగా నిలిచే అవకాశాన్ని చేజార్చుకుంది. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటన్నరకు మ్యాచ్ ఆరంభం కానుంది.

**తుది జట్టు (అంచనా):**
రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్య, రిషభ్ పంత్ (వికెట్‌కీపర్), హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి.

## కేఎల్ రాహుల్‌ను ఆరో నెంబర్లో ఆడించడం ఏంటి?

**టీమిండియాది మైండ్ లెస్ స్ట్రాటజీ**
**భారత మాజీ క్రికెటర్ దొడ్డ గణేశ్ విమర్శలు**

ఇంగ్లాండ్ తో జరిగిన టీ20 సిరీస్ గెలుచుకున్న భారత్, వన్డే సిరీస్ ను కూడా తన ఖాతాలో వేసుకున్న సంగతి తెలిసిందే. కటక్ లోని బారబతి స్టేడియంలో జరిగిన రెండో వన్డేలో నాలుగు వికెట్లతో గెలిచి మూడు వన్డేల సిరీస్ ను 2-0తో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే గెలుపొందింది. ఈ మ్యాచ్ లో రోహిత్ శర్మ 119 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ తో సత్తా చాటాడు. చాలాకాలం తర్వాత తను వన్డేలో సెంచరీ చేసి, ఈ ఫార్మాట్లో 32వ శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. అయితే ఈ సిరీస్ లో భారత మేనేజ్మెంట్ పాటిస్తున్న ఒక స్ట్రాటజీపై మాత్రం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా టాప్ ఆర్డర్ బ్యాటరైన కేఎల్ రాహుల్ ను ఆరో నెంబర్లో ఆడించడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. తాజాగా ఈ జాబితాలోకి భారత మాజీ క్రికెటర్ దొడ్డ గణేశ్ చేరాడు. తన రాష్ట్రం కర్ణాటకకే చెందిన రాహుల్ ను నెం.5లో ఆడించకుండా వెనకాల ఎందుకు ఆడిస్తున్నాడని టీమ్ మేనేజ్మెంట్ ను ప్రశ్నిస్తున్నాడు. వన్డే సిరీస్ తొలి రెండు మ్యాచ్ ల్లో ఐదో నెంబర్ స్థానంలో అక్షర్ పటేల్ బ్యాటింగ్ కు వచ్చాడు. అతను స్పిన్ ఆల్ రౌండర్. అయితే స్పెషలిస్టు బ్యాటర్ ఉండగా, అక్షర్ ను ఎందుకు పంపించారని గణేశ్ ప్రశ్నిస్తున్నాడు. మిడిల్ ఓవర్లలో లెఫ్ట్ అండ్ రైట్ కాంబినేషన్ కోసం ఇలా స్పెషలిస్టు బ్యాటర్ ను నెం.6లో అది కూడా స్పిన్ ఆల్ రౌండర్ వెనకాల ఆడించడం ఏంటని ఫైరయ్యాడు. క్లిష్టమైన పిచ్ లో మూడు వికెట్లు త్వరగా పడిన స్థితిలో రాహుల్ మాదిరిగా అక్షర్ ఇన్నింగ్స్ నిర్మించగలడా..? అని ప్రశ్నించాడు. జట్టు ప్రయోజనాల కోసం స్పెషలిస్టు వికెట్ కీపర్ కాకపోయినప్పటికీ, కీపింగ్ చేస్తున్న రాహుల్ ను ఇలా బ్యాటింగ్ ఆర్డర్లో షఫిల్ చేయడం బాలేదని విమర్శించాడు. ఇప్పటికైనా టీమ్ మేనేజ్మెంట్ తనను ముందుగా బ్యాటింగ్ కు పంపాలని సూచిస్తున్నాడు. బ్యాటింగ్ ఆర్డర్లో తనను వెనకాల పంపిస్తుండటంతో ఆత్మ విశ్వాసం కోల్పోయి రెండు వన్డేల్లోనూ త్వరగా ఔటయ్యాడని పలువురు విశ్లేషకుల్ను పేర్కొంటున్నాడు. తను బ్యాటింగ్ కు దిగిన రెండు వన్డేల్లోనూ భారత్ దాదాపు విజయానికి చేరువలోకి వచ్చిందని, అయినా కూడా రాహుల్ వికెట్ పారేసుకున్నాడని, అతనిలోని ఆత్మ విశ్వాస లేమికి ఇది చిహ్నమని వ్యాఖ్యనిస్తున్నారు. రెండో వన్డేలో 2 పరుగులు చేసిన రాహుల్.. మూడో వన్డేలో 10 పరుగులకే ఔటయ్యాడు. ఇక మూడో వన్డేలో అయినా తనను త్వరగా బ్యాటింగ్ కు పంపి, అతను గాడిన పడాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు. ఇక మూడో వన్డే ఈనెల 12న అహ్మదాబాద్ వేదికగా జరుగుతుంది. ఇప్పటికే భారత్ సిరీస్ గెలవడంతో ప్రధాన ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చి, రిజర్వ్ బెంచ్ ను పరిక్షించే అవకాశముంది. మరోవైపు పరువు కోసం ఎలాగైనా నెగ్గాలని ఇంగ్లాండ్ భావిస్తోంది.

## జాతీయ క్రీడల్లో తెలుగు అథ్లెట్లు ప్రదర్శన

### తెలంగాణ ఖాతాలో పదో పతకం

38వ జాతీయ క్రీడల్లో తెలుగు అథ్లెట్లు మంచి ప్రదర్శన చేస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ఖాతాలో పదో పతకం వచ్చి చేరింది. ఈ



క్రీడల్లో మంచిగానే రాణించిన తెలంగాణ టేబుల్ టెన్నిస్ (టీటీ) టీమ్ కు కంచు పతకం దక్కింది. పురుషుల జట్టు ఈ కాంస్య పతకాన్ని అందుకుంది. క్వార్టర్స్‌లో 3-2 తేడాతో ఉత్తర ప్రదేశ్‌పై విజయం సాధించిన తెలంగాణ జట్టు.. సెమీస్ లో మాత్రం ఓడిపోయింది. ఈ సెమీ ఫైనల్ లో మహారాష్ట్రపై 0-3 తేడాతో పరాజయం పాలవ్వడంతో కాంస్యంతో సరిపెట్టుకుంది. ఈ బ్రాంజ్ మెడల్ అందుకున్న టీమ్ లో అలీ మొహమ్మద్, సూరావజ్జుల స్నేహిత్, స్వర్ణేందు చౌధురీ, మొహమ్మద్ అలీ, సంతోష్ రమేశ్ కుమార్ ఉన్నారు. తొలి రౌండ్ లో 6-11, 7-11, 9-11 తేడాతో జశ్ మోదీపై స్నేహిత్ ఓడిపోగా... రెండో మ్యాచ్‌లో 9-11, 9-11, 6-11 తేడాతో రీగన్ చేతిపై మొహమ్మద్ అలీ ... మూడో రౌండ్ లో 12-10, 1-11, 9-11, 3-11 తేడాతో చిన్మయ సోమయ్యపై స్వర్ణేందు చౌధురీ పరాజయం చెందారు. మరో సెమీస్ లో తమిళనాడు జట్టు కూడా 2-3 తేడాతో వెస్ట్ బంగాల్ చేతిలో ఓడిపోయి కాంస్యాన్ని దక్కించుకుంది. సరిపెట్టుకుంది. ఇక తుది పోరులో వెస్ట్ బంగాల్ 3-0 తేడాతో మహారాష్ట్రపై విజయం సాధించి గోల్డ్ మెడల్ సొంతం చేసుకుంది. మహిళల ఈవెంట్ లోనూ పశ్చిమ బంగాల్ జట్టే పసిడిని ముద్దాడింది.

## కేవలం 49 బంతుల్లో 160 పరుగులు

### మార్టిన్ గుప్టిల్ అద్భుతమైన ఇన్నింగ్స్

రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో 38 ఏళ్ల బ్యాట్స్‌మన్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ బ్యాట్స్‌మన్ కేవలం 49 బంతుల్లోనే ఫోర్లు, సిక్సర్లతో అజేయంగా 160 పరుగులు చేశాడు. బౌలర్లు తమ శాయశక్తులా ప్రయత్నించారు. కానీ, ఈ బ్యాట్స్‌మన్ తుఫాన్ ఇన్నింగ్స్‌ను శాంతింపజేయలేక పోయారు. ఇక మ్యాచ్ పరిస్థితి ఎలా ఉందంటే, ప్రత్యర్థి జట్టు కలిసి ఈ బ్యాట్స్‌మెన్ చేసినంత స్కోర్ కూడా చేయలేకపోయారు. నిజానికి, లెజెండ్ 90 లీగ్ 8వ మ్యాచ్ ఛత్తీస్‌గఢ్ వారియర్స్ వర్సెస్ బిగ్ బాయ్స్ యునికారి మధ్య జరిగింది. అదే మ్యాచ్‌లో, ఒక బ్యాట్స్‌మన్ ఫోర్లు, సిక్సర్లు కొట్టడం ద్వారా తుఫాను ఇన్నింగ్స్ ఆడాడు. నిజానికి, ఈ పరుగుల బాణసంచా లెజెండ్ 90 లీగ్ మ్యాచ్‌లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయిన న్యూజిలాండ్ మాజీ బ్యాట్స్‌మన్ మార్టిన్ గుప్టిల్ బ్యాట్ నుంచి కనిపించింది.



గుప్టిల్ బౌలర్లను ఏమాత్రం కనికరం లేకుండా చిత్తు చేశాడు. ఛత్తీస్‌గఢ్ వారియర్స్ తరపున ఆడుతున్న మార్టిన్ గుప్టిల్ కేవలం 49 బంతుల్లో 12 ఫోర్లు, 16 సిక్సర్లతో 160 పరుగులు చేశాడు. ప్రత్యర్థి జట్టు ఈ ఇన్నింగ్స్‌కు సమానమైన స్కోరు కూడా చేయలేకపోయింది. ప్రత్యర్థి జట్టు 15 ఓవర్లలో 151 పరుగులు మాత్రమే చేసి 89 పరుగుల తేడాతో మ్యాచ్‌ను కోల్పోయింది. ఈ తుఫాన్ ఇన్నింగ్స్‌తో, గుప్టిల్ అంతర్జాతీయ క్రికెట్‌లో కూడా ఇలాంటి బౌలర్లపై ఆధిపత్యం చెలాయించిన రోజులను ఫ్యాన్స్ గుర్తు చేశాడు. వారియర్స్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న తర్వాత న్యూజిలాండ్ మాజీ లెజెండ్ స్టేడియంలో సంచలనం సృష్టించాడు. ఆరంభం బాగాలేదు. కానీ, ఈ అనుభవజ్ఞుడైన ఓపెనర్ కేవలం 21 బంతుల్లోనే తన అర్ధ సెంచరీని సాధించాడు. ఇక 12వ ఓవర్‌లో బీభత్సం చేశాడు. ఇషాన్ మల్హోత్రా ఓవర్‌లో 29 పరుగులు చేసి కేవలం 34 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. దీనితో, అతను లెజెండ్ 90 లీగ్‌లో సెంచరీ చేసిన తొలి ఆటగాడిగా కూడా నిలిచాడు. అతని తదుపరి అర్ధ సెంచరీ కేవలం 13 బంతుల్లోనే వచ్చింది. అతను చేసిన 160 నాటౌట్ ఇన్నింగ్స్ ఈ టోర్నమెంట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరుగా నిలిచింది.

# విరాట్ కోహ్లీ రికార్డు బద్దలు

## వన్డేల్లో 7000 పరుగులు చేసిన కేన్ విలియమ్సన్



ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు ముందు న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ అద్భుతమైన ఫామ్ కనబరుస్తున్నాడు. ప్రస్తుతం పాకిస్తాన్‌లో సౌతాఫ్రికా, న్యూజిలాండ్, పాక్ ట్రై సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లో భాగంగా పాక్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో సత్తాచాటిన కేన్.. నిన్న (ఫిబ్రవరి 10) సౌతాఫ్రికాతో జరిగిన రెండో మ్యాచ్‌లోనూ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 72 బాల్స్‌లో సెంచరీ సాధించాడు.

ఆడుతుంది వన్డే మ్యాచ్ అయినప్పటికీ.. టీ20 రేంజ్‌లో బ్యాటింగ్ చేశాడు కేన్. దీంతో ఐదేళ్ల తర్వాత వన్డేలో కేన్ సెంచరీ సాధించడం విశేషం. మొత్తంగా ఈ ఇన్నింగ్స్‌లో 113 ఆడి.. 13 ఫోర్లు, 2 సిక్స్‌లతో 133 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతడితో పాటు డెవాన్ కాన్వే(97) కీలక ఇన్నింగ్స్ ఆడారు. దీంతో సౌతాఫ్రికా సెట్ చేసిన 305 పరుగుల లక్ష్యాన్ని కివీస్ కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 48.4 ఓవర్లలో ఛేధించింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో డెబ్యూ ప్లేయర్ మాథ్యూ బ్రీట్జ్‌కే విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. 148 బంతుల్లో.. 11 ఫోర్లు, 5 సిక్సర్లతో 150 పరుగులు చేశాడు. అతడితో పాటు వియాన్ ముల్డర్ (64), జాసన్ స్మిత్ (41) కూడా రాణించారు. కివీస్ బౌలర్లలో మాట్ హెన్రీ , ఓ రూర్క్ తలా రెండు వికెట్లు పడగొట్టగా.. బ్రాస్‌వెల్ ఓ వికెట్ సాధించాడు. ఇక ఈ మ్యాచ్‌లో అద్భుత ఇన్నింగ్స్ ఆడిన విలియమ్సన్ ఓ అరుదైన రికార్డును తన సొంతం చేసుకున్నాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 7000 పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా విలియమ్సన్ రికార్డు సృష్టించాడు. 159 ఇన్నింగ్స్‌లలో కేన్ ఈ ఫీట్ సాధించాడు. ఇప్పటివరకు ఈ రికార్డు విరాట్ కోహ్లీ(161 ఇన్నింగ్స్‌లు) పేరిట ఉండేది. తాజా ఈ మ్యాచ్‌తో కోహ్లీ రికార్డును విలియమ్సన్ బ్రేక్ చేశాడు. అయితే కివీస్ తరపున ఈ ఫీట్ సాధించిన తొలి క్రికెటర్ మాత్రం కేన్ మామనే కావడం విశేషం.



## సెంచరీతో చెలరేగిన రహానె

రంజీలో ముంబయి కెప్టెన్ అజింక్య రహానె అదరగొట్టాడు. తాజాగా 200వ మ్యాచ్ ఆడుతోన్న అతడు మరో అద్భుతమైన సెంచరీతో మెరిశాడు. 12 ఫోర్ల సాయంతో 160 బంతుల్లో దీన్ని పూర్తి చేశాడు. దీంతో క్రికెట్ అభిమానులు అతడి ప్రదర్శన తీరుపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం హరియాణా - ముంబయి మధ్య రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ లోనే రహానె అద్భుత శతకంతో ఆకట్టుకున్నాడు. ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో అతడికిది 200వ మ్యాచ్. అలానే ఇది 41వ సెంచరీ కావడం విశేషం. ఈ శతకం బాదిన తర్వాత అతడు ఇంకొంత సేపులో క్రీజులో ఉండి 108 పరుగుల వద్ద ఔట్ అయ్యాడు. రహానె శతకం తోడవ్వడంతో.. తొలి ఇన్నింగ్స్ లో లభించిన 14 పరుగుల లీడ్ కలిపి హరియాణా ముందు 354 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది ముంబయి. సెకెండ్ ఇన్నింగ్స్‌లో 339 పరుగులకు ఆలౌట్ అయింది. రహానె.. సూర్యకుమార్ యాదవ్‌తో (70) కలిసి నాలుగో వికెట్‌కు 129 పరుగులు, శివమ్ దూబేతో (48) కలిసి ఐదో వికెట్‌కు 85 పరుగులు నమోదు చేశాడు. అంతకుముందు హరియాణా తొలి ఇన్నింగ్స్‌లో 301 పరుగులు చేసి ఆలౌట్ అయింది. కెప్టెన్ అంకిత్ కుమార్ (136) సెంచరీతో మెరిశాడు. ముంబయి తొలి ఇన్నింగ్స్ లో 315 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ ఇన్నింగ్స్ లో రహానెతో పాటు చివర్లో వచ్చిన షమ్స్ ములానీ (91), తనుశ్ కోటియన్ (97) మంచిగా రాణించి త్రుటిలో సెంచరీ మిస్ చేసుకున్నారు.

# ఆ హీరో కోసం భారీ సినిమాను రిజెక్ట్ చేసిన అనన్యపాండే



బాలీవుడ్ బ్యూటీ " అనన్య పాండే " గురించి తెలుగు ప్రేక్షకులకు కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ బాలీవుడ్ నటుడు చుంకి పాండే కుమార్తెగా చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ బ్యూటీ.. 'స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్ 2' ఫిల్మ్‌తో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించిన ఈమె.. తెలుగులో కూడా ఒక సినిమాలో నటించింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమాతో పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ అంచనాలతో రిలీజ్ అయినప్పటికీ డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. దాంతో తెలుగులో మళ్లీ మరో సినిమాకు ఓకే చెప్పలేదు. రీసెంట్ గానే లైగర్ సినిమాను అనన్య అయిష్టంగానే ఒప్పుకుందని చుంకీ పాండే చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. ఇక ఇప్పుడు బాలీవుడ్ లో అనన్య పాండేకి సంబంధించి ఓ వార్త చక్కర్లు కొడుతోంది. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో అవకాశాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు హీరోయిన్స్. ఇక పలువురు హీరోయిన్లు అయితే కొంతమంది స్టార్ హీరోలు, దర్శకుల సినిమాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు. కానీ కొన్ని సార్లు డేట్స్ అడ్జెస్ట్ అవ్వక ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను మిస్ చేసుకుంటారు. ఇప్పుడు అనన్య పాండే డైరెక్టర్ ఇంతియాజ్ అలీ తెరకెక్కిస్తున్న సినిమాలో ఆఫర్ వచ్చిందట. బాలీవుడ్ లో ఇంతియాజ్ అలీ ప్రేమకథలు తెరకెక్కించడంలో మంచి పేరుంది. ఇంతియాజ్ ఓ భారీ బడ్జెట్ సినిమాను ప్లాన్ చేస్తున్నారు. ఆ సినిమాలో హీరోయిన్ గా అనన్యను అనుకున్నారట. అయితే కార్తీక్ ఆర్యన్ సినిమా షూటింగ్ లో ఆమె బిజీగా ఉండటంతో డేట్స్ అడ్జెస్ట్ కాక ఇంతియాజ్ అలీ సినిమాను రిజెక్ట్ చేసిందట.

## 'ది వేకింగ్ ఆఫ్ ఎ నేషన్' టీజర్ విడుదల

జలియన్ వాలాబాగ్ ఉదంతం గురించి అందరికీ తెలిసిందే. అయితే దానికి వెనుకున్న అసలు రహస్యాలు, ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం దురాగాతాల్ని వెలికి తీసేలా 'ది వేకింగ్ ఆఫ్ ఎ నేషన్' అనే వెబ్ సిరీస్‌ను నిర్మిస్తున్నారు. ఈ సిరీస్ సోనీ లివ్‌లో మార్చి 7 నుంచి స్ట్రీమింగ్ కాబోతోంది. జాతీయ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ ఎమ్మీ అవార్డుకు నామినేట్ అయిన టాలెంటెడ్ డైరెక్టర్ రామ్ మధ్వాని ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. తాజాగా ఈ సిరీస్‌కు సంబంధించిన టీజర్‌ను రిలీజ్ చేశారు.



జలియన్ వాలాబాగ్ ఊచకోత నేపథ్యానికి వ్యతిరేకంగా పోరాడిన కాంతిలాల్ సాహ్ని అనే న్యాయ వ్యాధి పాత్రలో తరుక్ రైనా నటించారు. హంటర్ కమీషన్ చరిత్రను వక్రీకరిస్తుండటంతో ఈ కాంతిలాల్ జాత్యహంకారం, చెరిపివేసి సత్యం కోసం పోరాడుతుంటాడు. మరి అసలు నిజాల్ని కాంతిలాల్ వెలికి తీశాడా? లేదా? ఈ ప్రయాణంలో స్నేహితులతో, అతనికి ఎదురైన సమస్యలు ఏంటి? అనే ఆసక్తికరమైన ప్రశ్నలు తలెత్తేలా టీజర్‌ను కట్ చేశారు.

రామ్ మధ్వాని మాట్లాడుతూ..'నాకు ఎల్లప్పుడూ వలసవాదం, జాత్యహంకారం, పక్షపాత ధోరణి వల్ల కలిగే సమస్యలను తెలుసుకుంటూ ఉంటాను. సాంస్కృతిక, భాషా, సామాజిక, కళాత్మక వలసరాజ్యాల చుట్టూ ఉన్న ప్రశ్నలు నన్ను చాలాకాలంగా వెంటాడుతూనే ఉన్నాయి. నా తదుపరి ప్రాజెక్ట్ గురించి ఆలోచిస్తున్నప్పుడు ఈ ఐడియా తట్టింది. ఇది మన గతానికి సంబంధించింది. బ్రిటీష్ సామ్రాజ్యంలో జరిగిన ఘోర ఉదంతం ఇది. ఇందులోని నిజనిజాల్ని తెలియజేయాలని అనుకున్నాను. అప్పుడే ది వేకింగ్ ఆఫ్ ఏ నేషన్ ఆలోచనకు ప్రాణం పోసినట్టు అయింది. ఇలాంటి ఓ గొప్ప చారిత్రాత్మకమైన ప్రాజెక్ట్‌కు అండగా నిలిచిన సోనీ లివ్ వారికి ధన్యవాదాలు. ఈ కోర్ట్ డ్రామా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది' అని అన్నారు. రామ్ మధ్వాని ఫిలింస్ బ్యానర్‌పై రామ్ మధ్వాని, అమిత మధ్వాని నిర్మించిన ఈ సిరీస్‌లో తారక్ రైనా, నికితా దత్తా, సాహిల్ మెహతా, భావషీల్ సింగ్, అలెక్స్ రీస్, పాల్ మెక్ఇవాన్‌లతో వంటి వారు నటించారు. ఈ సిరీస్ కథను శంతను శ్రీవాస్తవ, శత్రుజీత్ నాథ్, రామ్ మధ్వానీ రచించిచారు. మార్చి 7 నుంచి సోనీ లివ్‌లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది.

# 'సంక్రాంతికి వస్తున్నాం'ని సెలబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందంగా వుంది

## ఇండస్ట్రీ హిట్ ఇచ్చిన ఆడియన్స్ కి బిగ్ థాంక్స్

### విక్టరీ వేడుకలో విక్టరీ వెంకటేష్

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, అత్యధిక వసూళ్ళు సాధించిన మొదటి తెలుగు రిజినల్ చిత్రంగా చరిత్ర సృష్టించి సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపధ్యంలో చిత్ర యూనిట్ విక్టరీ వేడుకని నిర్వహించింది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు ఈ వేడుకుకు అతిధిగా హాజరయ్యారు. డైరెక్టర్ హరీష్ శంకర్, వశిష్ట, వంశీపైడిపల్లి స్పెషల్ గెస్ట్ లు గా హాజరయ్యారు. ఈ వేడుకలో నిర్మాతలు చిత్ర యూనిట్ తో పాటు ఎగ్జిబిటర్స్ డిస్ట్రిబ్యూటర్స్ కి షీల్డ్స్ అందించారు.

విక్టరీ వేడుకలో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ.. అందరికీ థాంక్ యూ. మీరంతా ఈ వేడుకకు రావాడం చాలా సంతోషంగా వుంది. ఇండస్ట్రీ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం'ని సెలబ్రేట్ చేసుకోవడం ఆనందంగా వుంది. ఓ మంచి దేవుడా.. నేను అడగకుండానే కలియుగ పాండవులు సినిమా ఇచ్చావు. నేను అడగకుండానే చాలా హిట్లు ఇచ్చావు. చంటి లాంటి సినిమా ఇచ్చి పెద్ద బ్లాక్ బస్టర్ చేశావు(నవ్వుతూ) ప్రేమించుకుందాం రా, బొబ్బిలిరాజా, సీతమ్మవాకిట్లో, గణేష్, లక్ష్మీ,తులసి, రాజా ఇలా ఎన్నో ఇచ్చావు. 2000 లో మళ్ళీ ఒక ఇండస్ట్రీ హిట్ కలిసుందాంరా ఇచ్చావ్. 2025లో ఏం ఆడకుండా సైలెంట్ గా ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ ఇచ్చావు. ఇది కలా నిజమా తెలియడం లేదు. అభిమానులు ప్రేక్షకులు ఇండస్ట్రీలో వున్నవారంతా కోరుకోవడం వలనే ఇది సాధ్యపడిందని భావిస్తున్నాను. ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ ఇచ్చిన అందరికీ థాంక్ యూ. ఈ సినిమా బిగినింగ్ నుంచి చాల ఎంజాయ్ చేశాను. మా గురువు గారు రాఘవేంద్రరావు మంచి ఫ్యామిలీ ఫిల్మ్ చేయ్ పెద్ద హిట్ అవుతుందని చెప్పేవారు. ఆయన నమ్మకం నిజమైయింది. నా ఫ్యాన్స్ ఫ్యామిలీ ఆడియన్స్ ఈ సినిమా చాలా గొప్పగా ఆదరించారు. మీ ప్రేమ అభిమానం ఎప్పుడూ కావాలి. పదేళ్ళుగా సినిమా చూడని ఆడియన్స్ కూడా థియేటర్స్ కి వెళ్లి ఈ సినిమా చూడటం చాలా ఆనందాన్ని ఇచ్చింది. అనిల్ అద్భుతమైన పనితీరు కనబరిచాడు, 2027లో మళ్ళీ సంక్రాంతికి వస్తాం. రికార్డులు కాదు.. మంచి ఎంటర్‌టైన్మెంట్ ఫిలిమ్స్ తో ఆడియన్స్ ఎంజాయ్ చేసేలా చూడటం నాకు ఇష్టం. అందరికీ థాంక్ యూ' అన్నారు.

దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు మాట్లాడుతూ..ఈ సినిమాని వెంకటేష్ క్యారెక్టర్ లో వుండి చూశాను. హీరోయిన్స్ కోసం ఎక్కువ ఎంజాయ్ చేశాను(నవ్వుతూ). భీమ్స్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఇది వెంకటేష్ విక్టరీ. దిల్ రాజు అనిల్ కాంబినేషన్ అన్ని హిట్స్. ఏ ఫర్ అనిల్. ఈ సినిమాతో అంతులేని ఆనందం ఇచ్చే అనిల్ అయ్యాడు. అనిల్ ఇలాంటి వినోదాత్మక సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను' అన్నారు.



హీరోయిన్ మీనాక్షి మాట్లాడుతూ.. ఆడియన్స్ కి థాంక్ యూ ఈ సినిమాలో పార్ట్ కావడం చాలా ఆనందంగా వుంది. థాంక్ యూ వెంకటేష్ గారు. టీం అందరికీ థాంక్ యూ. ఈ సినిమాని చాలా ఎంజాయ్ చేశాను. అన్నారు.

హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ.. ఈ సినిమా విజయం చాలా ప్రత్యేకం. ఇలా షీల్డ్ తీసుకుని మాట్లాడడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాకి విజయం అందించిన ఆడియన్స్ కి థాంక్యూ. వెంకటేష్ గారి చాలా మిస్ అవుతాను. ఇది నాకు చాలా స్పెషల్ ఫిలిం'అన్నారు

నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. వెంకటేష్ గారి కలియుగ పాండవులు సినిమాలో వి ఫర్ విక్టరీ అనే డైలాగ్ ఉంటుంది. వెంకటేష్ గారు వెంకటేష్ గారి విక్టరీ అనేది ఇప్పుడు కొత్త సామెత. ఈ సినిమాని ఇంత పెద్ద విజయాన్ని అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. డైరెక్టర్ అనిల్ కి థాంక్యూ. మాకు ఇంత పెద్ద హిట్ ఇచ్చారు. ఇలాంటి ఫంక్షన్ చేసుకుని చాలా కాలమైంది. ఆ అవకాశం ఈ సినిమా ద్వారా మాకు వచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది'అన్నారు

నిర్మాత శిరీష్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఇంతటి విజయానికి కారణమైన మా డిస్ట్రిబ్యూటర్స్ కి, ఎగ్జిబిటర్స్ కి మా పిఆర్ఓ వంశీ శేఖర్ కి అందరికీ థాంక్యూ వెరీ మచ్'అన్నారు

డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. ఈ వేడుక చూస్తుంటే సంక్రాంతి మళ్లీ వచ్చిన ఫీలింగ్ కలుగుతుంది. ఈ సంక్రాంతి మా టీమ్ అందరికీ మెమొరబుల్. ఇంత గొప్ప విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఈ సినిమా చాలా సరదాగా తీసాం. ప్రమోషన్స్ చాలా కష్టపడి చేశాం. ఈ సినిమాకి పనిచేసిన ప్రతి ఒక్కరికి ఈ సినిమా చాలా కాలం గుర్తుండిపోతుంది. వెంకటేష్ గారితో త్వరలో మళ్లీ మా కాంబినేషన్ చేయాలి. మళ్లీ సంక్రాంతికి మీ ముందుకి వస్తాం. సంక్రాంతికి వస్తున్నాం 300 కోట్ల గ్రాస్ సాధించింది. ఈ సినిమా ఇంత రెవెన్యూ చేస్తుందని ఎవరికీ అంత చిక్కలేదు. ఆడియన్స్ కి థాంక్యూ. మీరు లేకపోతే ఈ విజయం లేదు'అన్నారు.

డైరెక్టర్ వశిష్ట మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఈ మధ్యకాలంలో సీల్డ్ ఇస్తున్న సినిమాలే అరుదుగా మారిపోయాయి. అలాంటి సీల్డ్ ఇస్తున్న ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. జెన్యూన్ బ్లాక్ బస్టర్ కొట్టి షీల్డ్స్ తీసుకున్న అందరికీ కంగ్రాజులేషన్స్'అన్నారు

డైరెక్టర్ హరీష్ శంకర్ మాట్లాడుతూ... అనిల్ పటాస్ సినిమా అప్పుడు కలిశాడు. ఎవరు పోలీస్ క్యారెక్టర్ చేసిన మీ సినిమా ఇన్స్పిరేషన్ అన్న అని చెప్పాడు. ఈరోజు అనిల్ ఇచ్చిన సక్సెస్ నాకు ఇన్స్పిరేషన్ గా నిలిచింది. అనిల్ తన కోర్ స్ట్రెంత్ ని నమ్ముకుని తనకు నచ్చిన సినిమానే తీశాడు. అందుకే ఈ సినిమా అంత పెద్ద హిట్ అయింది. అనిల్ కన్విక్షన్ కి హ్యాట్సాఫ్. అందరు ఫ్యాన్స్ విక్టరీ వెంకటేష్ గారి అభిమానులే. వెంకటేష్ గారు అనిల్ రావిపూడి అందరూ ఇష్టపడే కాంబినేషన్. ఈ సినిమా ప్రతిగట్టు మీద హిట్ అయ్యింది. ఈ సినిమా హిట్ సినిమాలు అందరికీ రావాలని కోరుకుంటున్నాను'అన్నారు

డైరెక్టర్ వంశీ పైడిపల్లి మాట్లాడుతూ.. ఇది ఫ్యామిలీ ఈవెంట్ లా వుంది. అనిల్ నాకు తమ్ముడు లాంటి వాడు. రాజు గారు ఎన్నో సినిమాలు చేశారు. ఈ సినిమా వారు చేసిన పుణ్యాలకు దక్కిన ఫలితం. వారు గౌరవం కొరుకునే నిర్మాతలు. ఇక్కడ నుంచి వారు ఆడే ఇన్నింగ్స్ ఇండస్ట్రీ చూస్తుంది. ఐశ్వర్య, మీనాక్షి అద్భుతంగా పెర్ఫర్మ్ చేశారు. వెంకటేష్ గారు నేను చూసిన ఫస్ట్ హీరో. బొబ్బిలిరాజా కోసం మేము గోడలు దూకాం. ఈ సినిమాతో ఇండస్ట్రీ హిట్ కొట్టారు. దేవుడు మంచి వారికే పాజిటివ్ వ్యక్తులకే సక్సెస్ ఇస్తాడు.అనిల్ ఎనిమిది హిట్లు ఇచ్చాడు. తనకి ఆడియన్స్ పల్స్ తెలుసు. అనిల్ ఇలాంటి సినిమాలే తీయాలని కోరుకుంటున్నాను. మూడు వందల కోట్లు హిట్ ఇవ్వడం మామూలు విషయం కాదు. పరిశ్రమకు ప్రేక్షకులు ఇలాంటి సినిమాలే కావాలి. టీం అందరికీ బిగ్ కంగ్రాట్స్'అన్నారు. సినిమా యూనిట్ అంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.

# విజయ్‌తో మరోసారి నటించనున్న శృతిహాసన్

**అగ్రహీరో విజయ్ నటిస్తున్న 69వ చిత్రంలో హీరోయిన్ శృతిహాసన్ ఓ ముఖ్య పాత్ర పోషించనున్నట్లు ప్రచారం జరుగుతుంది. గతంలో విజయ్ సరసన 'పులి' సినిమాలో శృతి హీరోయిన్‌గా నటించారు. సుదీర్ఘకాలం తర్వాత వీరిద్దరూ మళ్ళీ కలిసి నటించబోతున్నారు. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ' సినిమాలో శృతి నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ థాయ్‌లాండ్‌లో జరుగుతుంది. రజనీకాంత్, శృతిహాసన్ ఇటీవలే థాయ్ నుంచి చెన్నై తిరిగి వచ్చారు.**

విజయ్ 69వ చిత్రం 'జన నాయగన్' షూటింగ్ నగర శివారు ప్రాంతమైన పనైయూరులో జరుగుతుంది. ఈ షూటింగ్‌లో శృతిహాసన్ పాల్గొన్నట్టు కోలీవుడ్ వర్గాల సమాచారం. హెచ్.వినోద్ దర్శకత్వం వహించే ఈ చిత్రంలో బాబీ డియోల్, మమితా బైజు, గౌతం వాసుదేవ మేనన్, ప్రకాష్ రాజ్, వరలక్ష్మి, డీజే అరుణాచలం తదితరులు నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్ పతాకంపై రూపొందే ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన హీరో విజయ్ నటించే చివరి చిత్రం ఇదేనంటూ ప్రచారం సాగుతున్న విషయం తెల్సిందే.



## సూర్యతో నటించడం గర్వంగా ఉంది : పూజా హెగ్డే

హీరో సూర్య నటించే 69వ చిత్రంలో తాను కూడా భాగస్వామి కావడం గర్వంగా ఉందని ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే అన్నారు. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో తెరకెక్కుతున్న 'రెట్రో' మూవీ చిత్రీకరణ పూర్తి చేసి మే ఒకటో తేదీన రిలీజ్ చేయనున్నారు. ఇందులో తనకు దక్కిన అవకాశంపై పూజా హెగ్డే మాట్లాడుతూ.. 'ఇప్పటివరకు నేను నటించిన చిత్రాలన్నీ నన్ను గర్వపడేలా చేశాయి. కానీ, 'రెట్రో' మాత్రం నేను గర్వించే చిత్రంగా ఉంటుంది. ఇందులోని ప్రతి సన్నివేశం నాకు చాలా ఇష్టం. షూటింగు సమయంలో పొందిన అనుభూతి ఎన్నటికీ మరిచిపోలేనిది.

## 'కన్నప్ప' నుంచి 'శివా శివా శంకరా' పాట విడుదల

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రాన్ని అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. మంచు మోహన్ బాబు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 25న ఈ మూవీని ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే కన్నప్ప టీం ప్రమోషన్స్‌ను మరింతగా పెంచేసింది.మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా కన్నప్ప నుంచి ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో శ్రీ శ్రీ రవి శంకర్ గురూజీ చేతుల మీద ఈ పాటను విడుదల చేశారు. బెంగుళూరులోని శ్రీ శ్రీ రవిశంకర్ గారి ఆశ్రమంలో డా.మోహన్ బాబు, విష్ణు మంచు, దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్, కన్నడ డిస్ట్రిబ్యూటర్ రాక్‌లైన్ వెంకటేష్, నటి సుమలత, భారతి విష్ణువర్ధన్, సంగీత దర్శకుడు స్టీఫెన్ దేవస్సీ, నటుడు అర్పిత్ రాంకా, రామజోగయ్య శాస్త్రితో సహా కన్నప్ప బృందంతో ఈ పాటను రిలీజ్ చేశారు. 'ఈ చిత్రం భక్తిశ్రద్ధలతో కూడినది, మా మొదటి పాటను శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ ఆవిష్కరించడం నిజంగా మా అదృష్టం' అని కన్నప్ప టీం తెలిపింది. కన్నప్ప నిర్మాత డా. మోహన్ బాబు మాట్లాడుతూ..'శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ ఈ పవిత్ర గీతాన్ని ఆవిష్కరించడం గౌరవంగా భావిస్తున్నాను. కన్నప్ప అనేది శివునితో మమేకం చేయబడిన చిత్రం. ఇదే మా ప్రయాణానికి అపారమైన ఆధ్యాత్మిక విలువను జోడిస్తుంది' అని అన్నారు.'శివా శివా శంకరా' అంటూ సాగే ఈ పాటను విజయ్ ప్రకాష్ ఆలపించారు. స్టీఫెన్ దేవస్సీ ఆహ్లాదకరమైన బాణీకి.. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం మరింత అందాన్ని తీసుకొచ్చింది. ఇక ప్రభుదేవా కొరియోగ్రఫీ పాటను మరింత అర్థవంతంగా మార్చింది. న్యూజిలాండ్ అందాలను చూసి ఆడియెన్స్ అబ్బురపోయేలా ఈ లిరికల్ వీడియో ఉంది. ఇక హిందీలో ఈ పాటను జావేద్ అలీ పాడగా.. శేఖర్ అస్తిత్వ సాహిత్యాన్ని అందించారు.ఎంతో పాజిటివిటీని పెంచేలా ఉన్న ఈ పాటతో కన్నప్ప మీద ఒక్కసారిగా అంచనాలు పెరిగిపోయాయి. కన్నప్ప సినిమా మేకింగ్, క్వాలిటీ ఏ రేంజ్‌లో ఉంటుందో చెప్పేందుకు ఈ ఒక్క పాట చాలు అన్న స్థాయిలో ఉంది. ఈ చిత్రంలో రుద్రుడిగా ప్రభాస్, శివుడిగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్‌లకు మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో డా. మోహన్ బాబు, మోహన్ లాల్, శరత్ కుమార్, బ్రహ్మానందం వంటి మహామహులెందరో నటిస్తున్నారు. తమిళ, మలయాళీ, కన్నడ, హిందీ భాషల్లో ఏప్రిల్ 25న కన్నప్ప చిత్రాన్ని భారీ ఎత్తున విడుదల చేయనున్నారు.



## రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' ట్రైలర్ రిలీజ్..

### ఫిబ్రవరి 21న చిత్రం భారీ ఎత్తున విడుదల

దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన AGS ఎంటర్‌టైన్‌మెంట్ వరుసగా హిట్ చిత్రాలను నిర్మిస్తోంది. AGS ఎంటర్‌టైన్‌మెంట్, ప్రదీప్ రంగనాథన్ కాంబోలో బ్లాక్ బస్టర్ 'లవ్ టుడే' చిత్రం వచ్చింది. ఇప్పుడు మళ్లీ ఈ కాంబో 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ చిత్రాన్ని కల్పాతి ఎస్. అఘోరం, కల్పాతి ఎస్. గణేష్, కల్పాతి ఎస్. సురేష్ నిర్మించారు. ఒరి దేవుడా సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న అశ్వత్ మరిముత్తు దర్శకత్వం వహించారు. ఈ మూవీ ఫిబ్రవరి 21న రాబోతోంది. ఈ క్రమంలో తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. తెలుగులో ఈ చిత్రాన్ని మైత్రీ మూవీస్ విడుదల చేస్తున్నారు. కోస్తాంధ్రలో పూర్వీ పిక్చర్స్ రిలీజ్ చేస్తున్నారు. ఈ ట్రైలర్‌లో అన్ని రకాల అంశాలను జోడించారు. యూత్‌కి కావాల్సినంత వినోదం, ప్రేమ, రొమాన్స్, ఫ్యామిలీ ఎమోషన్స్ ఇలా అన్నింటినీ జోడించారు. ఇంజనీరింగ్‌లో 48 బ్యాక్‌లాగ్‌లు పెట్టుకున్న హీరో.. కాలేజీలో పనీ పాటా లేనీ గాలికి తిరిగే ఓ కుర్రాడిగా కనిపించాడు. ప్రేమ, బ్రేకప్, లైఫ్‌లో సెటిల్ అవ్వడం కోసం కష్టపడే తీరు ఇలా అన్నీ చూపించారు. ఫ్యామిలీ ఎమోషన్‌ను కూడా ట్రైలర్‌లో చూపించారు. బాధత్యారాహిత్యంగా ఉండే కుర్రాడి జీవితంలో వచ్చే సమస్యలు, సవాళ్లను చూపిస్తూ.. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఓ ఎంటర్టైనర్ మూవీ అవుతుందని ట్రైలర్ చూస్తేనే తెలుస్తోంది.



ఈ చిత్రంలో కె. యస్. రవికుమార్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, మిస్కిన్ వంటి స్టార్ డైరెక్టర్లు ముఖ్య పాత్రలను పోషించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన అనౌన్స్‌మెంట్ వీడియో, టీజర్, పాటలు సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ఇక ఈ ట్రైలర్‌తో సినిమాపై మరింత బజ్ ఏర్పడింది. ఈ మూవీకి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా అర్చన కల్పాతి, అసోసియేట్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా ఐశ్వర్య కల్పాతి పనిచేస్తున్నారు.

లియోన్ జేమ్స్ సంగీతం అందించగా.. నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫర్‌గా పని చేశారు, ప్రదీప్ ఇ. రాఘవ్ ఎడిటర్‌గా, ఎస్.ఎమ్. వెంకట్ మాణిక్యం ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రంలో వి.జె. సిద్ధు, హర్షత్ ఖాన్, మరియం జార్జ్, ఇందుమతి మణికందన్, తేనప్పన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఫిబ్రవరి 21న థియేటర్లలో ఈ చిత్రం భారీ ఎత్తున విడుదల కాబోతోంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756